ఆంధ్రసచిత్రవారపత్రిక




26-7-74

చిత్ర విశేషాలు



తాష్కెంట్‌లో జరిగిన ఆశియా, ఆఫ్రికా దేశాల మూడవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో చివరి రోజున హిందీ నటుడు, నిర్మాత రజ్‌కపూర్ ప్రేక్షకులని ఉద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం. నటి విజయనిర్మలని కూడా చిత్రంలో చూడవచ్చు.



పైఏడు రష్యా అమెరికాలు సంయుక్తంగా నిర్వహించే సోయుజ్ — అపోలో అంతరిక్ష కార్యక్రమానికి టెక్సాస్‌లో తర్ఫీదు పొందుతున్న రష్యా వ్యోమగామి అలెక్సీ లియొనోవ్, అమెరికా వ్యోమగామి డోనాల్డ్ స్లేటన్‌లని చిత్రంలో చూడవచ్చు



టి. కాశీ సమర్పించు
సావరిన్ సినీ ఎంటర్ ప్రైజెస్ వారి కె. విశ్వనాథ్ దర్శకత్వం లో
ఓ సీత కథ
నిర్మాత: ఎ.ఆర్.ఎస్. శర్మ సంగీతం: కె.వి. మహదేవన్ నిర్వహణ: సి. అశ్వనీదత్

ఉత్తరాలు

ముఖచిత్రం

నా అత్యంత అభిమాన పత్రిక భువినుండి దివికి దిగివచ్చిన దే. వ్యవలె ఉన్న అ పురూప సుందరి మంజుల ముఖచిత్రంతో నయనానంద కరముగా ఉంది.

—జి. రాజయ్య (కొత్తగూడెము)

12—7—74 వారం పత్రికపై మా అభిమాని, చిరు మందహాసిని, కలువ కన్నుల ముగ్ధ, మనోహర సౌందర్య తేజోవిలాసిని, మంజుల ముఖార విందము మాబోటి యువ హృదయాలను గిలి గింతలు పెట్టింది ముఖచిత్రాలపై పేరు తీసు కొనే శ్రద్ధకు, పోటోగ్రాఫర్, కె వి ఆర్ భక్త గారికి మరోసారి మేము అభివందనములు తెలుపుతున్నాము

—ఎం వెంకటేశ్వర్లు, గొర్ల రాజయ్య, ఎం రాజపోషం, (కొత్తగూడెము)

* * *

రత్న ప్రమిదలో సౌందర్యపు సారం పోసి,
చంద్రునిలో మచ్చలున్నచోట పగడాలుపేర్చేసి-
వత్తిగా వెలిగించినట్లుపోతుంది మెరిసి,
పత్రిక ముఖచిత్ర(మంజు) మాచే మా కభి
వందనలందింపజేసి.

—సత్యశ్రీ, కుమారి, రాణి, అండ్ ఎస్. లక్ష్మీనారాయణ, (కొత్తగూడెము)

సినిమా

31—5—74 సంచికలో భువనేశ్వర్ పాఠకులు మన తెలుగు సినిమాల గురించి చాలా తక్కువగ వ్రాశారు. సాంకేతికంగా బాగ వెనుకబడ్డాయట ! ఎన్నో లోపాలట ఎప్పుడూ ఒకే మాదిరిగా నడిచే మన సిన్మాలు చూడాలంటే వారికి 'బోర్' అట. మన సాంకేతిక స్థితి బాగా పెరిగిందన్న దానికి ఉదాహరణలు— దేశోద్ధారకులు, మోసగాళ్లకు మోసగాడు, దేవుడుచేసిన మనుషులు, దసరాబుల్లోడు పండంటికాపురం, భక్తతుకారం, అల్లూరి సీతారామరాజు, ప్రేమనగర్ మొదలైనవి. 'ఒకేరకం కుటుంబ గాథలు' అన్నవారు 'సంసారం—సాగరం' చూశారా? మన జాతీయ సమస్య అయినజనాభా సమస్యను ఉన్నతంగా తెరకెక్కించిన ఘనత మా తెలుగువారిదే.అసలు మనకున్న తక్కువ మార్కెట్‌లో 30, 40 లక్షల ఖర్చుతో తీయడం చాలా సాహసం.

—ఎల్. చంద్రమౌళి (శ్రీకాకుళం)

* * *

31—5—74 "పత్రిక"లో లతీఫొద్దీన్ అహమద్ (సుల్తానాబాద్)గారు సులోచనా రాణిగారి "ఆహుతి" నవలను తెరకెక్కించడానికి ఏ నిర్మాతా ఇంకా పూనుకోలేదు కదా ? అని వ్రాసినారు. కాని "ఆహుతి" నవలను "అభిమానవంతులు"సినిమాకు దర్శకత్వం వహించిన రామిరెడ్డిగారు తెర కెక్కించుతున్నారని గ్రహించవలసినదిగా కోరుతున్నాను

—పి సుధాకర్ (కొవ్వూరు)

కథలు

31—5—74 ఆంధ్రపత్రిక చదివాం ఇందులోని "మంటో ప్రేమకథ" చదివాక, యీ ఉత్తరం వ్రాయక తప్పలేదు.

రచయిత — అనుకుంటున్నట్లు హెచ్ ఎం టి (ఒక పెద్దఫ్యాక్టరీగాని) ఏదో గవర్నమెంట్ ఆఫీసు కాదు ఇహ వారి వాతావరణ చిత్రణలోని లోపాలు వరసగా వివరిస్తాం.

1 హెచ్ ఎం టి నుండి చాదర్‌ఘాట్,

[45 వ పేజీ చూడండి]

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)
శుక్రవారం 26–7–'74

శ్రీ ఆనందనామ సం శ్రావణమాస శు. అష్టమి

సంపుటము : 67 సంచిక 48


స్థాపితం : 1908
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.

సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

విషయానుక్రమణిక

—లోకం పోకడ— —ఊమెన్—



సీరియల్

...రెండు పువ్వులు

రాధారాఘవ

9

(గత సంచిక తరువాయి)

-ఈ మాట విన్నది లగాయితు, ఎప్పుడొచ్చి మిమ్మల్ని అభినందించాలా ? అమ్మాయి విశేషాలు మీ ముఖతః ఎప్పుడు విందామా ? ఎంత తొందరగావచ్చి, ఫోటో ఎప్పుడెప్పుడు చూసేద్దామా అని ఉవ్విళ్లూరిపోయి మరీ పరుగెత్తుకొచ్చా."

"ఆపు, సుషమా! ఆపు. అంతా అబద్ధం. నాకు పెళ్లిం కుదరలేదు. నామనస్సంతా ఆక్రమించుకున్న నిన్ను తీసిపారేసి, మరొకర్ని ఆస్థానంలో, ఇంత త్వరగా నిలబెట్టగలనని ఎలా అనుకున్నావ్ ?

నీహృదయంలో, ఒక మిత్రుడిగా తప్పించి, నేనంటే మరే అభిప్రాయం, నీకు లేనేలేదా ? సుషమా !

అటువంటిదానివి మరి నా జీవితాని కెందుకు దగ్గరగావచ్చి కవ్వించావు ??"

సుషమా ముఖం తెల్లగా పాలిపోయింది. అవాక్కయ్యి నిలబడిపోయింది, చాలాసేపటి దాకా. ఆఖరికీ ఎప్పటికో తేరుకుని, "ఏమిటి? మీరంటున్నది రావూసాబ్ ?" అనడిగింది క్షీణించిన స్వరంతో, ఆ అమ్మాయి శరీరం సన్నగా కంపిస్తోంది. పెదాలు వణుకుతున్నాయి. దగ్గరగా ఉన్న సోఫా అంచు గట్టిగా పట్టుకు నిలబడింది.

"ఇంతకంటే వివరంగా యింకేం చెప్పను సుషమా! ఈ విషయం, అర్థంచేసుకోలేనంత పసిపిల్లవు కాదే నీవు? — నాహృదయాన్ని చీల్చిచూడు. నీకోసం ఎలా పరితపిస్తుందో?" దుఃఖంతో అతని కంఠం బొంగురోయింది.

ఎంతో సేపటికి, అతికష్టంమీద, సుషమా గొంతు పెగుల్చుకుంది. "క్షమించండి, రావూ సాబ్. తప్పయింది. చాలా పొరపాటు జరిగి పోయిందని, యిప్పుడే గ్రహించా" అంది అతి నెమ్మదిగా.

ఆ అమ్మాయి మాటలు, అతని దుఃఖాన్ని మరింత ఎక్కువ చేసిందేగాని, ఉపశమింప జెయ్యలేదు. "క్షమించమని, నువ్వొక్క మాటతో అనేయగల్గావు గాని, గాయపడిన యీ మనస్సు, ఎప్పటికి సేద తీరుతుంది సుషమా ?"అంటూ రెండు చేతుల్లో ముఖం దాచుకున్నాడు.

అతని దుఃఖం చూసేసరికి, చల్లగాలి సోకిన, మేఘ మాలికల్లా, సుషమ కళ్లు జలజలా వర్షించాయి.

అతనికి దగ్గరగావస్తూ, రుద్ధ స్వరంతో అంది. "జరిగిపోయిందానికి చాలా చింతిస్తున్నాను మధు బాబూ! ఇప్పటికీ కూడ, భర్తగా ప్రియతమ్‌కి నా మనస్సులో ఎంత స్థానం ఉందో, అంతకంటే కూడ ఎక్కువగా, ఆప్తమిత్రుడిలా, నా హృదయంలో స్థానమాక్రమించారు; మీరు.

"కాని మధు బాబూ ! నే నేనాడూ మిమ్మల్ని దృష్టితో, చూడలేదు నా కత్యంత సన్నిహితుడైన మిత్రుడిగా, అంతకు మించిన ఆత్మీయులుగా, అభిప్రాయాలు కలిసిన ప్రాణ స్నేహితుడిలా గౌరవించా."

ఒకవేళ నాకు తెలీకుండానే, మీలో ఆశలు రేపి ఉన్నట్టయితే-తప్పయింది; క్షమించండి. మిమ్మల్నింత చిత్రవధకు గురిచేసిన యీ నిర్భాగ్యురాల్ని మరిచిపొండి."

"అవును. కంటిలో నలుసులా, కాలిలో గుచ్చుకున్న ముల్లులా, దారిలో నడుస్తూంటే, కాలికి తగిలిన కంకరరాయిలా, మీ మనస్సులోంచి నన్నుతీసి దూరంగా విసిరేయండి. మీ హృదయ ఫలకం మించే పూర్తిగా తుడిచి వేయండి."

"ఫర్‌గెట్ మీ వన్స్ ఫరాల్ "

"మీ మనస్సుకి స్తిమితం కలగాలని, మీ హృదయం గట్టి పడాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను.

"మే గాడ్ గివ్ యూ ద స్ట్రెంగ్త్ అండ్ కరేజ్."

"త్వరలోనే,మీకన్నివిధాలా తగిన,మీతల్లిదండ్రులకి నచ్చిన మంచి అమ్మాయిని చూసి వివాహం చేసుకోండి."

"విష్ యూ ఆల్ ద బెస్ట్ ఇన్ ది రెస్ట్ ఆఫ్ యువర్ లైఫ్." అంటూ వర్షిస్తున్న కళ్లతో రెండు చేతులూ జోడించి, నమస్కరించి, అక్కడ్నించి నెమ్మదిగా కదిలి వెళ్లిపోయింది."

* * *

మంచి మనస్సుతో, నిష్కల్మష హృదయంతోసుషమ చేసిన ప్రార్థనలు ఆ భగవంతుడు ఆలకించాడేమో, మధు త్వరలోనే కోలుకున్నాడు.

"సుషమ పరాధీన. రెండేళ్ల క్రితమే మరొకరి జీవితానికి భాగస్వామి అయిపోయింది. అది తెలియక మనస్సు పారేసుకోవడం తన తప్పు. ఇప్పుడు ఆమెను గాయపరిచినా, తను విలపించినా, ఇద్దరి జీవితాలూ సుఖ శాంతులు కోల్పోవడం మినహా మరేం ప్రయోజనం ఉండదు" అనుకున్న మధు, సాధ్యమైనంత వరకూ ఆమెను మర్చిపోవడానికే ప్రయత్నం చేస్తున్నాడు. ఆ ఆలోచనలను పారద్రోలడం కోసం, వీలైనంతవరకూ, క్రొత్త ఆలోచనలకే ప్రాధాన్యం యిస్తూ, కాబోయే వివాహ జీవితం గురించి ఊహించడంలో నిమగ్నమవుతున్నాడు.

ఆ వెళ్లిన వెళ్లడమే. సుషమా, ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ, అతనికంట బడలేదు. ఇల్లు ఖాళీ చేసి వచ్చేస్తున్నప్పుడు గూడా, యింట్లో అందరూ కనిపించారుగాని, ఆమె కనబడలేదు. ప్రియతమ్, అతని ఫ్రెండ్సుతో కలిసి ఆగ్రా వెళ్లిందని ఆమె తండ్రి చెప్పాడు.

ఆ తర్వాత సుషమ పెళ్లి శుభలేఖ తీసుకొచ్చి, ఆమె తండ్రి యిచ్చినప్పుడు కూడ మధు మనస్సు అంతగా స్పందించలేదు. —పోనీలే. వాళ్ల లైఫ్‌కీ, వీళ్లలైఫ్‌కీ సరిపోతుంది. ఒక వేళ సుషమా తన జీవితంలో అడుగు పెట్టినా కూడ, తమ వైవాహిక జీవితం సాఫీగా ఉండకపోనేమో? వచ్చినా తనంత స్వేచ్ఛ యివ్వలేదు. అందుకేగాబోలు, భగవంతుడు ఏది చేసినా, మన మేలుకే నంటారు.

ఎక్కడో అక్కడ సుషమ తృప్తిగా జీవిస్తే

అంతేవాలు అని మనస్ఫూర్తిగా అనుకుని, ఒక నిట్టూర్పు విడిచి ఊరుకున్నాడు.

* * *

క్రొత్తింటికి మారిన కొద్ది రోజుల్లోనే మధుకి ఒక ఉత్తరం వచ్చింది. దాని మీదున్న పరిచయంలేని దస్తూరీ చూసి, మధు తికమక పడ్డాడు

తనదే పేరూ, నెంబరూ అన్నీ సరిగ్గానే ఉన్నాయి. గబగబా కవరు చింపి కాగితాలు బయటకు తీశాడు

తెల్లటి కాగితాలమీద, ముత్యాల్లాంటి అక్షరాలతో, "బావా!"అన్న సంబోధన కనిపించింది.

అలవాటులేని పిలుపుకి ఉలిక్కిపడి, వెంటనే ఆతృతగా క్రింద సంతకం చూశాడు

కుదురైన అక్షరాలతో, పొందిగ్గా, "సీత" అని వ్రాసుంది. సీత ఉత్తరం వ్రాసింది.

మామయ్యగారి సీత.

తన మరదలు!

కాబోయే తన అర్ధాంగి మొదటి ఉత్తరం అది. చల్లని పిల్ల తెమ్మెరలు, శరీరానికి గిలిగింతలు పెట్టినట్టుగా అనిపించింది మధుకి

ఆరెండక్షరాలనీ మరోసారి ఉచ్ఛరించాడు.

ఆక్షణంలో, అసలు "సీతా!"అన్న ఆ పదమే, ఎంతో తియ్యగా, అందంగా కనిపించింది మధుకి.

"అయితే ఫరవాలేదు. తన బెటర్‌హాఫ్ మరీ అంత ఛాందసురాలు కాదన్నమాట. పెళ్లికి ముందే ఉత్తరం వ్రాసింది" అని నవ్వుకుంటూ, తృప్తిగా ఒకసారి పైనుంచి క్రింది దాకాచూసి. చదవడం మొదలు పెట్టాడు.

బావా!

సీత, ఉత్తరం వ్రాసిందేమిటా అని ఆశ్చర్యపోకు. నిజమే. ఈ పందొమ్మిదేళ్ల జీవితంలోనూ, దగ్గరకొచ్చి మాట్లాడ్డంగాని, ఉత్తరం వ్రాయడంగాని నేనెరగను.

ఊహతెలిసినప్పట్నుంచీ కూడ ఇంటా బయటా అందరూ, "సీత, మధు పెళ్లాం" అంటూనే మాట్లాడేవారు.

బాగా చిన్నపిల్లలప్పుడు, ఏంకలిసి తిరిగామో గాని, పెద్దయి, జ్ఞాన మొచ్చాక, నీ దగ్గరగావచ్చి మాట్లాడాలంటేనే సిగ్గువేసేది పొరపాటున, యిద్దర్నీ ఒకచోట చూస్తే, "మొగుడూ పెళ్లాలు యిప్పట్నుంచీ మాట్లాడేసుకుంటున్నారు" అంటూ ఏడిపించే వారందరూ.

"మీ ఆయన పాసయ్యాడా?"— "మీ ఆయన ఇంజనీరింగ్ చదువుతున్నాడటగా?" — "మీ ఆయన ఏ ఊళ్లో ఉన్నాడటా?" అనేవారు, బయటివారు — అప్పుడే "ఆయన" అయిపోయినట్టుగా.

"మా సీత మొగుడికి ఉద్యోగం వచ్చిందట."—" మా సీతా వాళ్లాయన ఢిల్లీలో పనిచేస్తున్నాడు" అంటూ మాట్లాడేవారు, యింట్లో అమ్మా, బామ్మాను.

"ఢిల్లీ నుంచి మీ ఆయన ఉత్తరం వ్రాశాడే పిల్లా! — మీ ఆయనొస్తున్నాడట తెలుసా? అంటూ పలకరించే వారు మీ యింట్లో అత్తయ్యా, మామయ్యా.

అందరి మాటలూ, పసితనం నుంచీ నాలో ముద్ర వేసుకుపోవడంవల్ల, నా మనస్సులో భర్తగానే నిలబడి పోయావు నీవు ఆ సిగ్గే, నీతో మాట్లాడాలని మనస్సులో ఉన్నా, నీకు నన్ను దూరంగా ఉంచేసింది.

అలాంటిది, సీతకు మరో సంబంధం చూడమని నువ్వు చెప్పిన మాట అశని పాతంలా వినిపించింది నాకు

ఇంతకాలం, నీ యందు నాకున్న అభిప్రాయాలే, నా మీద నీకూ ఉంటాయనుకున్నా ఆ ఊహ తల్లక్రిందులయేసరికి భరించలేకపోయాను.

ఇన్నాళ్లూ నీకు 'భార్య' గా చలామణి అవుతోన్న నేను, మరొకరికి భార్యగా ఊహించుకోలేక పోయాను. నా కాళ్ల క్రింద భూమి కృంగి పోతున్నట్టు, ప్రపంచమంతా గిర్రున తిరిగిపోతున్నట్టు, భూమ్యాకాశాలు తలక్రిందు లయిపోతోన్నట్టు, సప్త సముద్రాలూ పొంగి వచ్చి, నన్ను ముంచేస్తున్నట్టు అనిపించింది.

పిడుగుపాటులాంటి యీ వార్తవిని, ఏమీ అయిపోకుండా, యింకా నేను ఎలాగ యిలా ఉండిపోయానో నాకే అర్థం కాలేదు.

రేపట్నుంచి, అందరూ కూడ, "మధు పెళ్లాం" అంటూ మాట్లాడినవారే, ఆ నోటితో "మధు, సీతను చేసుకోనన్నాడట" అంటూ మాట్లాడుతూంటే నేనెలా సహించగలను? —నా శక్యంగాదు అంత అవమానాన్ని భరించీ నేను బ్రతికుండలేను. అనిపించింది.

"పై పై మెరుగులు చూసి, పరుగులెత్తుతున్నాడు. వెళ్లనీ —బోర్లా పడ్డాక గాని తెలిసిరాదు. ఏదో మేనల్లుడుగదా అని చూశాగాని —వాడి తాతలాంటి సంబంధం తెచ్చి నెల్లాళ్లల్లో పెళ్లి చేయకపోతే చూడు! నాతల్లికేం? బంగారుబొమ్మ —లక్ష్మీ సరస్వతుల ప్రతిరూపం —కళ్లకద్దుకు ఎగరేసుకుపోతారు ఎవరైనా." అంటూ సవాలు చేశాడు మానాన్న

నాగుండె స్తంభించి నట్లయిపోయింది.

"భగవాన్! ఇంతకాలం, హృదయంలో, పదిల పర్చుకున్న మూర్తిని, ఒక్కసారిగా తీసిపారేయడం సాధ్యమా? శూన్యమైపోయిన నా మనస్సులో మరో వ్యక్తిని నిలబెట్టి ప్రేమారాధన చేయగలనా?" అని విలపించాను.

అమ్మ, నాన్నగారితో చెప్తూంటే విన్నాను.

"ఏదో మామూలు ఊళ్లో చదివిన బి ఏ ఒక చదువేనా?" అన్నావట పట్నమని పది ఇంగ్లీషు ముక్కలు మాట్లాడ్డం రాని,

జరిగినకథ: మధు ఢిల్లీలో ఒక పెద్ద ఉద్యోగి దక్షిణాది వారన్నా వారి పిండివంటలన్నా ఇష్టమున్న సుషమ అతనితో చనువుగా ఉంటుంది మధుకి ప్రక్కింటి మిసెస్. సింగ్ కుటుంబంతో పరిచయం వృద్ధి చెందుతుంది తండ్రి దశరథ రామయ్య నుంచి ఉత్తరం రావటంతో ఇంటికి వెళుతున్న మధును కంజీవరం చీరె, ఆవకాయ తెమ్మంటుంది సుషమ. కృత్రిమ నాగరికతకు అలవాటుపడ్డ మధుకి స్వగ్రామంలోని ప్రశాంత వాతావరణం నచ్చదు ఎవరిని వివాహ మాడుదామా అని సుషమ — సీతలను బేరీజు వేసుకున్న మధు, సీతను వివాహం చేసుకోనని ఢిల్లీ తిరిగి వచ్చేస్తాడు. సుషమకీ, మిసెస్ సింగ్‌కీ వారు కోరిన వస్తువులు తెచ్చిచ్చి మన్నలు పొందుతాడు మధు మిసెస్ సింగ్ ఆహ్వానాన్ని తిరస్కరిస్తాడు మధు సుషమని వివాహం చేసుకోవాలన్న మధుకి, ఆమె వివాహం ప్రియతమ్ సింగ్‌తో నిశ్చయమైందని తెలిసి బాధపడ్తాడు. తల్లిదండ్రులకు నచ్చినపిల్లనే చేసుకుంటానని యింటికి ఉత్తరం రాస్తాడు. వివాహం నిశ్చయమవటంవల్ల వేరే యింటికి మారుతున్నట్లు సుషమ తండ్రికి చెప్తాడు. తనమీదగల అభిప్రాయన్ని సూటిగా చెప్పమని సుషమని అడుగుతాడు మధు.

రెండు పువ్వులు

నాలాంటిదాన్ని చేసుకుంటె, రేపక్కడ నీ హోదాకి ఏవిధంగానూ సరిపోనన్నావట అక్కడ అమ్మాయిల సౌందర్యం ముందు, నాదీ ఒక అందమేనా ? అన్నావట

ఇవన్నీ, వినేసరికి, నా మనస్సు విరిగి పోయింది.

హృదయసీమలో ఉన్నతపీఠంవేసి, మన స్సంతా ఆక్రమించిన మధుర మూర్తిని దాని మీద అధిరోహింపచేసి, మనస్సునే పూజా పుష్పంగా అర్పించి, పూజలుచేస్తోన్న మనిషికి,



హఠాత్తుగా, ఒకనాడు ఆ మనోనాథుడు ప్రత్యక్షమై, ఆ పూజలకి మెచ్చి, సంతసంతో వరాలివ్వకపోతేమానే,

ఎదురు, తన ప్రియాతి ప్రియమైన వ్యక్తినోటినుండి, భూషణాలుకాక దూషణ లొస్తే అవే ఆమెపాలిట శాపాలైతే ??— ఆమె ఏంచేస్తుంది ? భగవంతుడా ! ఈ మాటలన్నీ వింటూ యింకా నేనెలా బతికి ఉండగల్గానో నాకే ఆశ్చర్యంగా ఉంది.

శరత్ బెంగాలీ కథల్లోలా, "భూమాతా! ద్వైకైపో" అనుకోకపోయినా, ఏ మృత్యు దేవతోవచ్చి, నన్ను కనికరిస్తే బాగుండిపోను గదా" అని మొత్తుకున్నా

హృదయం తెలుసుకోకుండా మమతలు చిగురించుకుని, ఆశలు పెంచుకోవడం నాతప్పనే అనుకున్నా.

అవతల, నాన్నగారు సంబంధాలు చూస్తూంటే, 'ఏదో ఒకటి —వాళ్ల తృప్తి కోసం' అనుకుని నిర్లిప్తంగా ఉండిపోయా.

నిన్న నువ్వు వ్రాసిన ఉత్తరం తీసుకొచ్చి, అత్తయ్య కళ్లనీళ్లు పెట్టుకుంది.

—"నెత్తిమీద శని తాండవించి, ఆ నాలుగురోజులూ వాడు అలా ప్రవర్తించాడు. ఎవరేంమందు పెట్టారో ఏమో ? ఇప్పుడు వాడంతటవాడు ఉత్తరం వ్రాశాడు.

వాడి మనస్సు నాకు మాత్రం తెల్వదా ? అనుకున్నా, ఆడుకున్నా అయిన సంబంధం చిన్నప్పట్నుంచి అనుకుంటున్నది పరాయిపిల్ల వస్తే నన్నెలాచూస్తుందో ? మన సీతైతే కలిసిపోతుంది" అంటూ ఎన్నోవిధాల బతి మాలింది

అత్తయ్య కాళ్లా వేళ్లా పడ్డంతో, నాన్నగారూ కొంచెం మెత్తబడ్డారు "నాదే ముంది? దానిష్టం" అన్నారు

"ఏమంటావమ్మా ! విన్నావుగా అత్తయ్య మాటలు ? "ఆయన" ఎలాంటివాడో మనకి తెలీదు రెండు మూడేళ్లనుంచి ఉద్యోగం చేస్తున్నాడట విదేశాల్లో ఉండొచ్చాడు కూడ బావైతే పరాయివాడుకాదు; తెలిసిన సంబంధం ' అన్నారు దగ్గరకొచ్చి

నాకు నవ్వొచ్చింది— నాన్నగారి అమాయకత్వానికి —బాగా తెలిసిన బావను, యింత కాలం ఎంత తెలుసుకోగల్గాం ???

బావవనీ, ఆయనవనీ, మరొకరవనీ, వ్రాసిపెట్టి ఉన్నది జరక్కమానదు అన్న వేదాంతం యీమధ్య నాకు బాగా ఒంట బట్టింది

"ఆయన" అంటే— "మా కాబోయే శ్రీవారు "— అన్నట్టు నా పెళ్లి కుదిరినట్టు నీ కింకా చెప్పలేదు కదూ ? వేణుగోపాలావు గారితో నా వివాహం నిశ్చయం అయింది

ఆయన ఐ ఏ ఎస్ ఆఫీసరు చాలా కాలంనుంచి నార్తులోనే వర్కుచేస్తున్నారట. పెద్ద పొజిషన్లో ఉన్నారు

ముఖ్యంగా, నన్ను కోరి, కావాలని వెతుక్కుంటూ వచ్చి, వరించారు బావా ! నిజం చెప్పాలీ అంటే, నాక్కూడా మొదటి చూపులోనే, ఆయనంటే, తెలీని యిష్టం, మరేదో ఆకర్షణా, అంతకుమించి గౌరవం, ఇంకా ఏదో యిదీ కలిగిపోయాయి.

మనస్ఫూర్తిగానే యీ వివాహాని కంగీకరించా

ఆ మధ్య ఎక్కడో ఒక పెళ్లిలో నన్ను చూశారట. నచ్చి వెంటనే కబురుపంపించారు. క్షణాలలో అన్నీ జరిగిపోయాయి

ఇలా వ్రాశానని ఏమీ అనుకోకూ— మనిషి ఎంత బాగుంటారనుకున్నావు ! మన్మధుడూ, నలకూబరుడూ ఎందుకూ పనికి రారనుకో— ఆయనముందు. చూస్తావుగా—పెళ్లికి.

నా అందం, చదువు, వ్యక్తిత్వం అన్నీ నచ్చి, కోరి కావాలని చేసుకుంటున్నారు అంత కంటే నా కింకేం కావాలి ?

అటువంటి వ్యక్తిని కాదనేంత ఔదార్యం నాకు లేదు అన్నీ స్థిరపడిపోయాక, యిప్పుడు అర్థంలేని కుంటసాకుతో, ఆ వివాహాన్ని రద్దు


ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
ఆమెకోసమే
హేలో
వీయిల్ అఫ్ లౌ
టాల్క్
హేలో మాత్రమే వెదజల్లు
NEW
Halo
VEIL OF LOVE
TALC

చేపట్టడాన్కి, నిన్ను చేపట్టడాన్కి, నేను సిద్ధంగా లేను బావా! అందుకు నన్ను క్షమించు.

నేను మోడరన్ యువతిని. కాని, నువ్వు కోరుకునే అల్ట్రా మోడరన్‌ని మటుకు కాను, కాలేను కూడ.

రెండు పువ్వులు

నన్ను, నన్నుగానే యిష్టపడ్డ వేణుగోపాలరావుగారిని కాదని, దూరపుకొండలు చూసి, నునుపని భ్రమతో పరువు తెత్తేమనిషికోసం, నేను ఆయన్ని వదులుకోలేను.

మనస్సుంతా నన్నే నింపుకుని, త్వరలో రాబోతోన్న ఆ శుభగడియ కోసం నిరీక్షిస్తూ ఎదురు చూస్తోన్న ఆయన కలలన్నీ నేలరాచి, వారిమనస్సులో ఆవేదన రగిలించడాన్కి నేను సుముఖురాల్ని కాను.

ఆ బాధ ఎటువంటిదో, ఒకసారి అనుభవించిన నేను, తెలుసుండీ, మరొకర్ని ఆ చిత్ర వధకు గురిచేయలేను.

నీ మీద కోపంతో, దొరికిన అవకాశాన్ని జారవిడుచు కోకుండా, ప్రతీకారం తీర్చుకోడం కోసం, నేనీ నిర్ణయాని కొచ్చానని, అపోహ పడకు బావా!

నీ మాటలు విని, ముందు తీరని ఆవేదన చెందినా, తర్వాత నెమ్మది మీద ఆలోచించి చూస్తే, నీ మీద నాకు ఏమాత్రం కోపం రాలేదు.

పైగా, అంత ధైర్యంగా — సూటిగా, నిర్మొహమాటంగా, నీ మనస్సులో ఉద్దేశ్యం బయట పెట్టినందుకు ఆనందిస్తున్నా బావా! అభినందిస్తున్నా కూడ.

అందుక్కారణం—నా మనస్సుని కదిలించి వేసిన ఒక ట్రాజిడీ.

అందుకు బలయింది—నా ఆప్తమిత్రురాలు కమలే.

—ఒకటోక్లాసు లగాయితు, కాలేజీ చదువులకొచ్చే దాకా మేమిద్దరం కలిసే చదువుకున్నాం. ఆ తర్వాత నేను కాలేజీలో జాయినయ్యా. వాళ్లవాళ్లు కమలకు పెళ్లిచేసి పంపేశారు. కమల భర్త ఒక మిలటరీ ఆఫీసరు.

ఎలాగా మిలిటరీ వాళ్ల లైఫ్ కొంచెం తేడాగానే ఉంటుంది గదా?

తన భార్య నలుగురిలో నిలబడ్డా, అందరి కంటే ప్రత్యేకంగా కనిపించాలనీ, సోషల్‌గా మూవ్ అవాలనీ, అన్నింటిలోనూ ముందుండాలనీ, ఆడాలనీ, పాడాలనీ చాలా చాలా ఆశయాలుండేవి, అతనికి.

తన కోరికలకు, అభిరుచులకు సరిపడే అమ్మాయిని, ఎన్నుకుని వివాహం చేసుకుందామంటే కుటుంబ పరిస్థితులు, తల్లిదండ్రులు అడ్డొచ్చారు. వాళ్ల నెదిరించగల ధైర్య సాహసాలు లేవు. నచ్చినమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుందామంటే, అంతకన్నా చొరవ లేదు. తెలిసిన వాళ్లందరూ నవ్వులారేమో?—తన గురించి కథలు చెప్పుకుంటారేమోనన్న పిరికితనం.

ఆఖరికి, అందరిచేతా బుద్ధిమంతుడని పించుకోవడం కోసం, తల్లి దండ్రుల తృప్తి దీరా బోలెడు కట్నం తీసుకుని, వాళ్లు చూసిన పిల్లను చేసుకున్నాడు.

సాంప్రదాయకమైన పెద్ద కుటుంబంలో పుట్టి పెరిగిన అమ్మాయిలు ఎలా ఉంటారో, కమలా అలాగే ఉండేది.

వివాహమైతే చేసుకున్నాడు గాని, అతని మనస్సులో ఉన్న అసంతృప్తివల్ల, భార్యను కించపరుస్తూ, చిన్నచూపు చూస్తూ అడుగడుగునా అవమానించేవాడు. తను హింస పడుతూ, భార్యని హింసిస్తూ, ఇద్దరి జీవితాలకి కూడ సుఖం లేకుండా సంసారాన్ని నరకం చేసేవాడు.

ఆత్మాభిమానంగల నా స్నేహితురాలు, ఆ అవమానాలు భరించలేక, స్లీపింగ్ పిల్స్ మింగి, తన నూరేళ్ల జీవితాన్ని అంతం చేసుకుంది. విషయం తెలిశాక, ఆ వ్యక్తిని అసహ్యించుకోని వాళ్లు లేరు.

చస్తే అతన్ని నేను క్షమించలేను.

అంత ఇష్టంలేనప్పుడు, ముందే కళ్లు తెరుచుకుని, పెళ్లి చేసుకోవడం మానేయాలి. అసమర్థుడయి చేసుకున్నప్పుడు, మరో గొడవ లేకుండా సర్దుకుపోవాలి అంతేగాని, అన్యాయంగా మరో అమ్మాయి జీవితంతో ఆటలాడుకుని, పచ్చటి మనిషి మీద నిప్పులు కుమ్మరిస్తే, అలాంటివాడిని దయామయుడైన ఆ భగవంతుడు అంత తేలిగ్గా విడిచిపెట్టడు.

...ఇతనిలాకాక, నువ్వు, నీ మనసులో ఉద్దేశ్యం—కావాలనుకున్నది ధైర్యంగా స్పష్టంగా చెప్పేసినందుకు ఎంత సంతోషించానో ఆ భగవంతుడికే తెలియాలి.

సరిగ్గా అటువంటి టైములోనే, నీ ఉత్తరం— నీ మనస్సు మార్చుకున్నట్లు గా నువ్వు వ్రాసింది, వచ్చింది. నా మనస్సు చివుక్కుమంది.

(18 వ పేజీ చూడండి).

సొంత కాళ్ళమీద....

పూనూరు గంగాధరరెడ్డి

ఇంటర్ పాసయిన రామారావు ఫస్టియర్ డిగ్రీలో చేరడానికి సీటు వస్తుందో రాదో ననే బాధతో గత వారం రోజులనుండీ నీరసంగా కాలేజి చుట్టూ తిరుగుతున్నాడు. ఏభై శాతం మార్కులు వచ్చినా సీటు రాలేదతనికి. ఆ వారం రోజులు రేపురా మాపురా అంటూ ఆఫీసు గుమ్మం ముందున్న ప్యూనులు చెప్పి పంపటమేగాని, ప్రిన్సిపాల్ గారు లోనికి వెళ్లేందుకు పర్మిషన్ అనుగ్రహించనేలేదు!

ఆఫీసు గదివద్ద జనం అదుర్దాగా నిశ్శబ్దంగా భయం భయంగా క్యూలో నిలబడి ఉన్నారు. ఒక పెద్దగది ఆఫీసు మేనేజరుది. ఇంకొక పెద్దగది యు. డి. సి; యల్. డి. సి; కాషియర్లది. దాన్ని ఆనుకొని కరెస్పాండెంట్ గది. దాని ప్రక్కనే ప్రిన్సిపాల్ గది.

ప్రిన్సిపాల్‌గారు మంచి ప్రిన్సిపుల్స్ ఉన్నవాడేగాని కమిటీ మెంబర్ల చేతిలో కీలు బొమ్మ! అందుచేతనే డొనేషన్లు లేకుండా ఎన్నిమార్కులు వచ్చినా ఆ కాలేజీలో సీటు ఇవ్వడంలేదు. యూనివర్సిటీ గ్రాంట్లు సద్వినియోగం అవుతూనే ఉన్నాయి మరి!

"రామారావు మంచి తెలివిగలవాడోయ్. అందుకే అతగాణ్ణి చదివించడం" ప్రక్కనున్న కో డైరెక్టరుతో చెబుతున్నాడు రామారావు చదువుకు సాయం చేస్తున్న ధనుంజయ గారు. డొనేషను, రికమండేషను లేకుండానే ఆ కాలేజీలో సీటు తెచ్చుకోవాలని రామారావు నిర్ణయం. అదే అతని పట్టుదల. చదవడానికి జీవించరాదు; జీవించడానికే చదవాలంటాడు రామారావు.

రామారావును ఆశ్చర్యపరచిన విషయ మేమిటంటే, రామారావు మేనేజరు గది కెదురుగా కూచొని మొదటిరోజున అప్లికేషనులో మార్కులు 'ఎంటర్' చేస్తున్నాడు. లంతలో ఒక పెద్దమనిషి ఆకుజోళ్లు టకటక లాడిస్తూ సరాసరి మేనేజరు గదిలోకి వెళ్లాడు. రామారావు తలెత్తి అటుకేసి చూసాడు. ఆ పెద్దమనిషి చేతిలో అప్లికేషను ఫారముంది. అప్లికేషన్ మేనేజరు చేతిలోపెట్టి మేనేజరు కెదురుగాకూచున్నాడతగాడు. వాళ్ల మాటలు రామారావుకు స్పష్టంగా వినిపిస్తున్నాయి. వాళ్లేం చేసేది యితనికి స్పష్టంగా కనిపిస్తుంది. మేనేజరుగారు మార్కులు చూస్తూ 'అత్తెసరు మార్కులతో పాసయిన బాపతన్నమాట,' అంటూ ఏదో సణుగుతున్నాడు. యువతలి పెద్దమనిషి, 'ఇంద, యీ మూడువందలు విరాళంగా తీసుకోండి' అన్నాడు. మేనేజరు అప్లికేషన్ తీసుకొని, కరెస్పాండెంట్ వద్దకు వెళ్లి, తిరిగి చిరునవ్వుతో తన గదికివెళ్లి లోపలున్న పెద్దమనిషితో "ప్యాన్ అప్లికేషన్ ఫారమ్ కాషియర్ వద్దకు తెచ్చాడు. మీరువెళ్లి ఫీజు చెల్లించండి" అన్నాడు. కాసుంటే కాన్వే ముంది! సన్నగా యీల వేసుకుంటూ కాషియర్ వద్దకు సాగాడా పెద్దమనిషి.

మరి కొంచెం సేపటికి ఒక నల్లటి కారు వచ్చి ప్రిన్సిపాల్ గదికెదురుగా ఆగింది. అందులోనుంచి ఓ రెండుజడల అమ్మాయి, ఒక గ్లాస్కోపంచె కట్టుకున్నాయన దిగి, సరాసరి ప్రిన్సిపాల్‌గారి గదిలోకి వెళ్లారు. రామారావు నిదానంగాలేచి ప్రిన్సిపాల్ గదివైపు వెళ్లాడు. తెరిచిఉన్న కిటికీలోనుంచి గదిలో మాటలన్నీ విన్పిస్తున్నాయి. కరస్పాండెంట్



విప్పుడొచ్చాడోమరి ప్రిన్సిపాల్‌తో మాట్లాడు తున్నాడు. "ఈపాప... మన కమిటీమెంబరు కనకంగారి వేలువిడిచిన,... అదేలెండి! దగ్గర బంధువు' ఏదో బొటాబొటి మార్కులతో పాసయినా మంచి తెలివిగలపిల్ల. 'అడ్మిట్' అని వ్రాసేయండి." ప్రిన్సిపాల్‌గారు మారు మాట్లాడకుండా అడ్మిట్ అని వ్రాసినట్లు న్నాడు. వాళ్ళు నవ్వుకుంటూ బయటికి వచ్చారు.

"చదువుకునేందుకు సీటురాదు. డొనేషన్లు లేకుండా, రికమండేషన్లు లేకుండా బ్రతకడం కష్టం." ఉసూరుమంటూ హుషారు చచ్చిపోయిన రామారావు చదికిల పడ్డాడు ప్రక్కనున్న బెంచీపైన.

ఒక పదినిమిషాల తరవాత ఉద్యోగాలకు ఇంటర్వ్యూ చేసే వాళ్ళను పిలిచినట్లు ఒక్కొక్కళ్ళనే పిలిపించసాగారు ప్రిన్సిపాలుగారు. 'అవసరాల అప్పారావు' ... అప్పారావు'... ప్యూన్ పెద్దగా పిలిచాడు. అప్పారావు అక్కడున్న వాళ్ళందర్నీ ప్రక్కకు నెట్టుకుంటూ, లోనికెళ్ళాడు.

ప్రిన్సిపాల్ ఏదో మాట్లాడుతున్నాడు. 'అవును...మీదిఫలాన వూరని చెప్పావుకాదు... మార్కులు చాలా తక్కువచ్చాయే! నీ మొగం చూస్తుంటే చదివేట్లు లేదే! ఎందుకైనా మంచిది, నువ్వొకసారి కరస్పాండెంట్‌గారి దగ్గరకు వెళ్ళి రావటం ఆరోగ్యం ...ప్యూన్ అతగాణ్ణి కరస్పాండెంట్ గదిలోకి

సొంత కాళ్ళమీద...

తీసికెళ్ళాడు. రామారావు కాళ్ళుయాంత్రికంగా కరస్పాండెంట్ గదివైపు నడిచాయి.

"కూర్చో...కూర్చో..." మగపెళ్ళివారికి విడిదిల్లో ఆడపెళ్ళివారు మర్యాద చేసినట్లు మర్యాద చేస్తూ అప్పారావును తన ఎదురుగా ఉన్న కుర్చీలో భుజం పట్టి కూచో పెట్టి, "కత్తిలాంటి కుర్రాడివోయ్...ఇంత చిన్న వయసులో యిన్ని మార్కులతో పాసయ్యావంటే మంచి తెలివిగల వాడివన్నమాట!" (అంతా బోగస్. అతనికి యీ మధ్యే రెండు దశాబ్దాల వయసు దాటింది. ఇది మూడోసారి అతను పదవతరగతి పరీక్షలకు అప్పియరవ్వటం) అని, మన కాలేజి చాలా బీద కాలేజి గ్రాంట్లు గట్రా సరిగా రావడంలేదు. ఏదో నీలాంటి కుర్రాళ్ళు తలా ఒక వెయ్యి రూపాయలు చందా యిస్తే అటు మీ గొప్పా పెరుగుతుంది ఇటు మా పరువు దక్కుతుంది" అన్నాడు నాలుగు రోజుల క్రితమే వచ్చిన గ్రాంట్సు చెక్కు మార్చుకొచ్చిన కరెస్పాండెంట్.

"అమ్మో! వెయ్యి రూపాయలే...రెండు పాడిగేదలను కొనుక్కొని బ్రతకమంటాడు మా నాన్న. చదివినా ఉద్యోగాలా పాడా"అన్నాడప్పారావు.

'ఎంతమాట...నీ లాంటి యువకులే యిలా అంటే ఎలాగయ్యా? ఓ మూడు వందలు యివ్వాల్సిందే..." అన్నాడు కరస్పాండెంట్.

అప్పారావు మెత్తపడి జేబులో చెయ్యిపెట్టాడు. రామారావు చూస్తుండగనే అప్పారావు లాంటి అత్తెసరుమార్కులవాళ్లకు సీట్లు వచ్చేసాయి. ఇలా వరుసనే వారం రోజులు జరిగినా రేపు, రేపు అంటూ త్రిప్పడమే గాని, ప్రిన్సిపాల్ రామారావుకు సీటు యివ్వనే లేదు—

రామారావు ఆలోచిస్తున్నాడు. 'గవర్నమెంటు కాలేజీలో చేరదామనుకుంటే తనున్న ఊళ్ళో ఆకాలేజీ లేదాయె. ధనుంజయ గారింటి వద్ద చిన్న చిన్న పనులందుకుంటూ వారి అండదండలతో చదువుతున్న తాను పొరుగూరు వెళ్ళి గవర్నమెంటు కాలేజీలో చదవగలడా? ఎంత చదివినా చివరకు ఎవరోఒకరిని ఆశ్రయించ వలసిందే కదా! వెధవ'పేరసైట్' బ్రతుకులు... ఆలోచనలతో యిల్లు చేరాడు.

రామారావు తండ్రి మధ్య తరగతి కుటుంబీకుడు. రామారావు ఆయనకు రెండవ సంతానం. వాళ్ళ సంసారం నడవలేక నడుస్తున్న నావ. వీళ్ళ దూరపుబంధువైన ధనుంజయగారు రామారావు తనను కలుసుకొని వాళ్ళ బాధలన్నీ చెప్పుకున్న మీదట విశాల హృదయంతో యితనిని ఇంటర్ వరకు చదివించాడు. ఆ పైన కూడా చదివిస్తానంటున్నాడు.

బొంబాయి వెళ్ళి ఆ వేళే వచ్చిన, ధనుంజయ గారి వద్దకు రామారావు వెళ్ళి కనిపించాడు.

'కాలేజీలో చేరావా?' అడిగాడాయన;

'చేర్చుకోలేదు' అంటూ జరిగిందంతా చెప్పాడు రామారావు. 'ఓ రెండు వందలు వాళ్ళమొహాన పొయ్యకూడదూ ...' అన్నాడు ప్రక్కనే కూర్చున్న భార్యవైపు చూసి ధనుంజయ.

'నేనిక చదవదల్చుకోలేదండీ' అన్నాడు రామారావు.

'ఎందువల్లోయ్!' అడిగాడు ధనుంజయ.

'ఎంత చదివినా ఫలితమేముంది?' పలుకుబడి గల వాళ్ళను ఆశ్రయించ వలసిందే గదా చివరకు, అందుకని మా కాలేజి దగ్గరలో ఉన్న డాబా అద్దెకిస్తారట. మా మిత్రులంతా కాంటీన్ పెట్ట మంటున్నారు. పెడదామనుకుంటున్నాను!' అన్నాడు రామారావు.

వరుడికి కట్నం కింద కారొద్దట!! పెట్రోలు కావాలంటున్నారు!! మనకంత శక్తి లేదు - ప్రమీలా!!!



'సరేలే, నీ కాళ్లమీద నీవు నిలబడతానంటే నే నెందుకు కాదంటాను! ఇంద ఈ నాలుగు వందలు తీసుకెళ్లి కావలసిన ఏర్పాట్లు చేసికో...!' అంటూ రామారావు చేతికి డబ్బు ఇచ్చాడు. కళ్ల వెంట ఆనంద బాష్పాలు రాలుతుండగా చేతులు జోడించి ఆ దంపతుల కిద్దరకు నమస్కరించి బయటకు నడిచాడు రామారావు.

'కాలేజి స్టూడెంట్స్ కాంటీన్! పెద్ద బోర్డు అందరినీ ఆకర్షించింది. చాలా మంది రామారావు మిత్రులా కాలేజిలో ఉండటం వల్ల కాలేజి క్యాంటీన్ మూతపడి, రామారావు క్యాంటీన్ దిన దినాభివృద్ధి చెంద సాగింది. తన క్యాంటీన్‌లో 'ఈ దేశంలో యెవడికి వాడు స్వశక్తితో బ్రతకాలి! అన్న బోర్డులు నాలుగు నాలుగు వైపులా తగిలించాడు మూడేళ్లు గడిచాయి. రామారావు మంచితనం, కలుపుగోలు తనం, దీక్ష, స్వయం సహాయం అతన్ని అందరికీ మంచివాడిగా చేసాయి. ఈ మూడేళ్లల్లోనే అతను బి. ఏ. పరీక్ష ప్రైవేటుగా కట్టి పాసయినాడు!

తన అన్నను క్యాంటీన్ దగ్గరఉంచి ధనుంజయగారి దగ్గరకు వెళ్లాడు రామారావు— కుశలప్రశ్నల తరువాత తాను బీడుపడి ఉన్న ధనుంజయగారి చేలో నేలబోరు వేయించి ప్రత్తి పండిస్తానని అడిగాడు. ధనుంజయ గారు సంతోషంగా అంగీకరించాడు.

క్యాంటీన్‌లో వచ్చిన లాభాల సాయంతో ధనుంజయ గారి చేలో నేలబోరు వేయించాడు రామారావు. తక్కువలోతులోనే నీరు పుష్కలంగా లభించింది. బీడునేల సస్యశ్యామలంగా తయారయింది. వరుసనే రెండు సంవత్సరాలు ప్రత్తి పండించి పాటుపడితే ఫలితం సాధ్యమన్నది రుజూచేశాడు. రామారావు బి.ఏ. అనిపించుకున్న తృప్తి తీరింది; ఉద్యోగాలకై పరుగెత్తకుండా, ప్రయోజకుడైన రైతు అనిపించుకున్న పేరు దక్కింది రామారావుకి అతని కిప్పుడు పెళ్లికొడుకుల మార్కెట్టులో గిరాకీ పెరిగింది.

FREE! ఉచితం!

మన ఆరోగ్యం

ఇంచుమించు ప్రతీ వారపత్రిక, మాసపత్రికలల్లోను మన ఆరోగ్యం ఎలా కాపాడుకోవలెనో, ఆరోగ్య సూత్రాలను ఎలాగ పాటించవలెనో, వాటిని గూర్చి ఉచితమైన వైద్య సలహాలను ఇస్తూనే వుంటారు. ఆరోగ్యం గూర్చిన పత్రికలు, పుస్తకాలు కొల్లలుగా కనిపిస్తున్నాయి. ఆరోగ్యము గూర్చి ఎంతమంది ఎన్ని విధాలుగా బోధించినా, మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలనుకొంటే, మంచి పుష్టికరమైన ఆహారము, విశ్రాంతి తగిన వ్యాయమము తప్పని సరిగా ఉండాలనేది నిర్వివాదాంశం. అయితే ఆరోగ్య సూత్రాలను ఎంతో జాగ్రత్తగా పాటించి తగిన శ్రద్ధ తీసుకొన్న కొంతమంది ఆరోగ్యం కుదుటబడదు.

మానవుల ఆత్మీయ దుస్థితిని అతని అనారోగ్యానికి దగ్గిర సంబంధం ఉందని చాలామందికి తెలియదు. ఆత్మీయంగ కలిగే భయాలు, హృదయపు కత్తి కోతలు, తీరని వేదనలు, భవిష్యత్తు గూర్చిన భయాలు, పనికిమాలిన చింతలు, మానవుని ఆరోగ్యాన్ని ఎంతగా పాడు చేస్తున్నవో తెలుసుకొంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఎంత ఆస్తిపాస్తులున్న, ఎంతమంది స్నేహితులున్న అనుభవించేందుకు ఆరోగ్యం కొదువుగా నున్న యెడల వాటివలన ఎక్కువ ప్రయోజనం ఉండదు.

వారం రోజులు కష్టించి పనిచేయుటకు ఎంత శక్తి వినియోగిస్తామో అంత శక్తి ఒక గంట కలత చెందుటవలన, లేక కోపగించుటవలన ఉపయోగంపడుతుందట. అణచుకోలేని అసూయ, ద్వేషంతో కూడిన ఈర్ష్య, ఒక్క క్షణం అనుభవించుట వలన విషం సేవించుట వలన కలిగే హానికన్న ఎక్కువ హాని మన ఆరోగ్యానికి అవి కలుగచేస్తుందట.

పట్టరాని కోపముతో పనివాని మీద విరచుకొనిపడి కొద్ది క్షణాలల్లోనే మరణించింది మా ఇంటగలావిడ. భవిష్యత్ భయాలతో చింతతో, భరింపరాని వేదనకు గురి యయ్యి, ఒక రాత్రిలో కడు భయంకరమైన చర్మ వ్యాధికి లోనైయింది నా స్నేహితురాలు, మనస్సులో ప్రశాంత హృదయములో ఆనందం, ఆత్మల్లో సంతృప్తి పరిపూర్ణమైన ఆరోగ్యానికి ఎంతో అవసరం, సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము, సాధుత్వం, మనో నెమ్మది, ప్రపంచములోనున్న ఖరీదైన నిద్రమాత్రలన్నిటికన్న ఎంతో విలువైనవి.

కొంతమంది నోరు విప్పితే వారికున్న భయాలు, సందేహాలు, పక్షపాతులు, అయిష్టాలు, అసమాధానాలు, గూర్చి ఎంతో కలతచెంది వాటిని గూర్చే మాట్లాడుతూ, ఎదుటివారి మనశ్శాంతిని, సంతృప్తిని విశ్వాసాన్ని కూడా చెదరగొట్టేస్తుంటారు. దేవుడనుగ్రహించిన ఆరోగ్యాన్ని అనుభవించాలన్న, మనశ్శక్తిని కాపాడుకొనవలెనన్న ఇటువంటి అవిశ్వాసులకు పిరికివారికి దూరంగ నివశించుట ఎంతైన అవసరం. ఆరోగ్య సూత్రము గూర్చి Bible ఏమి బోధిస్తుందో తెలుసా.

"దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విడిచిపెట్టుము. అప్పుడు నీ దేహమునకు ఆరోగ్యము నీ ఎముకలకు సత్తువయు కలుగును.

- చదలవాడ చంద్రమతిదేవి.

June-1/HOPE/AMG

ఉచితం	ఉచితం
మీ ఇంట్లో కూర్చుని బైబిల్ పరిశోధనమీద చక్కటి సర్టిఫికెట్ పొందాలన్నా, బైబిల్‌కి సంబంధించిన అందమైన విలువగల పుస్తములు కావాలన్నా ఒక కార్డుపై మీ అడ్రసు స్పష్టంగా వ్రాయండి. పోస్టుఖర్చులుకూడ మావే. HOPE.	ఇదీ అడ్రసు: **ఎస్. జాన్ డేవిడ్,** నిరీక్షణ, పోస్టుబాక్స్ నం: 12, **చిలకలూరిపేట,** (గుంటూరుజిల్లా) A.M.G.

The Gospel Message Inserted by Mr. S. John David, Nireekshana Post Box No: 12, Chilakalurıpet, Guntur Dt, Thr ugh M/s. Hope Advertis ng & Public Relat ons, Swamy Street, Gandhi agar, Vijayawada-3

చిదంబర రహస్యం

డా. ముదిగొండ శివప్రసాద్

4

[గతసంచిక తరువాయి]

అతను మరింక మాట్లాడలేదు.

నేను నిశ్శబ్దంగా దోమ తెరలోకి దూరి గట్టిగా కళ్ళుమూసుకున్నాను.

కళ్ళుమూసుకున్నా తెరిచినా మాధవే కనబడుతున్నది— చీకటిలో చంద్రబింబంలా ఆమె ముఖం—క రం టు బి ల్లు రాహువులా కన్పడింది.

ఏమైనాసరే రేపు కట్టితీరాలి.

ఎలా ?

నా ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగానే వుందే !

మెస్ బిల్లునే బకాయి పెట్టాను—

'ఛీ! ధనంలేని వాళ్ళు ప్రేమించకూడదు—ఇది చాలా కాస్ట్లీ, లక్జరీ— నాబోటి పేద వాళ్ళు ప్రేమకు అనర్హులు' అనుకున్నాను—అలా ఎప్పుడు నిద్ర పట్టిందో

ఎంతరాత్రి అయిందో నాకే తెలియదు—

మర్నాడు బాగా ఆలస్యంగా లేచాను—అప్పటికే రెడ్డి స్నానాదులన్నీ ముగించుకొని టిఫిన్‌చేసి వచ్చాడు.

నేనలా పక్కమీదనే దొర్లుతున్నాను.

రెడ్డి పెట్టెతీసి రూపాయలు లెక్కబెట్టు కుంటున్నాడు.

పదిరూపాయల నోట్లు మెస్ బిల్లుకేమో మరి ఓ కట్ట జేబులో పెట్టుకొని మిగిలినవి ఇస్త్రీపాంటు మడతల మధ్యపెట్టి పెట్టె దగ్గరగావేసి డ్రస్ చేసుకొని ప్రాక్టికల్స్‌కు బయలుదేరుతున్నాడు.

అ ర్జం టు గా డబ్బుకావాలని మొన్ననే ఇంటికి జాబు వ్రాశాను దా ని కి జ వా బు రాలేదు— డబ్బు దుబారా చేస్తున్నానని తిట్టు కొన్నైనాసరే నేడో రేపో వాళ్ళు తప్పక పంపు తారు, తలతాకట్టు పెట్టైనా—

నాకా నమ్మకముంది.

ఈ లోపల వెంకటరెడ్డి పైకం వాడుకొని మళ్లీ ఎరగనట్లు పెట్టేస్తే తప్పేమిటని తోచింది—

నా ఆత్మ నా చెంపమీద ఛెళ్లున కొట్టి నట్లనిపించింది.

ఏ పి. యు. సి. కి ముందో రావలసిన బలహీనమైన ఆలోచనలు ఎం. ఎస్. సి. స్థాయిలో వస్తున్నాయి.

నాకు తెలియకుండానే నేను మానవత్వం నుంచి పశుత్వానికి దిగజారిపోతున్నానని నాకు తెలిసింది.

కాని ఈ పతనాన్ని తట్టుకొని నిలబడటం ఎలా ?

పైకి తిరిగి అధిగమించడం ఎట్లా ??

రెడ్డి వెళ్లాడు.

నేను లేచి ఓ నలభై రూపాయలు తీసు కున్నాను.

భద్రంగా పెట్టెను మళ్లీ మూత పెట్టాను.

హడావుడిగా స్నానాదులు ముగించుకొని డ్రస్ చేసుకొని వూళ్లో పడ్డాను

'ఎలక్ట్రిసిటీ ఆఫీసు కెళ్లి కరంటు బాకీ చెల్లించి హోటల్లోనే భోంచేసి మహారాణి పేట వెళ్లాను—తలుపు కొట్టాను.

'ఎవరూ' చంద్రమ్మ కేక.

'నేను—కిరణ్‌ను'

చంద్రమ్మ తడుముకుంటూ వచ్చి తలుపు తీసింది.

'ఎక్కడి నుంచి నాయనా రావడం'

జరిగిన కథ: యూనివర్శిటీ విద్యార్థి చిదంబరరావు కొన్ని మానవా తీతశక్తులను కలిగి ఉన్నాడని తోటి విద్యార్థి అయిన కిరణ్‌కుమార్ క్రమేణా నమ్మి అతనికి సన్నిహితు డవుతాడు. నర్సు మాధవి ఆహ్వానంపై ఆమె ఇంటికి వెళ్లిన కిరణ్ కుమార్ ఆమె తల్లి గుడ్డితనాన్ని గురించి తెలుసు కుంటాడు మాధవిని ప్రేమించి ఆమెతో విహరిస్తుంటాడు కిరణ్. ఆల్‌ఫ్రెడ్ దంపతులను మాధవి అతనికి ప రి చ య ం చేస్తుం ది. తిరుగుళ్ళు మానమని స్నేహితుని హెచ్చరిస్తాడు రెడ్డి.

'కరంటు బిల్లు కట్టి వస్తున్నానమ్మా మాధవి లేదా'

'లేదు బాబూ డ్యూటీకెళ్లింది—నాయనా నీకు అనవసరంగా శ్రమ ఇస్తున్నా ము—ఇనుముతో బాటు అగ్నికీ సమ్మెట పెట్టు అన్నట్లుంది'

'లేదమ్మా—నా బాధ్యత నేను నిర్వహిస్తు న్నాను—'అంటూ. చేయి సహాయం పట్టుకుని తీసుకెళ్లి మంచంమీద కూర్చోబెట్టాను—

'బాబూ ఆషెల్ఫులో ఫైలు వుంటుంది. కరంటుబిల్లు అందులో పెట్టు నాయనా గుర్తుగా'

అలాగే షెల్ఫుతీసి ఫైలులో పెట్టాను—తిరిగి ఫైలు పెట్టేస్తూ కింద ఆల్బంఉంటే ఊరికే తిరగేశాను.

అందులో ఓ కార్డుసైజు ఫోటో...

మాధవీ, మరెవరో డాక్టరూ—

కళ్లు బైర్లు కమ్మినట్లైంది ఒక్క క్షణం—

అనుమానం

అవమానం—

కళ్లనుండి అగ్నిధారలు

మస్తిష్కంలో లావా జలపాతాలు—

ఫోటోతీసి జేబులో పెట్టుకున్నాను—

షెల్ఫు మూసివేశాను మళ్లీ—

బయలుదేరాను—

'వెళ్తున్నావా బాబూ' అడుగుల చప్పుడు తోనే గుర్తించింది చంద్రమ్మ

'ఆఁ' — అంతకంటే మరేమాటా రాలేదు నోటివెంట—

ఎండలోవెళ్లి బసెక్కి హాస్టల్‌లో చేరాను.

నగరమంతా స్మశాన వాటికగా, విశ్వ విద్యాలయం ని ర్జీ వం గా అనిపించింది—కనిపించింది—

గదిలోనూ ఉండలేక పోయాను

క్లాసుకు వెళ్లాలని అసలే బుద్ధి పుట్టలేదు.

మ ళ్లీ యూనివర్సిటీ బయటకువచ్చి బసెక్కాను. పెద్ద పోస్టాఫీసు దగ్గర దాని టర్మినస్—

అలా పోయాను చివరిదాకా—

అంతా దిగిపోయారు—

టెర్మినస్ వచ్చిందని చెప్పాడు కండక్టర్.

'మళ్లీ బయలుదేరుతుంది కదా యూని వర్సిటీకి' అన్నాను.

అయితే ఎ ం దు కు బస్సెక్కినట్లని అనుమానం వచ్చినట్లుంది కండక్టరుకు—

నన్ను అనుమానంగా చూస్తున్నాడు, నేను హాస్టల్ నుండే వచ్చానా లేక గోడ అవతల నుండి తప్పించుకొని వచ్చానా అని—

'ఈ బస్సు ఇప్పుడే బయలుదేరదు సార్— ఇంకా టైం వుంది—దిగండి—'

దిగక తప్పలేదు— పరిభ్రమిస్తున్న నా మనస్సు బస్సులా అటూ ఇటూ నడుస్తున్నది ముందుకూ మళ్ళీ వెనక్కూ—

తొలిసారి నాకు ఆత్మహత్య భావన మనస్సు లోకి ప్రవేశించింది.

ఏవో నేను కట్టుకున్న భవనాలు పునాదులతో కూలి శిథిలాలు శిథిలాలుగా మారుతున్నట్లు, గట్లు పెళ్ళలు పెళ్ళలుగా విరిగి పడ్డ సరోవరంలోని హంసలన్నీ వరదలో కొట్టుకొని పోతున్నట్లు, బోయవాడి బాణం దెబ్బతో గుండె పగిలిన లేడి రక్తం కక్కుతూ విలవిల లాడుతున్నట్లు—

పచ్చి పచ్చిగా, పిచ్చి పిచ్చిగా భావనలు— చిక్కుబడిన దారపు వుండలాగా— తగలబడుతున్న తాటాకుల గుడిసెలాగా—

దప్పికతో సహారా ఎడారిలో మండుటెండా కాలంలో రాలిపడ్డ పిట్టలాగా.

సముద్రంనుండి ఒడ్డుకు వలతో పట్టి గుంజి పడేసిన చిరుచేపలాగా

బలహీనమైన భావనలు.

జీవన్మరణ సమస్యలో ప్రాణి విలవిలలాడుతున్నదశలోని భావనలు.

నిజంగా నాకు పిచ్చెక్కినట్లే వుంది. లేకుంటే ఆ తిరుగుడేమిటి ఎండలో సందులూ గొందులూ గతీ గమ్యం రెండూ లేకుండా తిరిగాను సుమారు నాలుగు గంటలు— చీకటి పడింది.

విద్యుద్దీపాలు వెలిగాయి—

బస్సెక్కి తిరిగి యూనివర్సిటీ చేరాను. హస్టల్‌లోనే భోజనానికి వెళ్ళాను. అన్నం విషంలా అనిపించింది.

ఏనాటిని అన్నంలో, కూరలో, సాంబారులో, విస్తరిలో కనిపిస్తున్నది.

బంగాళా దుంప చిప్స్ వేపుడు ఈ పూట: ప్రతి ముక్కలోనూ డాక్టరు ముఖం.

డాక్టరు నవ్వు—

డాక్టరు పరిహాసం—

కసికసిగా కరకరా చిప్స్ మొత్తం మళ్ళీ మళ్ళీ వేయించుకొని నమిలాను.

నాపక్కన కూర్చున్నవారు, నేను తిండి తింటున్న పద్ధతిలో ఏదో అసహజత్వం కన్పడినట్లున్నది— ఓరగా నన్నుచూస్తూ భోంచేస్తున్నారు—

అన్నం విసిరి వాళ్ళముఖాన కొట్టాలని పించింది—అయినా సభ్యత కాదని నిగ్రహించుకొని లేచి చెయ్యికడుక్కున్నాను.

స్వామీజీ గదికి బయలుదేరాను—

గదికి బయట నటరాజన్ కూర్చొని ఉన్నాడు.

'హల్లో కిరణ్—రా—రా—అరే — అదేమిటయ్యా ముఖమంతా అట్లాగయింది?' తెలుగులో ఇంగ్లీషులో తమిళంలో వరుసగా నాపై సానుభూతి వర్షం కురిపిస్తున్నాడు.

'స్వామిజీ లేరా'

'వస్తున్నాను కిరణ్' లోపలనుండి గురూజీ వచ్చారు.

లోపలేదో మీటింగు జరుగుతున్నది—చటర్జీ గొంతు గట్టిగా వినపడుతున్నది.

షా్రిలో కూడా అరుస్తున్నాడు, 'సమ్మె జరగాల్సిందే. తిరుగులేదు.'

చిదంబరరావు గట్టిగా నిట్టూర్చి నటరాజన్‌తో అన్నాడు 'పిల్లలు బాగా ఉద్రిక్తులౌతున్నారు — ఎవడో బస్ కండక్టరు టిక్కెట్టు కొనలేదని ఓ స్టూడెంటును మందలించాడట. ఇతను వాడిపై చెయ్యి చేసుకున్నాడు వెంటనే డ్రైవరు బస్సును తీసుకెళ్ళి పోలీసు స్టేషన్ ముందు పెట్టాడు—పిల్లవాణ్ణి పోలీసులు పట్టుకొని మందలించారు — రెండు తగిలించారని కూడా ఒక వెర్షన్. ఏది నిజమో ఎవడికి తెలుసు — విద్యార్థులంతా సమ్మె ప్రయత్నాలు చేస్తున్నారు — నేను ఎలాగైనా చల్లార్చి పంపాలని ప్రయత్నిస్తున్నాను — ఏమిటో ఖర్మ—' అని కొంచెంసేపు ఆగారు. నన్నుచూచి "ఏం అలా వున్నావు కిరణ్ — చూడరానిదేదో చూచినట్లు వినరానిదేదో విన్నట్లు—ఏమైంది?"

ఉలిక్కిపడ్డాను నేను.

'ఏమీలేదు స్వామీజీ మనస్సెందుకో బాగా లేదు. నిద్రపట్టడంలేదు రాత్రిళ్ళు'

చిదంబరరావు నవ్వి 'అది వయస్సు లక్షణం అబ్బాయ్— నీ తప్పేంకాదు—" అని లోపలికి వెళ్ళి ఏదో మూలిక తెచ్చిఇచ్చాడు— 'పడుకో బోయేముందు ఇది తిని పడుకో— ప్రశాంతంగా నిద్రపడుతుంది' అన్నాడు.

'స్వామీజీ నాకూ ఇవ్వండి అలాంటిదేదైనా' నటరాజన్ కూడా అడిగాడు—

'నీకెందుకయ్యా అది— కేవలం ఇలాంటి విద్యార్థులకోసమే ఉపయోగిస్తాము— నీప్పు



చిదంబర రహస్యం

ఎంప్లాయీవి కదా, కాబట్టే నీసమస్యలు వేరు -వాటికి పరిష్కారాలూ వేరు—'

నటరాజన్ భక్తితో నమస్కరించాడు 'గుర్వాజ్ఞ' అన్నట్లు—

నేను రూం దగ్గరకు వెళ్లాను—

లోపల వెంకటరెడ్డి చదువుకుంటున్నాడు—

నాకేదో భయం పట్టుకుంది—

లేని ధైర్యం కూడదీసుకుని వెళ్లాను లోపలికి—

వెంకటరెడ్డి నన్నుచూచి మళ్లీ పుస్తకంలో లీనమై పోయాడు—

ఏమీ మాట్లాడలేదు—

నేనూ లుంగీ కట్టుకుని మంచంమీద కూర్చున్నాను—

'కిరణూ—ఇవ్వాళ నీస్నేహితుల కెవరికైనా తాళంచెవి ఇచ్చావా'

గుండె ఝల్లుమంది—

తాళంచెవులు రెండూ మా ఇద్దరిదగ్గరా చెరొకటి వున్నాయి—

'లేదు—ఎందుకు ?'

'అ—ఏం లేదులే-ఎవరైనా రూముకు వచ్చారేమోనని' వెంకటరెడ్డికి తెలిసిపోయింది నేనే తీశానని !

'ఎందుకా అనుమానం వచ్చింది ?' అనుమానం నిజంగా నాకు—

'ఏమీ లేదు—పుస్తకాల షెల్ఫు ఎవరో అటూ ఇటూ చేసినట్లున్నది—ఏదైనా బుక్ తీసుకున్నావా ?'

'లేదు' డబ్బుమాట ఎత్తలేదు వెంకటరెడ్డి. 'తీసుకున్నాను' అని చెప్పలేకపోయాను నేను- ఎవరో నాగొంతు నులిమినట్లు

శిరచ్ఛేదం చేసినట్లు—

ఛీ! ఏమి బ్రతుకిది—

వెంకటరెడ్డి మళ్లీ మరొక మాట కూడా మాట్లాడలేదు-పుస్తకంలో మునిగిపోయాడు.

మాట్లాడినా బాగుండేది—

గట్టిగా నాలుగు చీవాట్లు పెట్టినా మనస్సుకు తృప్తిగా వుండేది—

ఈ నిశ్శబ్దంతో నన్ను ఉరితీసివేశాడు రెడ్డి అతని మంచితనం పాలసముద్రంలా ముంచివేసింది నన్ను—

పాలైనా సముద్రమేగా—

మునిగి వూపిరాడక ప్రాణవాయువు కోసం గిలగిలలాడుతున్నాను—

చేతిలోని స్వామీజీ ఇచ్చిన మూలికను నమిలాను—అదేదో మట్టివాసన వచ్చింది—

మూలిక నములుతుంటేనే మత్తు తెరలు తెరలుగా మొదలైంది—

ఇది బ్రాందీ మత్తుకన్నా నూరింతలు బలంగా వుంది—

అలా ఒళ్లు తెలియకుండా మంచం పైకి జారాను—తర్వాత ఏమైందో నాకే తెలియదు—

ఎప్పుడూ ఎరగని సరికొత్త మత్తు—

వేయి యేనుగలంతమత్తు—

కుంభకర్ణుడిలాంటి మత్తు

ఏమైతేనేం—మానసికమైన బాధనుమరచి పోయాను తాత్కాలికంగా—

క్షోభను కొన్ని గంటలైనా విస్మరించాను—వాయిదా వేశాను. మర్నాడు తెల్లవారాక మంచం మీద లేచికూర్చుంటే ఒళ్లంతా రోకలితో నలగబొడిచినట్లు ఒకటే నొప్పి. నరాలన్నీ గుంజుతున్నాయి—

ఎముకల్లో ఒకటే సలుపు

కిటికీలోగుండా చూచాను—

సూర్యుడు నడినెత్తికి కొంచెం తక్కువగా వున్నాడు. షెల్ఫులో వాచ్ తీసిచూచాను

పదకొండున్నర—

రెండో ఆట సినిమాకు వెళ్లిన రోజుల్లో కూడా ఇలాంటి మొద్దు నిద్ర పట్టడం నేనెరుగను.—

లేచి ముఖం కడుక్కోడానికి బ్రష్ పేస్టు తీసుకున్నాను— చేతులుగుంజాయి—

లేచి నాలుగడుగులు వేయలేకపోయాను ఒక్కరాత్రిలో ఓ ఆరు నెలల బలాన్ని కోల్పోయినట్లు గుర్తించాను—

ఓ నాలుగు చెంబుల నీళ్ళు పోసుకొని మెస్‌కు వెళ్లేసరికి మొదటి బాచ్ సిద్ధంగా వుంది—

ఎందుకనో అన్నం కూడా సయించలేదు.

బయట పోలీసు కాపలా. పిల్లలు గుంపులు గుంపులుగా అక్కడక్కడ తిరుగుతున్నారు. అక్కడ వారి సంభాషణను బట్టి సమ్మె ప్రారంభమైందని గమనించాను.

విద్యార్థులు క్లాసులకు పోవడం విషయంలోనే సమ్మె. ఉద్యోగులు 'వర్క్ టు రూల్' అంటూనో 'పెన్ డౌన్ స్ట్రైక్' అంటూనో పని చేయడం దగ్గరే సమ్మె....

ఉపాధ్యాయులు జీతాలూ డి. ఏ. లు పెంచాలంటూ సమ్మె అంతేకాని వర్క్ మరి కొంచెం పెంచమని సమ్మె చేసిన ఉద్యోగ

స్టూడెంట్స్, సిలబస్ మరి కొంచెం కావాలని సమ్మెచేసే విద్యార్థిని నేనీ విద్యార్థి జీవితంలో చూడటంలేదు.

క్లాసు రూములవద్ద సమ్మెకాని

హాస్టల్‌లో మెస్‌వద్ద సమ్మె లేదు—

భోజనాలు యధాప్రకారం షడ్రసోపేతంగా సాగిపోతూనే వున్నాయి—

భోజనం ముగించి అశోక వర్ధన దాకా వచ్చేసరికి పాత్రో—ముఖర్జీ, స్వామీ, హాస్టల్‌లో గది గదికీ తిరిగి కరపత్రాలు పంచిపెట్టి ఏదో కేన్వాసు చేస్తున్నారు.

ఊరేగింపు వుంటుందనో, లేక ఆర్. టి. సి వారు, ఆ డ్రైవరూ కండక్టర్లపై చర్య తీసుకొని విద్యార్థిపై కేసు ఉపసంహరించేంత వరకు ఊరుకునేది లేదనో ఏదో చెపుతున్నట్లుంది.

గది చేరేలోగానే మరో వార్త.

ఆర్. టి. సి. యూనియన్ కూడా దానిని తమ గౌరవ ప్రతిష్టల విషయంగా తీసుకొని సమ్మె మొదలుపెట్టి బస్సులన్నీ ఉపసంహరించి వేశారట—

ఒకటే గందరగోళం—కల్లోలం—

నా మనస్సులాగే వుంది బయటి ప్రపంచం కూడా.

నేడు కూడా మనిఆర్డర్ రాలేదు

వెంకటరెడ్డికి ముఖం ఎలా చూపను?

గురూజీ అనుగ్రహించి ధనమేదయినా ఇస్తాడా ??

ఒకసారి వూళ్లోకివెళ్లి మాధవిని చూస్తే బాగుండును — ఛీ! ఆ రాక్షసిని చూచే దేమిటి ??

అయినా అంత తొందరపాటు మంచిది కాదు— అతను ఎవరో ఏమిటో తెలియకుండా ఎందుకంత అపోహ!

నిజం సుమా!

ఈభావం రాగానే మళ్లీ మాధవిమీద ఒక విధమైన ప్రేమ ప్రారంభమైంది—

మానవుడు సృష్టిలోకెల్లా విచిత్రమైన జీవి— మిగిలిన జీవజంతువులు లోకవంచన చేయడంలో అందెవేసిన చేతులు—

మానవుడో— లోకవంచనతోబాటు ఆత్మవంచననుకూడా సవ్యసాచిలా చేస్తాడు. చేసుకుంటాడు.

కాస్త చల్లబడ్డాక సముద్రం ఒడ్డునే నడుచుకుంటూ రామకృష్ణా మిషన్‌మీదుగా ముందుకుసాగి కలక్టరేటు వైపుకు వెళ్లాను—

ఇంతాచేసి మాధవి ఇంటికి వెళ్లబుద్ధిపుట్ట లేదు ఎందుకో— రిక్షా ఒకదాన్లో ఎక్కి 'ఓ పాత సినిమాహాలుకు వెళ్లి టిక్కెట్టు కొనుక్కొని హాల్లో కూర్చున్నాను.

అప్పటికే ఆట మొదలుపెట్టారు.

చాలా వెనుకగావెళ్లి కూర్చున్నాను—

సెన్సారులేనట్లు సాగుతున్నది రొమాన్స్—

ఇలాంటి సన్నివేశాలలో లోగడ మాధవి నాపక్కన వున్నప్పటి హాయి గుర్తుకొచ్చింది.

హాలంతా శృంగార తరంగాల్లో ఓలలాడుతున్నది—

నేనుతప్ప!

నాముందు భార్యా భర్తలు ఇది థియేటరన్నమాటే మరచి సంచరిస్తున్నారు.

సినిమాను మించి సాగుతున్నది వాళ్ల శృంగారం—

అదిమానేసి ఇదే చూస్తున్నాను—

ఇంటర్వెల్!

లైట్లు వెలిగాయి—

కోకోకోలా, బిస్కెట్‌వాళ్ల కేకలు—

వెల్తురులో చూచాను—

కొయ్యబారిపోయాను—

ముందున్నది మాధవి!

ఆ పక్క వ్యక్తి ఆర్గానిక్ కెమిస్ట్రీకి చెందిన ఓ విద్యార్థి.

నన్ను నేను నమ్మలేక పోతున్నాను—

ఇందాకటినుంచి నేను చూచింది నిజమా? కలా ??

ఉద్రేకంతో లేచి వాళ్ల సీటుముందుకు వెళ్లాను—

అతను నవ్వుతూ మాధవితో ఏదో గుసగుస లాడుతున్నాడు—

శోభనం గదిలోని కొత్త పెళ్లి కూతురులా తల వంచుకుని పరవశంతో వింటున్నది మాధవి—

ముందు నుంచి నడిచి వెళ్లిన నన్ను చూడనట్లుంది—

చూడలేదా?

చూడనట్లు నటించింది.

పదివేలమంది ఒథెల్లోలు నన్ను ఆవేశించారు—

ఛీ! అసభ్యమైన పోలిక—

డెస్డిమోనాతోనా ఈ అపవిత్రురాలిని పోల్చుకోవడం. దీని గొంతు పిసికి చంపాలి—

ముక్కలు చేసి కాకులకూ గద్దలకూ వేయాలి—

ఎక్కడ? ఎప్పుడు?

హాలులో నుండి బయట కొచ్చి నడిచాను—

నడుస్తున్నట్లున్నాను—

నడుస్తున్నానా ??

(ఇంకా వుంది)

చిన్నారి చిలిపి చేష్టలు

★ మూడేళ్లనుంచి ఏడెనిమిదేండ్ల వయసు వరకు పాపాయిలంతా చాలా ముద్దుగా వుంటారు. వారి చిలిపిచేష్టలు, చిత్రమయిన తెలివి తేటలు కొన్ని మరుపు రాని సంఘటనలకు, సన్నివేశాలకు దారి తీస్తూంటాయి... అటువంటి చిన్న సంఘటనలను, తేట తెనుగు మాటలలో కూర్చి మహిళలు మాత్రం వ్రాసి పంపినట్లయితే ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పైన పేర్కొన్న శీర్షిక క్రింద బాగున్నవి వేయటానికి ప్రయత్నిస్తాము.

★ ఇది పోటీ కాకపోయినా, 'నిబంధన' లంటూ కొన్ని వుంచదలచాము. అవి యివి: 1. రచనలు తేట తెనుగులో కుప్తంగా వుండాలి కనుక వనితామణులు తమ 'రచన'లను ఇన్‌లాండ్ కవరుపై మాత్రమే విడివిడి అక్షరాలలో స్పష్టంగా వ్రాయాలి. 2. రచన వాస్తవిక చిత్రణ అయి వుండాలి 'కలంపేర్లు' వాడరాదు. 3. ప్రతి రచన క్రింద తెనుగులో— 'వ్రాసినవారి పూర్తి పేరు' చిరునామా ఉండితీరాలి. 4. ఎటువంటి పరిస్థితులలోను వీటిని త్రిప్పి పంపటంకాని, వీటిపై ఉత్తర ప్రత్యుత్తరాలకుగాని తావులేదు. ఇన్‌లాండ్ కవరుపై శీర్షిక పేరు స్పష్టంగా వ్రాసి, వాటిని సంపాదకుడు, ఆంధ్రసచిత్రవారపత్రిక కార్యాలయం గాంధీనగరం, విజయవాడ—3. అన్న చిరునామాకి పంపాలి. వ్యక్తుల పేర పంపరాదు.

★ ప్రచురణ అయిన ప్రతి 'చిన్నారి చిలిపి చేష్ట'కు రు 10 లు పారితోషికంగా యిస్తాము.

—సం.

ఫాలాక్షుని డైరీ

భార్యకు భర్త సహాయంపై పరిశోధన!

ఏ దేశపు భర్త తన భార్యకు ఎక్కువ కాలం సహాయం చేస్తూంటాడన్న విషయం మీద లండన్ విశ్వవిద్యాలయం పరిశోధన జరిపిందట. ఆఫీసులు లేని రోజుల్లో జర్మను భర్త తన భార్యకు రోజుకు సగటున 2 గంటల 21 నిముషాలు సహాయ పడ్తాడని, బ్రిటిషు భర్త 3 గంటల 42 నిముషాలు సహాయం చేస్తాడని, బల్గేరియను భర్త సుమారు అయిదు గంటల కాలం సహాయ పడతాడనీ తేలిందట. హిందూదేశపు భర్తో! ! చెప్పనేల !

ఒక స్త్రీకి తాబేలు రక్షణ !

ఫిలిప్పైన్ ఇంటర్ ఐలెండ్‌కు చెందిన "అపోలో" అనే ఓ ప్రయాణికుల ఓడ జూన్ రెండవ తేదీన జాయ్బోన డిల్‌నార్టి ప్రావిన్స్ ప్రాంతంలో కాలి, సముద్రంలో తన 271 మంది ప్రయాణికులతో మునిగిపోయిందట. 52 ఏళ్ళ క్యాండలేరియా విల్లన్యా అనే ఆవిడ ఓ సముద్రపు తాబేలు వీపు మీద ఎక్కి కూర్చుంటే ఆ తాబేలు ఆమెను రెండు రోజులు రక్షించిందట. నాలుగో తేదీనాడు మరో ఓడ ఆమెను చూసివచ్చి, ఎక్కించుకున్నాక ఆ తాబేలు ఆ ఓడ చుట్టూ ఓ సారి తిరిగి తల వంకించి, సముద్రంలో మునిగి పోయిందట.



గర్భవతిఅయి కుటుంబాన్ని చంపిన కన్య!

కేరళ ఇడ్డిక్కి జిల్లాకు చెందిన వడయ యాత్తురులో ఓ 20 ఏళ్ళ అమ్మాయి పెళ్ళికి పూర్వమే కామోద్రేకంతో ఎవరితోనో తిరిగి ఫలితాన్ని తెచ్చుకుందట. ఈ విషయం తెలిసిన ఆమె తలిదండ్రులు తమ కుటుంబ గౌరవం నాశనం అయ్యిందన్న వేదనతో తాము విషం త్రాగి, తమ ఆరుగురు పిల్లలక్కూడా తలోకాస్త పట్టించారట. తత్ఫలితంగా తల్లి, ఇద్దరు మగపిల్లలు వెంటనే చనిపోతే, ఆసుపత్రికి తీసుకువెళ్తున్నదారిలో ఆ 20 ఏళ్ళ అమ్మాయి చనిపోయిందట. ఎటొచ్చీ తండ్రి ముగ్గురు పిల్లలూ మాత్రం ప్రమాద స్థితిని దాటుతున్నట్టు ఆసుపత్రి అన్నదట.

గుండె చికిత్సకు విదేశీ సహాయం !

మద్రాసు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో టైపిస్టుగా పనిచేస్తున్న మిస్టర్ వి. బలరామ్ అనే ఆయన కూతురు 9 ఏళ్ళ శాంతికి గుండెలో కన్నాలు ఏర్పడ్డాయట. పిల్లను పట్టుకునాయన వెల్లూరు ఆసుపత్రికి వెళ్ళినా ఫలితం కనబడ్లేదట. చివరికి యిది మన దేశంలోనే బాగవదని అనేశారట. ఈ విషయం టెక్సాస్‌కు చెందిన హ్యూస్టన్ బేలర్ కాలేజి ఆఫ్ మెడిసిన్‌లో పనిచేస్తున్న డాక్టర్ మైకేల్ డిబ్యాకి అనే ఆయనకు తెలిసి, తాను ఆ పిల్లకు ఉచితంగా వైద్యం చేస్తానని ప్రకటించారట. హ్యూస్టన్‌లో వున్న భారతీయులు ఆయనకు, శాంతికి కూడా సహాయం చేస్తామన్నారట. అంతేగాక హిందూదేశంలో కూడా చాలాచోట్ల నుంచి బలరామ్‌కు ఆర్థిక సహాయం లభించిందట.

కూతురి మందలింపు-తండ్రిఆత్మహత్య!

మాల్వాని అనే గ్రామానికి చెందిన ద్వారక్‌నాద్ అనే ఓ నిరుద్యోగి 20 వ తేదీ మధ్యాహ్నం రెండింటికి ఇంటికి ఆకలితో అన్నానికి వచ్చి కూర్చుంటే అతని ఆఖరి కూతురు ఏడేళ్ళమ్మాయి వచ్చి "పని పాటాలేదుగానీ, అన్నానికి తయారు" అన్నదట. దాంతో ద్వారకనాద్ దిగ్గున లేచి విసవిసా బయలుదేరి పూరవతలవున్న ఓ చెట్టుకు వురేసుకు నిండుప్రాణాలు తీసుకున్నాడట. భార్య పరుగున వచ్చేలోగా ఆయనప్రాణాలు గాలిలోకలిసిపోయాయట.

హరిశ్చంద్రుడు కాదు

గోల్‌పరా జిల్లాలో గత నెలలో సుమారు ముప్ఫ య్యాకలి చావులు సంభవించాయట. సౌత్ సాల్మరా మార్కెట్లలో అన్నం పెట్టలేని తలిదండ్రులు తమ పిల్లలను అమ్ముకుంటున్నారట. హకాయన కుటుంబాన్ని పోషించలేక తన భార్యను వదిలేసి నలుగురు పిల్లల్ని అమ్మేసి, అమ్ముడు పోని ఒక పిల్లతో యింటికి తిరిగి వచ్చాడట. అక్కడి కాటకం యీ రూపంలో వున్నదని సోషియాలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సెక్రటరీ మిస్టర్ మనోవర్‌హుస్సేన్ పత్రికా ప్రతినిధులకు చెప్పారట.

ఎముకలు తినే ఆవులు !

కృష్ణగిరికి చెందిన చిన్న సముద్రం అనే వూరిలోని ఓ రకం ఆవులు—ఎద్దులు ఎముకలను ఆహారంగా తింటాయట. ఈ ఆవులను "తురింజి జాతి" ఆవులంటారట. ఎముకలను చిన్నచిన్న ముక్కలుగా కొట్టి కనీసం పదిహేను రోజులకు ఒక్కసారయినా వాటికి ఆహారంగా యివ్వక పోతే అవి చిక్కిశల్యమై పోతాయట. ఇవి సామాన్యంగా ఒంటరిగా వుండవట. పదిపదిహేను ఆవులు ఓ మందగా వుంటాయట. ఇవి కొండ ప్రాంతంలోని "తురుంజి" చెట్లఆకులు మేస్తాయట. ఈ ఆకులు మామూలు ఆవులు ముట్టవట. వీటిపాలు గొర్రెపాలవలే ఓ రకం వాసన వస్తుందట. ఆవులు మాంసం తినడం విడ్డూరంగాకపోయినా, యీ రకంగా ఎముకలు తినడం చాలా విపరీతమని ఓ పశు వైద్యుడన్నాడట. ఆవు మాంసాహారి అవటాని పుస్తకాల్లోమార్చాలా!

* * *

చనిపోయిన జంతువుల కొవ్వును తీసినెయ్యిలోకలిపి, నెయ్యిగా అమ్మేస్తున్నారు ఆంధ్రప్రదేశ్‌లోనని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖమంత్రి రాజమల్లు గారన్నారట.

రెండు పువ్వులు

(10వ పేజీ తరువాయి)

నిన్ను ఉన్నతంగా ఊహించి, ఎంతో విశిష్ట వ్యక్తిగా జోహార్లు అర్పిస్తోన్న నేను ఒక్కసారిగా షాక్ కొట్టినట్టయాను.

తల్లిదండ్రుల తృప్తికోసం, తప్పని సరై అంగీకరిస్తున్నావని తెలీగానే, నాకు మళ్లీ నా స్నేహితురాలి మొగుడే జ్ఞాపకం వచ్చాడు.

ఒద్దు బావా ! ఒద్దు. ఇతరులకోసం మనస్సు మార్చుకుని మళ్లీ మరో అమ్మాయి జీవితంతో చెలగాట మాడొద్దు.

నీకు నచ్చిన, నువ్వు మెచ్చిన, యింత కాలంగా కోరుకుంటోన్న అక్కడి అమ్మాయినే వివాహం చేసుకో,

తల్లిదండ్రులకోసం నిన్ను నువ్వు మోసం చేసుకోకు. ఒకవేళ వాళ్లతృప్తికోసం,యీవ్వేళ తలవంచినా, తర్వాత నువ్వు సుఖపడలేవు.

ఆ అసంతృప్తి అంతా, నీ సంసార జీవితంలో ప్రతిఫలించి, ఆ అమ్మాయిబ్రతుకే కాక, మీ వైవాహిక జీవితమే నరక సదృశమై పోతుంది.

త్వరలో వచ్చే నీ శుభలేఖ కోసం ఎదురు చూస్తూ ఉంటా.

సలహాలిచ్చేటంతటి దానివయ్యావా అని కినుక వహించక మరోసారి చదివి, సహృదయంతో అర్థం చేసుకో బావా ! తెలిసిగాని, తెలీకగాని తప్పవ్రాసి, నిన్ను నొప్పించి ఉంటే నన్ను క్షమించు. —సీత

[అయిపోయింది]


అమ్మా- నీ కంటే మందు నాన్నారికే బాబు పులిలావు కదా!?
నా పుత్రిన లోజున కోరింది యిత్తాన స్నాను- అది యిందులో పొయ్యి నాన్న!!
VAT
నామీద 'చిన్నారి చిలిపి చేష్టలు'కు రాసి పంపినందుకు వచ్చిన డబ్బులు నా మొహాన పడేయక దాచుకున్నావేమిటే!!
చావువెధవ!- 'చిలిపి చేష్ట' వాక్యంటూ చెయ్యావ్ కదా- పత్రిక్కు రాసి పంపిద్దామంటే!
స్నానం చేస్తున్నప్పుడల్లా అలా తెగిన మేకలా ఏమిటా పాటలు?
అబ్బే! లోపలి గొళ్ళెం విరిగిపోయింది అందుకని..
లేదు కొశ్చన్ పేపర్ రాసి ఇచ్చాడు! ఆన్సర్లు రాసి పంపమన్నాడు!
పెళ్లికొడుకు లెక్చరర్ కదా- నిన్న నీ- పెళ్లిచూపుల్లో ఏమన్నా ప్రశ్న లడిగాడా- నిన్ను?
రాగతి పండరి
సంతోషమే సగము బలము



(గత సంచిక తరువాయి)

"**మ**నిరేం ఫర్వాలేదన్నాడు డాక్టరు. ఇంకానయం. గట్టిగా కుమ్మేస్తే ప్రాణం పోయేదేనట." అన్నాడు రావు, అన్నపూర్ణతో.

"మరి ... మరీ..." అన్నపూర్ణకు ఎలా అడగాలో, ఏమని అడగాలో తోచడంలేదు.

"దూరంగా వెళ్లి పడ్డాడుట. తల బలంగా రాయికి గుద్దుకుంది. తల చిట్లి రక్తం పోయింది. ఇంకా స్పృహ రాలేదు. మీరు భయపడతారని వచ్చాను. జాగ్రత్తగా చూడాలన్నాడు డాక్టరు. త్వరగా రక్తం రావడం ఆపాడుగాని ... ఇంతకీ ఆ పాలేరు వెధవ దిక్కులుచూస్తూ తోలుతాడు ఆవుని. పైగా తప్పంతా ఆవుమీద వేస్తున్నాడు... ఆ ఆవు మాత్రం పొట్టే పొగరుబోతు..." అంటూ పాలేరును, ఆవును కలిపి కాసేపు తిట్టి—"మాష్టారు ప్రాణానికేమైనా అయితే యింకేమన్నా వుందా? జగన్నాథరావుగారి ఆవు ... మాష్టారును కుమ్మేసి ప్రాణాలు తీసిందంటే ఎంత అప్రదిష్ట..." రావు మాటలు పూర్తికాకముందే అన్నపూర్ణ అసహనంగా లేచి లోపలకి వెళ్లిపోయింది.

"ఎలా వుంది మాష్టారూ?" అంటూ ఏడుస్తూ అడుగుతున్న భానును చూస్తూనే పురుషోత్తమరావు కళ్లు మెరిసాయి. ఆ పసి హృదయం తనకోసం పడే బాధ కన్నీటిరూపంలో వస్తున్నంటే అతని కళ్లు తడిసాయి.

"భానూ! నాకోసం నువ్వు ఏడుస్తున్నావా తల్లీ!" అన్నాడు గుండెలకు హత్తుకుంటూ.

"నాన్నగారు ఆ ఆవును అమ్మించేస్తానన్నారు మాష్టారూ! అది పొట్టి పొగరుబోతు ఆవు." భాను కళ్లలో కదిలిన కోపం చూస్తూవుంటే మాష్టారు చిన్నగా నవ్వుకున్నాడు.

"ఆవు సాధు జంతువని మూడోక్లాసులో చదువుకున్నాంకదూ మాస్టారు. మరి మిమ్మల్నిలా ఎందుకు పొడిచింది?" భాను వేసిన ఆ చిన్న ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పలేక, "ఆవుకు నేనంటే కోపంకాబోలు భానూ!" అన్నాడు నిర్లిప్తంగా.

"ఊహూఁ ... లేదు మాస్టారూ! ఆవుకు మీరంటే ఎందుకు కోపం? దాన్ని మీరెప్పుడూ ఏమీ అనలేదుగా. అది పొట్టి పొగరుబోతు ఆవు. అందుకే అలా పొడిచింది. మంచివాళ్లమీద కోపం పెంచుకోవడం తప్పుకదూ మాష్టారూ?" భాను మాటలకు పురుషోత్తమరావు నవ్వేస్తూ —

"నేను మంచివాడినని ఎవరు చెప్పారు భానూ?" అన్నాడు.

"నాకు తెలుసుగా మాష్టారూ! అత్తయ్య కూడా చెప్పింది" అంది భాను.

"మీ అత్తయ్య కూడా అలా చెప్పిందా?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"ఊఁ... మీరు చాలా మంచివారని, మీరంటె తనకు కోపం లేదని కూడా చెప్పింది మాష్టారూ! నిన్న మీ కిలా జరిగిందని తెలిసి, అత్తయ్య బాగా ఏడ్చింది. దేవుడికి దండం పెట్టుకుంది" చాలా అమాయకంగా చెబుతున్న భాను మాటలు వింటూ, ఓ ప్రక్క ఆనందంతో, మరో ప్రక్క సంశయంలో మునిగిపోయాడు పురుషోత్తమరావు.

కాని... ఆ క్షణంలో "అన్నపూర్ణ తన కోసం దేవుడికి దండం పెట్టుకుంది" అన్న మాటకి మనసు ఆనందంతో నిండిపోయి, అణువణువు ఆక్రమించుకొని అతణ్ణి ఉన్మత్తుణ్ణి చేసింది.

ఐదు రోజులు గడిచిపోయాయి. దాదాపు, మాస్టారు నెరిగిన వారంతా వచ్చి చూసి వెళ్ళారు. వచ్చినవారితో నవ్వుతూ మాట్లాడుతున్నా, పురుషోత్తమరావు కళ్ళు, ఎవరికోసమో వెతుక్కుంటున్నాయ్. అందరు వచ్చినా, అన్నపూర్ణ మాత్రం రాలేదు.

"మీ అత్తయ్య రాలేదేం?" అని అడగాలనుకుంటూనే ఆగిపోయాడు.

ఆరోజు తన ప్రక్కనే కూర్చున్న భాను తీవ్రంగా ఏదో ఆలోచిస్తూ కన్పించడంలో, తలమీద చేయి వేసి నిమురుతూ, "అలా వున్నావేం భానూ!" అన్నాడు.

"మాస్టారూ! తప్పంటే ఏమిటీ మాస్టారూ? పరువు పోతుందంటే ఎక్కడికి పోతుంది? అందరూ మిమ్మల్ని చూడ్డానికి వచ్చారు. అత్తయ్య వస్తే తప్పేమిటి? ఏమౌతుంది మాస్టారూ? అందరూ ఏమనుకుంటారూ?" అంది తీవ్రంగా.

"అలా అని ఎవరన్నారు భానూ?" అన్నాడు.

"నాన్నగారే అన్నారు మాస్టారూ! అత్తయ్య మిమ్మల్ని చూడ్డానికి వస్తానంటే... ఏమిటేమిటో అన్నాడు!" అంది కోపంగా.

రావు తత్వం తెలిసిన పురుషోత్తమరావు, అన్నపూర్ణ ఎందుకు రాలేదో, రాలేకపోతుందో ఊహించుకున్నాడు. అంతేకాదు, రావు మాటలు, భాను మనసు నెంత తీవ్రమైన ఆలోచనలకు గురి చేసాయో ఆలోచించి, జవాబు మాత్రం భానుకు తృప్తి కలిగించేలా చెప్పలేక మౌనం వహించాడు పురుషోత్తమరావు.

8

మునిమాపు వేళ. గదిలో అలుముకుంటున్న చీకటిని తరిమేస్తూ, పాలేరు లాంతరు వెలిగించి, గుడికెళ్ళి వస్తానంటూ వెళ్ళిపోవడంతో ఒంటరితనం ఆవహించిన పురుషోత్తమరావు, ఆలోచనల వలయంలో చిక్కుకొని, వరుచుకున్న నిశబ్దాన్ని మౌనంగా భరిస్తూ, కిటికీలో నుండి, శూన్యంలోకి చూస్తూ గదిలోకి ఎవరో రావడంతో, ఉలిక్కిపడుతూ తల తిప్పి చూసాడు.

ఎదురుగా నిలబడ్డ వ్యక్తిని చూస్తూనే, అతని కళ్ళు ఆనందాశ్చర్యాలతో క్షణంసేపు మెరిసాయి. పెదవుల మీద అందమైన చిరునవ్వు చోటు చేసుకుంది. అలాగే చూస్తూ వుండిపోయాడు.

తలకు కట్టిన బేండేజి వంక, అతని మొహంలోకి చూస్తూ కదలకుండా నిలబడిపోయింది అన్నపూర్ణ. ఏదో తెలియని మమత, ఆమె కళ్ళను అశ్రుపూరితాలు చేసింది.

"అన్నపూర్ణా!" మృదువుగా పిలిచాడు పురుషోత్తమరావు చేయి చాస్తూ. చాచిన అతని చేతిని నిస్సంకోచంగా అందుకుంది అన్నపూర్ణ. చాలాసేపు అలాగే బొమ్మలా నిలబడిపోయింది. అతని చేతి వెచ్చని స్పర్శ ఆమె చేతిని తాకుతూవుంటే అతని చేతిలో యిమిడిపోయిన తన చేతిని చూస్తూ వుండిపోయింది.

"కూర్చో అన్నపూర్ణా!" అన్నాడు. క్లాసులోని విద్యార్థినిలా తల వాల్చుకొని బుద్ధిగా, అతని మంచానికి దగ్గరగా వున్న స్టూల్‌మీద కూర్చుంది.

తమ రెండు అరచేతులను మార్చి మార్చి చూస్తున్న అన్నపూర్ణ వంక చూస్తూ. "నన్ను చూడ్డానికి వచ్చావా అన్నపూర్ణా!" అన్నాడు. తలూపింది అన్నపూర్ణ.

"మాట్లాడకూడదా అన్నపూర్ణా?" అతడి ప్రశ్నకు తలూపబోయి, చటుక్కున తలెత్తి, "ఎలా వుంది మీకు?" అంది బ్యాండేజి వంక చూస్తూ.

"ఎంత నిర్దయ అన్నపూర్ణా!" అన్నాడు తన చేతిలో వున్న ఆమె చేతిని బిగించి పట్టుకుంటూ. అతని కంఠం వణికింది. అన్నపూర్ణ ఉలిక్కి పడ్డట్టుగా చూసింది. అతని కళ్ళలో నిండుగా నిలిచిన నీటిని చూస్తూనే చలించిపోయింది అన్నపూర్ణ. అర్థం కాని స్థితి ఆవహించిన ఆమె బుగ్గలు కన్నీటితో తడిసిపోసాగాయి. తల వాల్చుకున్న అన్నపూర్ణ

జరిగిన కథ 3: జగన్నాథరావు చెల్లెలు అన్నపూర్ణ. పిల్లల బాధ్యత అన్నపూర్ణ కప్పగించి కన్నుమూస్తుంది జగన్నాథరావు భార్య మహాలక్ష్మమ్మ. భాను తన ముద్దు ముద్దు రక్కలవలె కాక నిర్భయంగా మాటాడుతుంది తండ్రితో. క్రొత్తగా ఆ వూరు వచ్చిన పురుషోత్తమరావు మాస్టారు జగన్నాథరావు ఇంట్లో ఉంటూ వారి పిల్లలకు ట్యూషను చెప్తుంటాడు. భానుకు మాస్టారంటే చాలా ఇష్టం. స్కూలు వార్షికోత్సవ నాటకంలో భాను పాల్గొనటానికి అతి కష్టంమీద అంగీకరిస్తాడు రావు. వేడి పాల గిన్నె అందుకోటంలో అన్నపూర్ణతో పరిచయ మౌతుంది పురుషోత్తమరావుకు. రావు గారి ఆవు కుమ్మగా గాయపడ్డాడు మాష్టారు.

కన్నీళ్ళు తన చేతిమీద పడడంతో, "ఏడుస్తున్నావా, అన్నపూర్ణా! నిన్ను బాధ పెట్టానా?" అన్న అతని మాటలకు అడ్డంగా తలూపింది.

"రావుగారు యింట్లో లేరా?" ఇద్దరిమధ్య రాజ్యం చేస్తున్న మౌనాన్ని ఛేదిస్తూ అడిగిన పురుషోత్తమరావు ప్రశ్నకు ఉలిక్కిపడుతూ అతని మొహంలోకి చూసింది అన్నపూర్ణ. నాకంతా తెలుసన్నట్టుగా చూస్తున్నాడు అతను.

"కరణంగారింటికి వెళ్ళారు." అంటూ కాసేపాగి. "నేనిక వెడతాను." అంది లేచి నిలబడుతూ.

"వెళ్ళివస్తానని అను అన్నపూర్ణా!" అన్నాడు అర్థింపుగా. అన్నపూర్ణ అతని మొహంలోకి క్షణం సేపు చూసి ఆలోచనల్లో పడిపోయింది. ఇవాళ అన్నయ్య కరణంగారితో, ఏదో ముఖ్య విషయం మాట్లాడాలి ఆలస్యం అవుతుందంటూ చెప్పి వెళ్ళడంతో తాను ధైర్యంగా వచ్చింది. కాని ... మళ్ళీ రావాలంటే ఎలా?

అన్నపూర్ణ మౌనాన్ని అర్థంచేసుకున్న మాష్టారు బాధగా నిట్టూర్చాడు.

"వెళ్ళు అన్నపూర్ణా! మళ్ళీ రావొద్దులే! నేను వొట్టి దౌర్భాగ్యుణ్ణని అనుకునేవాణ్ణి. కాని అదృష్టవంతుణ్ణని తెలిసింది. అయినా, అదృష్టాన్ని నిలుపుకునే అర్హత, విలువ నాకు లేవు. జీవితాంతం ఓ మధుర స్వప్నంగా మాత్రం ఈరోజు గుర్తుంచుకుంటాను." అన్నాడు ఎటో చూస్తూ.

నిజంగా తనకీ రోజు మధుర స్మృతిగానే మిగులుతుంది జీవితంలో తనకోసం కన్నీరుకార్చే వ్యక్తులు ఎవ్వరూ లేరు. తనకోసం ఎన్నో ఆశలు పెంచుకొని చివరికి తన పిలుపుకూడా వినకుండానే అమ్మ వెళ్ళిపోయింది. సవతితల్లి చేతిలో, తండ్రి నిరాదరణ, నిర్లక్ష్యాల మధ్యలో పడి నలిగిపోయాడు. సవతితల్లి బ్రతుకున్నన్ని రోజులు ప్రతిక్షణం చావును కోరుకుంటూ బ్రతికాడు. ఆవిడ వెళ్ళిపోవడంతో చావును కోరుకునే అర్హత కోల్పోయాడు. బరువు బాధ్యతలు మీదపడ్డాయ్. తనకంటే ఐదేళ్ళ చిన్నదైన కామాక్షిని తనకు అప్పగించి కన్ను మూసింది సవతితల్లి. తండ్రి తాగుబోతుగా మారడంతో కామాక్షికి అన్నీ తానే అయి పెంచాడు.

కాని ... తన దౌర్భాగ్యమేమిటో కాని, కామాక్షిని తోబుట్టువుకంటే ఎక్కువగా ప్రేమించి, అభిమానించినా ఏనాడూ అన్నయ్య కాలేకపోయాడు. ఒకే తల్లి కడుపున పుట్టకపోయినా, ఒకే తండ్రికి పుట్టిన తమమధ్య ఆప్యాయత, అనురాగాలకు చోటులేకపోయింది. అయినా తాను కామాక్షిని చిన్నచూపు చూడలేదు. పెంచి పెద్దచేసి పెళ్ళి చేసాడు. ఆప్యాయత, అనురాగం, అభిమానానికి మొహం వాచిపోయిన తను, "చెల్లీ" అంటూ వెడితే, కామాక్షి నిరాదరణ తనను తరిమేసింది. ఒంటరిగా మిగిలాడు.

తానేం తప్పుచేసాడో తనకు తెలీదు. తాను చేసిన ఏ పాపానికి శిక్షగా ఈ ఒంటరితనం మిగిలిందో అర్థంకాక, తనకోసం ఎవరైనా వున్నారా అన్న అన్వేషణలోనే పాతికేళ్ళు దాటుతున్నా, యింకా తను ఒంటరిగానే మిగిలిపోయాడు.

ఈ పూలొచ్చాక భానుతోపాటు, అన్నపూర్ణ



కూడా తన ఆలోచనలలో చోటు చేసుకుంది. రావుగారి ప్రతి చర్యలో అన్నపూర్ణ — పాలేర్ల గుండెల్లో పల్లని తల్లిగా అన్నపూర్ణ — తల్లి లేని రావు పిల్లలకు అమ్మను మరిపిస్తూ అభిమానాన్ని పంచే అమృతమూర్తిగా అన్నపూర్ణ — ఆ యింటి వెలుగు రేఖగా అన్నపూర్ణ — తనకోసం... తన ఒక్కడి కోసం, కాస్త అభిమానాన్ని పంచలేదూ? తన పల్లని గుండెల్లో కాస్తంత చోటు ఇవ్వలేదూ?

ఆ రాత్రి అన్నపూర్ణకు త్వరగా నిద్ర రాలేదు. ఆలోచనలన్నీ పురుషోత్తం చుట్టూ తిరుగసాగాయ్.

ఇరవై ఏళ్ళు దాటుతున్న అన్నపూర్ణ హృదయంలో అంతవరకు ఎవ్వరు లేకపోవడం ఆశ్చర్యమే. కాని... పసితనం నుండి, బరువు బాధ్యతలు ఆమెకు

పెద్దరికాన్ని అంటగట్టడంతో, తన గురించి ఆలోచించే అవకాశం కలగలేదు. దానికి కారణం ముఖ్యంగా రావు. అన్నయ్యగా ఆమె రావును ఎంత గౌరవిస్తుందో, చెల్లిగా రావు ఆమె నంతగా గౌరవిస్తాడు. అతని మొండితనం చాలాసార్లు ఆమె ముందు తల వాల్చేది. అయినా ప్రపంచంలో మరే దానిమీద, చివరికి తన నలుగురు కూతుళ్ళ మీద చూపలేని అనురాగాన్ని అన్నపూర్ణ మీద పెంచుకున్న రావు నీడలో అన్నపూర్ణకు తన గురించి ఆలోచించే అవసరం కలగలేదు.

అయితే అన్నపూర్ణ గురించి రావు ఆలోచించడం లేదని చెప్పలేం. ఊళ్ళో ఎవరింట్లోనన్నా సన్నాయి మోగితే, ఎవరింటికైనా పచ్చ తోరణం కన్పిస్తే అతనికి అన్నపూర్ణ పెళ్లి విషయం గుర్తు కొచ్చేది.

తండ్రి పోతూ, అన్నపూర్ణకు మూడెకరాల భూమి, పసుపుకుంకాల క్రిందికి తల్లి నగలు, పురుషోత్తమరావు వుంటున్న యిల్లు యిచ్చి వెళ్లిపోయాడు. రావుకు అంతకంటే నాలుగింత లెక్కువ భూమి, లంకంత కొంపా వున్నాయ్.

ఏనాడు రావుకు అన్నపూర్ణను ఒకరింటికి పంపాలన్న ధ్యాస రాలేదు. అన్నపూర్ణకు పెళ్లిచేస్తే వచ్చేవాడు యిల్లరికం రావల్సిందే తప్ప అన్నపూర్ణ అత్తవారింటికి వెళ్లదు. అనే దృఢనిశ్చయానికి వచ్చిన రావు ఆలోచనలు ఏనాడు అన్నపూర్ణ ఆస్థి ఆశించికాదు. కేవలం చెల్లిమీద తనకుండే అనురాగం — తల్లిలేని తన నలుగురి పిల్లల బాధ్యత, ఆ యింటి వ్యవహారాలు ఒక్క అన్నపూర్ణ తప్ప మరెవ్వరు వహించలేరనే నమ్మకం.

నలుగురు ఆడపిల్లలున్న రావు సత్య గురించి కూడా అంతగా ఆలోచించలేదేనాడు. నిజానికి ఆయన దృష్టిలో అన్నపూర్ణ ఆయన పెద్దకూతురు. అందుకే అన్నపూర్ణకు పెళ్లయితే వచ్చేవాడు, పిల్లలకు గార్డియన్‌గా నిలిస్తే తనకిక ఏ బాధ, బెంగా వుండవు. కాని, ఏనాడు అతను ఒక అభిప్రాయాన్ని అన్నపూర్ణతో చెప్పలేదు. అలాగని ఆమె పెళ్లి విషయం విస్మరించాడనికాదు. అన్నపూర్ణకు చెప్పాల్సిన అవసరం ఏమిటి ? తానుండగా అన్నపూర్ణ ఏం చెబుతుంది ? అన్న నమ్మకమే కారణం.

అన్నపూర్ణకు తెలీకుండా, కరణంతో ఊరు వెళ్లినప్పుడల్లా, వంశం, కులం, సాంప్రదాయం గల కుటుంబంలోని - కుర్రాళ్లకోసం, వాకబు చేస్తూనే వున్నాడు. పైగా కావలసిన కుర్రాడు ఇల్లరికానికి రావాలి. ఇదీ రావు ఆలోచన. అయితే ఈ ఆలోచన ఏనాడు రావు, కరణం ముందు వెలిబుచ్చలేదు.

''అదేమిటండీ రావుగారూ ! నలుగురాడపిల్లలుండగా, ఏ అల్లుణ్ణి ఇల్లరికం తెచ్చుకోక, బావమరిది నెందుకు ?'' అని అడిగి తాను చెప్పే మాటలు నమ్మక, ఆస్తికోసం అని అనుకుంటాడనే అతని బాధ.

''నాకు అన్నపూర్ణ ఆస్తిమీద ఆశలేదు. నా కూతుళ్లను, నా ఆస్థితోపాటు, అన్నపూర్ణకు అప్పగించేస్తాను. నాకంటే బాగా, నా పిల్లల

అన్నపూర్ణ

బాధ్యత అన్నపూర్ణ వహిస్తుంది. నాకంటే ఎక్కువ శ్రద్ధాసక్తులతో వాళ్లను పెంచి, వాళ్ల భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. నేను స్వార్థపరుణ్ణే కావొచ్చు. కాని దానివల్ల అన్నపూర్ణకు మాత్రం ఎలాంటి నష్టంకాని, అన్యాయంకాని జరగదు !'' అనే రావు మాటల్లోని యదార్థాన్ని ఎవ్వరూ అర్థం చేసుకోరు.

ఈ మధ్యనే రావు, రామాపురంలో అన్నపూర్ణ కోసం ఓ సంబంధం చూసాడు. మేనమామ పెంపకంలో పెరిగిన పాతికేళ్ళు పైబడ్డ ''సుందర్రామయ్య'' రావు దృష్టిలో అతి ఉత్తముడిగా నిలిచిపోయాడు. ఇల్లరికానికి మేనమామ సుముఖంగా వున్నాడన్పించింది. కుర్రాడు బుద్ధిమంతుడు. పొలం పనుల్లో చురుకైనవాడు. రాసి చదవగల పరిజ్ఞానం వుంది. కులం, సాంప్రదాయం, వంశం, పరువు ప్రతిష్టా ఇలాంటి విషయాల్లో రావుకు అన్ని విషయాల్లో ఆ సంబంధం నచ్చింది. అన్నపూర్ణతో ఈ విషయం చెప్పాలను కోవాలనుకుంటున్న తరుణంలో పురుషోత్తమరావును ఆవు కుమ్మేయడంలో ఆ హైరానలో ఆ మాట మరిచిపోయాడు రావు.

9

ఆ రాత్రి చాలా ఆలస్యంగా యిల్లు చేరిన రావు, మర్నాడు ఉదయం లేస్తూనే హడావుడిగా ఎక్కడికో బయలుదేరాడు.

''ఎక్కడికి అన్నయ్యా ?'' అంది అన్నపూర్ణ.

''రామాపురం వరకు వెళ్ళి వస్తానమ్మా !'' అన్నాడు ఆప్యాయతగా చెల్లెలివంక చూస్తూ. కరణంగారితో వెడుతున్నాడేమో ననుకుంది అన్నపూర్ణ.

''మా అమ్మాయి పెళ్లి ఈ ఏడు చేయాలనుకుంటున్నా'' అన్న కరణం మాటలు రావును అన్నపూర్ణ విషయంలో హెచ్చరించాయి. సత్య కంటే ఏడాది పెద్దదైన కరణం కూతురుకు పెళ్లి జరిగితే అన్నపూర్ణకు అంతకంటే ముందే జరగాలి అని ఆలోచించిన రావుకు ''సుందర్రామయ్య'' గుర్తుకు రావడంతో ఉదయం లేస్తూనే ప్రయాణ మయ్యాడు.

''సాయంత్రానికల్లా వచ్చేస్తాను పూర్ణా !'' అంటూ రావు వెళ్ళిపోయాడు.

రాత్రంతా పురుషోత్తమరావు గురించిన ఆలోచనలతో సతమతమై పోయిన అన్నపూర్ణ ఆలోచనలు ఒక దారికి రాలేదు. స్పష్టంగా కాకపోయినా పురుషోత్తమరావు మనసు అర్థం చేసుకున్న అన్నపూర్ణ ఎటూ నిర్ణయించుకోలేక పోయింది.

''అత్తయ్యా ! శ్యామల వచ్చిందిట. పూజారి గారు చెప్పారు.'' అంది భాను మధ్యాహ్నం భోజనానికి వచ్చినపుడు. అన్నపూర్ణ మాట్లాడలేదు.

భాను వెళ్ళిపోయాకా, ''సాయంత్రం అన్నయ్య వచ్చేస్తాడు'' అన్న విషయం గుర్తుకు వచ్చి. శ్యామల యింటికి బయలుదేరింది అన్నపూర్ణ. అత్తయ్యతో వెళ్ళి వాళ్ళ మొహాలు చూస్తూ వాళ్ళ మాటలు వింటూ కూర్చోవాలి అంటూ హాయిగా నిద్రపోయింది సత్య.

శ్యామల యింట్లో కాసేపు కూర్చుని, ఆమె చెప్పే కబుర్లు వింటూ, అన్యమనస్కంగా కూర్చుంది అన్నపూర్ణ !

''ఏమిటే పూర్ణా ! అలా వున్నావ్ !'' అన్న శ్యామల మాటలకు ''ఏంలేదు'' అంది.

''నీ పెళ్ళెప్పుడు ? యింకా ఎప్పుడు చేస్తాడట మీ అన్నయ్య ?'' అంది శ్యామల. జవాబుగా చిన్నగా నవ్వేసింది అన్నపూర్ణ,శ్యామల మెళ్ళో మెరుస్తున్న పసుపు తాడు వంక చూస్తూ.

''నే వెడతాను శ్యామా !'' అంటూ బయలుదేరిన అన్నపూర్ణ కాళ్ళు వెనక్కి లాగుతున్నా, మనసు పాత యింటి వైపు పరుగు తీసింది.

''సాయంత్రం అన్నయ్య వచ్చేస్తాడు. ఆలోగా... మాస్టారును...''

కాని తను మాస్టారును ఎందుకు చూడాలనుకుంటోంది ? కేవలం అతను అర్థించాడనా ? లేక జాలివల్లా ? లేక... మాస్టారు మాత్రం తనను మళ్ళీ ఎందుకు రమ్మనాలి ? అంతలోనే ఆ నిరాశ ఏమిటి ? ఎందుకు ? అతని మాటలు, ఆ చిరునవ్వు పదే పదే తనకు ఎందుకు గుర్తు కొస్తున్నాయి ? ఈ విషయం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుంది? అన్నయ్య ఏమంటాడూ? ఒక్క రాత్రికే తనలో ఈ మార్పేమిటి ?

సమాధానం దొరకని ప్రశ్నలతో సతమతమై పోయింది అన్నపూర్ణ. ఆ ప్రశ్నలకు మూలం ఏమిటో, ప్రశ్నకు సమాధానం దొరకకున్నా, మాస్టారును చూడ్డానికి వెడుతున్న, తనను, అలా వెళ్ళమని ప్రోత్సాహించే మనసు వెనుకే ఆ పలుచని, తెలియని వొత్తిడి ఏమిటి? మాటి మాటికి మాస్టారు మొహం ఎందుకు గుర్తు కొస్తుంది ? తన కళ్ళలో తనకు తెలీకుండానే నీళ్ళు నింపగలిగే ఆశక్తి ఏమిటి ?

''మాస్టారూ ఒంటరివాడట పూర్ణా ! ఆవు కుమ్మేస్తే మంచంలో పడ్డాడా! యింటికి కబురు చేయించండి అంటే, వెర్రిగా నవ్వాడు. ఒంటరిగా వచ్చాడనుకున్నాను కాని... అసలతను ఒంటరి వాడే నట—'' అనే రావు మాటలు.



స్పృహ తెప్పించిన నాగుపాము!

చంద్రకళ నలిపే వ్రతం సఫలమైంది. గుణవంతుడు, ధనవంతుడు అయిన రామకృష్ణ చంద్రకళను తన సతిగా స్వీకరించడానికి సమ్మతించాడు. ఇరువురికి వైభవంగా పెండ్లి జరిగింది. అది వారిద్దరికి తొలి రేయి. ఆలు, మగలు ఇద్దరూ, ఆనంద డోలికల్లో తేలిపోయే తొలి రేయి. కానీ వున్నట్టుండి చంద్రకళ స్పృహ తప్పింది. రామకృష్ణ కృంగిపోయాడు. ఆవేదనతో ఆదమరచి నిద్రపోయాడు. ఇంతలో నాగుపాము ఒకటి చంద్రకళ పొత్తికడుపుపై కూర్చొని, చెవిలో ఏదో వూది, తన కోరలతో ఆమె పెదవులను తాకింది. అంతే! అంతవరకు తెలివి తప్పిన చంద్రకళ మేల్కొని, చేతులెత్తి నమస్కరించింది నాగుపాముకు. నిరాశతో నిద్రపోతున్న భర్తను లేపి, శోభనపు రాత్రిని శుభప్రదం చేయగల్గింది.

నాగుపామును దైవం అని తలచి దరిచేరి పూజిస్తుంది భార్య చంద్రకళ. విష జంతువు అని విరోధ భావంతో చూస్తూ, నాగుపాము దరిచేరితే చాలు తుపాకి గురి పెడ్తానంటాడు భర్త రామకృష్ణ. వీరిద్దరికి సామరస్యాన్ని, సన్నిహితత్వాన్ని కుదిర్చింది నాగుపాము.

అడుగడుగునా నాగుపాము మహాత్మ్యం కనపడే ఈ చిత్రం పేరు ''నోము''. ఈ వర్ణ చిత్రాన్ని ఎస్. కె. యస్. బి. వారు నిర్మిస్తున్నారు. జయసుధ, కె. వి. చలం, శరత్‌బాబు, శశిబాబు, వై. వి. రాజు ముఖ్య నటులైన ఈ చిత్రానికి పట్టు (పుట్టినిల్లు—మెట్టినిల్లు ఫేం) దర్శకత్వాన్ని, సత్యం సంగీతాన్ని, మారుతీరావు ఛాయను సమకూరుస్తున్నారు.

రాధ బాధకు కారణం!

డాక్టర్ రమేష్ జర్మనీ నుంచి తిరిగి వచ్చిన సందర్భంగా ఓ గొప్ప విందు ఏర్పాటు చేయబడింది. ఆహూతులందరూ ఆనందంగా, ఆహ్లాదంగా వున్నారు. ఇంతలో ముద్దు పలుకుల ఓ చిన్న బాబు మ్యూజికల్ ఛేర్స్ ఆట ఆడాలని, గెలిచినవారు ఓ పాట పాడాలని రాధతో అంటాడు. చివరకు నెగ్గుతాడు. తండ్రి పాడే పాట, తనకు నేర్పిన పాట పాడబోతాడు. ''నీవు లేని నేను లేను'' అంటూ మొదలెట్టగానే వద్దని వారిస్తాడు తండ్రి. కానీ కన్‌టిన్యూ చేయమని డాక్టర్ రమేష్ సమర్థించడంతో బాబు తన వేదన, అమ్మ కోసం తన ఆవేదనను వెల్లడిస్తాడు. ముగింపు తెలియక తికమకపడ్డ తనయుని, మిగతా తను (గోపీ) పాడి పూరిస్తాడు.

''కొండల్లే నేనున్నాను గుండె పగలక,
మంచల్లే నువ్వెళ్లావు మనసు తెలియక,
ఎన్ని జన్మలో అనుకున్నాము ఈ కలయిక
నిన్నా నేడే లేకపోతే రేపు లేదిక.'' అంటూ

మరుగైపోయిన తన భార్య నుద్దేశించి పాడతాడు గోపీ. కట్ అన్నారు దర్శకుడు రాజేంద్రప్రసాద్. ఈ హృద్యమైన సన్నివేశం జగపతి పిక్చర్స్ వారి ''మంచి మనుషులు'' వర్ణ చిత్రంలో అగుపిస్తుంది. డాక్టర్ రమేష్‌గా జగ్గయ్య, గోపీగా శోభన్‌బాబు, రాధగా మంజుల నటించారు. ఈ చిత్రానికి వెంకటరత్నం, మహదేవన్, సంజీవి, కృష్ణారావు లాంటి మేధావులు ముఖ్య శాఖలను నిర్వహిస్తున్నారు.

నటరత్న ఇచ్చే తీర్పు!

జోతి ఇంటర్నేషనల్ నిర్మించిన సజీవ చిత్రం ''తీర్పు'' దర్శకుడు విశ్వేశ్వరరావుగారి నేర్పును నిరూపిస్తుంది. నిత్య జీవితంలో కనిపించే మనుష్యుల మనస్తత్వాలను తీసుకుని జీవితపు చేదు నిజాలను చిత్రించిన నీతివంతమైన చిత్రమే ''తీర్పు''. ఇందులో ప్రధాన పాత్రలను పోషించిన వాళ్లలో చాలా మంది కొత్తవాళ్లు వున్నా, పాత్రకు సరితూగారు అన్న భావాన్ని కలిగించారు. మరికొన్ని ముఖ్య పాత్రలను సావిత్రి, ప్రభాకరరెడ్డి, ధూళిపాళ ధరించారు.

ఇంతవరకు ఎన్నో రకాల పాత్రలను సమర్థవంతంగా పోషించిన ప్రభాకరరెడ్డికి ''తీర్పు'' చిత్రంలోని పాత్ర ఆత్మ తృప్తిని యిచ్చిందట.

''తీర్పు'' నిచ్చే న్యాయాధీశుడుగా, 'నటరత్న' నటించడానికి సమ్మతించడం యీ చిత్రానికి ప్రత్యేక ఆభరణం అనే చెప్పాలి.

చక్రవర్తి యిచ్చే నేపథ్య సంగీతం యీ చిత్రానికి ఎంతేని తోడ్పాటు నిస్తుంది. ప్రయోజనం కోసం తీయబడిన యీ చిత్రం విత్తాన్ని, విలువను ఆర్జించి పెడుతుంది. విశ్వేశ్వరరావుకు విజయం చేకూరుగాక!

పాటల కర్త్యధికాదరణ

పాటల రికార్డులు సేల్ కావాలంటే, ఆ పాటల స్వరాల్లో మాధుర్యం వుండాలి. ఆ స్వరాల కనుగుణంగా పాడిన తియ్యటి కంఠం వుండాలి. అప్పుడే పాటలు జనాన్ని ఆకర్షిస్తాయి. పాటల పాత్ర చిత్రంలో ఇరువది అయిదు శాతం వరకు పని చేస్తుంది. అందుకే కొంతమంది నిర్మాతలు పాటలకు కాస్త ఎక్కువ ప్రాముఖ్యత నివ్వడం పరమావధిగా పెట్టుకుంటారు.


నందినీ ఫిలింస్ ఇంతవరకు తీసిన రెండు చిత్రాలు విజయాన్ని రుచి చూచివున్నాయి. ఇకపోతే వారి మూడవ చిత్రం ''పండంటి సంసారం'' గూడా ఆ లిస్టులో చేరిపోతుం దనడంలో సంశయం లేదు. అందుకు కారణాలు లేకపోలేదు. పద్మశ్రీ భానుమతి ఇంటిని చక్కదిద్దే ఇల్లాలుగా, ఎంతో ఓర్పు, నేర్పుతో కుటుంబంలో మార్పులను తీసుకురావడం, తను పాడిన ప్రతి పాటను ప్రేక్షకులు ప్రశంసించేట్టు తన గళ మాధుర్యాన్ని ప్రదర్శించడం చెప్పుకోదగ్గ విశేషాలు పై చిత్రంలో.

భానుమతి పాడిన పాటలు విడుదలై, ప్రజల పెదవులపై నాట్యం చేస్తున్నాయి. ''పండంటి సంసారం'' చిత్రం రిలీజు కాకముందే పాటల కంత ఆదరణ లభిస్తున్నదంటే, విడుదలైతే ఆ ఆదరణ మరింత పెరుగుతుం దనడంలో అతిశయోక్తి లేదు. గుమ్మడి, సత్యనారాయణ, రాజబాబు, రామలింగయ్య, శ్రీధర్, రావు గోపాలరావు, భారతి, రమాప్రభ, ముక్కామల, ఛాయాదేవి, పొట్టి ప్రసాద్, బాలకృష్ణ ప్రధాన పాత్రధారులైన ఈ చిత్రానికి పి. లలిత కథను వ్రాయ, అప్పలాచార్య మాటలను కూర్చ, మహదేవన్ సంగీతం సమకూర్చ, సుఖదేవ్ ఛాయను నిర్వహింప పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. కె. సుబ్బిరెడ్డి సమర్పించే పై చిత్రానికి జె. ఏ. రామసుబ్బయ్య, జి. ఈశ్వరమ్మ నిర్మాతలు.

వార్తల్లో కృష్ణకుమారి

అనాటి మేటి నాయిక కృష్ణకుమారి ఈనాటికీ డిమాండు వున్న నటిగా వున్నదంటే ఆశ్చర్యంగా వున్నదా?

అప్పట్లో ఆమె నాగేశ్వరరావు, రామారావు గార్లకు యిష్టమైన హీరోయిన్‌గా వుండి, ఎన్నో మంచి చిత్రాలలో వుత్తమ నటనను ప్రదర్శించి



''భారతి''లో ఒక దృశ్యం

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

ఆర్. ఆర్. టి. హౌరా

ఓల్డు యీజ్ గోల్డు అంటారే. అదే తెలుగులో పాత రోత అంటారేం?

★ అదే మనకీ పాశ్చాత్యులకీ వున్న తేడా! వాళ్లు పాతలోని అనుభవానికి విలువ యిచ్చి కొత్తకి అన్వయించుకుంటారు. మనం — రోత అని తోసి కొత్త తప్పులు చేస్తూ — అంతా కొత్త కోసం వెర్రి తలలు వేస్తాం. అది వారికీ — మనకీ విలువల్లో ఉన్న తేడా అను చెప్పక చెప్తుంది.

కె. పి. ఆర్. కలకత్తా

మీకు వంట వచ్చా?

★ వచ్చు. మొన్నో పెద్దమనిషి భోజనం బాగానే వుంది గాని పెద్ద మనిషిని పిలవతగ్గదిగా లేదు. అన్నాడు! (కొంచెం అన్నం జావైతే అంతేనా?!)

ఎస్. వి. ఆర్. ఎస్. విశాఖపట్నం

అప్పుడప్పుడు అభిప్రాయాలు మార్చుకోకపోతే — మానవ జీవితం వ్యర్థం. కాకపోతే ఏమిటి? మీ జవాబుల్లో అతిశయం, అహంకారం, మాత్రమే చూడకల్గిన నేను ఇప్పుడు వాటి అసలురూపం గ్రహించకల్గడం నాకే ఆశ్చర్యంగా వుంది. స్త్రీలను సమర్థిస్తూ పురుషులను దుయ్యబట్టే భానుమతి, రంగనాయకమ్మగార్లకి, నిష్పాక్షికం అయిన మీకూ చాలా దూరం.

★ నిజంగానే చాలాదూరం రమణ మూర్తిగార్హూ; తమ నటనాచాతుర్యంతో, సాహితీ ప్రతిభతో నింగినీ నేలనూ ఆక్రమించుకున్న — ఇద్దరు పెద్దలు—భానుమతిగారు. రంగనాయకమ్మగారు. నేను బొత్తిగా — నేల విడవని కలుపుమొక్కను. పీకేసినా ఫరవాలేదు. పోనీ ఎప్పుడేనా ఔషధంగా పనికొస్తుందేమోనని ఉంచినా ఫరవాలేదు! ఏమంటారు??

వై. వి. కె. తిరుపతి.

పొరుగువాళ్లతో పడక ఇప్పటికి పదిళ్లైనా మారివుంటాం. ఏదేనా మార్గం చెప్పండి ప్లీజ్?

★ పక్కింటివాళ్లని ఓర్చుకోడానికి ఒక్కటే దారి— అక్కడ మనం వున్నాం అనుకోడమే!!

ఎస్. ఎల్. వి. కె. సికింద్రాబాదు

రామలక్ష్మి అక్కయ్యా, మాకు పత్రిక అంటే ఎందు కిష్టం?

★ అమ్మ దొంగా. నా చేత చెప్పించాలని చూస్తున్నావా? శ్రీనివాస్ సినిమా కబుర్ల కోసం యిష్టం!

జి. ఎస్. కె. విజయవాడ

అక్కయ్యా నేను స్త్రీ సంఘంలో బ్రతకలేదు అని నా స్నేహితురాలు స్త్రీసంఘంలో బ్రతక్కలదని వాదించుకుంటున్నాము మరి మీ అభిప్రాయం?

★ ముందు మీ ఇద్దరూ ఎక్కడ బ్రతుకుతున్నట్లు — అని, ప్రశ్నించుకో లేకపోయారా నిర్మలా?! ఇద్దరమ్మాయిలు కలుసుకుంటే — యింకా — సినిమాల గురించి, చీరలు నగల గురించి, అబ్బాయిల గురించి, కొత్త సీరియల్ గురించి, సాటి అమ్మాయిల గురించి చర్చించుకుంటా రనుకుంటున్నాను... మీరు మరీ యింత బాధ్యతగా తీరి కూర్చుని... ఏ బజాజ్‌లో నములుతూ స్త్రీ సంఘంలో బ్రతక్కలదా అని చర్చించుకుంటున్నారా?...వేస్ట్! ఏ స్ట్రీకింగ్ గురుంచో చర్చిస్తున్నారంటే — కాస్త రసవత్తరంగానేనా వుంటుంది!

ఎస్. వి. ఆర్. నిడుబ్రోలు

బాల్యం ఆనందంగా వుంటుందని అంటారు. ఎందుకు?

★ బాధ్యతలు వుండవు కనుక!

జి. వి. ఏ. ప్రోద్దుటూరు

సంఘంలో మానవుడు ఎంతవరకు గౌరవింపబడరాడో చెప్తారా?

★ ఏ సంఘంలో? 'మానవ సంఘంలో' నైతే — గౌరవింపతగ్గ జీవితం సాగిస్తున్నాడు — గౌరవింపబడుతూనే వున్నాడే!!

బాలం వెలగలేరు

నీటిమీద రాతలు, నీటిమూటలు, నిప్పులమూటలు, గాలిలో మేడలు. ఎలావుంటాయి?

★ నీటిమీద రాతలు ప్రేమికుని ప్రమాణాలు. నీటిమూటలు — రాజకీయ నాయకుల ప్రామిస్‌లు. నిప్పుల మూటలు — ఆడదాని బాధ్యతలు. గాలిమేడలు — మానవమాత్రుని కోరికలు!

సి. హెచ్. కె. ఆర్. హైదరాబాదు

ప్రసవించిన తరువాత స్త్రీ దాంపత్య జీవితానికి ఏ కారణంగానైనా అనర్హురాలిగా వుంటుందా?

★ ఇలాంటి సిల్లీ అనుమానాలు— డాక్టరుగారిని అడిగి నివారించుకోవాలి. అంతేగాని మనస్సులో పెట్టుకుని జీవితాలు దుర్భరం చేసుకోకూడదు.

సినిమా

ప్రేక్షకుల అభిమాన ధనాన్ని ఆర్జించింది.

విధి ఎవర్ని వదిలింది? ఒక్కరోజులో తీసుకున్న అత్యవసర నిర్ణయం ఆమె సినిమా జీవితంలో పెద్ద మార్పును తెచ్చింది.

ఇప్పుడు అదే కృష్ణకుమారి హీరోయిన్‌తో అనుపించే ముఖ్య పాత్రలను పోషిస్తున్నది. త్వరలో క్యారెక్టర్ నటిగా ప్రజల ప్రత్యేక గౌరవాన్ని అందుకోబోతున్నది.

ప్రస్తుతం చక్రనాకం, నవత చిత్ర, విజయకృష్ణ కంబైన్స్, సత్యా ఎంటర్‌ప్రైసెస్, వనజా మూవీస్ వారి చిత్రాలలో అత్యంత ప్రధానమైన భూమికలను ధరిస్తున్నది. ఇవిగాక మరో అయిదు కొత్త చిత్రాలు ఆరంభం కాబోతున్నాయి.

నిర్మాతలకు ఆనాడు, ఈనాడు, ఏనాడు కృష్ణకుమారి ఆప్తురాలే — ఆత్మీయురాలే. కరెక్టు టైముకు రావడం, తన పని వరకు చూసుకు వెళ్లడం కృష్ణకు పుట్టుకతో అబ్బిన సుగుణాలు. అయ్ విష్ కృష్ణ ఆల్ ది బెస్ట్!

ఇక లేదు అమెరికా!

గ్లామర్ క్వీన్‌గా వినుతి కెక్కిన జయలలిత సినిమా రంగానికి స్వస్తి చెప్పి, అమెరికా దేశాన్ని వచ్చే ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పర్యటించబోతున్నట్టు వచ్చిన వార్తలు నిజమయ్యే తరుణం యిప్పట్లో లేదన్న నిజం గత వారం వెల్లడి అయింది.

ఆమె యిప్పుడు నటిస్తున్న చిత్రాల షూటింగులు పూర్తయినాయి. ఇప్పుడు ఆమెకు మూడు చిత్రాలు వచ్చాయి. ఒక తెలుగు చిత్రం, ఒక తమిళ చిత్రం గాక ఒక హిందీ చిత్రం కూడా ఆమెకు వచ్చింది. త్వరలో ఒక ఇంగ్లీషులో తయారయ్యే చిత్రంలో నాయిక పాత్రను పోషించబోతున్నది. అసలు యీమె సినిమా రంగ ప్రవేశమే ఇంగ్లీషు చిత్రం ''ఎపిజల్''తో ఆరంభమైంది.

మళ్లీ చిత్రాలలో పని చెయ్యడానికి అంగీకారం

''అమ్మ మనసు''లో సత్యనారాయణ, జయంతి



తెలిపినందువల్ల, యిక లేదు అమెరికా అని చెప్పాల్సిందే.

అయినా, డిమాండు వున్న తారగా వుండే జయలలిత యిప్పట్లో నిష్క్రమించడం శ్రేయస్కరం కాదేమో! తమిళ దేశంలో కె. ఆర్. విజయ, జయలలితలకు విపరీతమైన జనాకర్షణ వున్నది.

చెప్పినట్టు చేశాడు!

కొత్తవాళ్లతో చిత్రం నిర్మిస్తాను అని నాచేత వ్రాయించాడు, 'మీనా' నిర్మాత పి. వి. రమణయ్య. మొన్న ఆయన్ను కలిశాను. ఆఫీసు నిండుగా కనిపించింది. నాకు తెలియని పదిమందిని నాకు పరిచయం చేశాడు. వాళ్లందరూ కిరణ్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న రంగుల చిత్రంలో నటించమన్న నటీ నటులు అని తెలుసుకొన్నాను.

కిరణ్ ప్రొడక్షన్స్‌కి వై. కిష్టఫర్, పి. హనుమంతరావు అధినేతలు. వీళ్లకు సత్యానంద్ కథ + మాటలను వ్రాసియిచ్చాడు. పి. చంద్రశేఖరరెడ్డి సినిమా అనువాదాన్ని + దర్శకత్వాన్ని చేపట్టాడు. సంగీతాన్ని మహదేవన్, ఛాయను లక్ష్మణగోరే స్వీకరించారు.

జులైలో అన్ని పాటలను రికార్డు చేయించడం, ఆగష్టు నుండి అక్టోబరు వరకు షూటింగును పూర్తిచెయ్యడం తన ధ్యేయం అన్నాడు పి. వి. రమణయ్య.

—శ్రీనివాస

చక్కని ఆకారం, సంపూర్ణమైన వక్షస్థలం పెంచుకోండి!
పెరుగుదల 8 సెం.మీ లేక అంతకు మించిగాని!
ఫెమినిక్ పద్ధతి గ్యారంటీగా మీకు ఫలితాన్ని చూపిస్తుంది
వారాలలో మీరు చూడగలరు, కొలుచుకొనగలరు!

20 మంది అందాల మహిళలు ప్రపంచమంతటి నుంచీ ఫెమినిక్ ద్వారా వారు సాధించిన మహత్తర ఫలితాలు చూడండి!


మరియా పుస్సీ ఇటలీ
పూర్వం 82.5/ఇప్పుడు 90 సెం.మీ.


జాక్విలిన్ డెన్యూవె ఫ్రాన్స్
పూర్వం 82.5/ఇప్పుడు 92.5 సెం.మీ.


అనిత కపూర్ ఇండియా
పూర్వం 80/ఇప్పుడు 88.5 సెం.మీ.


కార్డేలియా పపడిలాస్ గ్రీస్
పూర్వం 84/ఇప్పుడు 92.5 సెం.మీ.


ఫిరోజ్ కూపర్ ఇండియా
పూర్వం 82/ఇప్పుడు 90 సెం.మీ.


మహాదేవి శర్మ ఇండియా
పూర్వం 80/ఇప్పుడు 89 సెం.మీ.


బెలిండా మార్టిన్స్ ఇండియా
పూర్వం 81/ఇప్పుడు 90 సెం.మీ.



ఇసబెల్లా కార్లాస్ స్పెయిన్
పూర్వం 80/ఇప్పుడు 90 సెం.మీ.


మార్గరెట్ జాన్సన్ ఇంగ్లాండు
పూర్వం 80/ఇప్పుడు 89.5 సెం.మీ.


మేరి డిసౌజ ఇండియా
పూర్వం 80/ఇప్పుడు 90 సెం.మీ.


మార్గరెట్ మరోనే యు.ఎస్.ఎ.
పూర్వం 82/ఇప్పుడు 92 సెం.మీ.


షీలాకుమార్ ఇండియా
పూర్వం 82/ఇప్పుడు 90 సెం.మీ.


జనెషర్పె యు.ఎస్.ఎ.
పూర్వం 82.5/ఇప్పుడు 92.5 సెం.మీ.


హెల్గా హోవర్ నార్వే
పూర్వం 80/ఇప్పుడు 90 సెం.మీ.


మెహార్ హుస్సేన్ ఇండియా
పూర్వం 84/ఇప్పుడు 92 సెం.మీ.


కరెన్ గ్రహమ్ యూరోప్
పూర్వం 82/ఇప్పుడు 92 సెం.మీ.



సిర్లీ మేసన్ యు.ఎస్.ఎ.
పూర్వం 81/ఇప్పుడు 90 సెం.మీ.


అన్‌స్టోల్ట్ ఇంగ్లాండ్
పూర్వం 84/ఇప్పుడు 90 సెం.మీ.

ఈ ఫెమినిక్ పద్ధతి మీ వక్షస్థలాన్ని 8 సెం.మీ. లేక అంతకు మించి ఎక్కువ వృద్ధిచేస్తుంది. ఇది మాత్రం గ్యారంటీ. కారణం ఇది అంత పని చేయగల్గుతుంది. మీరు ఆ భేదాన్ని చూడ గల్గుతారు కూడ.

ఫెమినిక్ పద్ధతి అనగానేమి!

ఫెమినిక్ మీ వక్షస్థలాన్ని పెంచుటకు గల ఒక అత్యద్భుత ఫ్రెంచ్ విధానము. ఇది క్రీమ్ మాత్రంకాదు. మరియు కృత్రిమమైన ఉత్తేజము కాదు. ఫెమినిక్ ఒక వ్యాయామము చేయు సాధనము. ఐసోమెట్రిక్ విధానముల ద్వారా మీ యొక్క వక్షస్థలం సంకుచితంగా నుంచుటయే కాకుండ, వక్షస్థలాన్ని పెంపొందింపచేసి, శక్తివంతంగా వుంచుతుంది.


కిట్టీసెంట్ క్లెయర్ యు.ఎస్.ఎ.
పూర్వం 80/ఇప్పుడు 92 సెం.మీ.


హైడి హోప్నర్ యూరోప్
పూర్వం 82/ఇప్పుడు 92 సెం.మీ.

గ్యారంటీ: రెండు వారాల వరకు ఫెమినిక్ కోర్స్ చేసిన తదుపరి మీ వక్షస్థలములో వికాసము, కొలత పెరుగుట గమనించని ఎడల మీరు 'డెవలపర్' మరియు కోర్సును తగు జాగ్రత్తలో తిరిగి పంపండి. తపాలా ఖర్చులు మరియు ప్యాకింగ్ ఖర్చులు మినహాయించి మీ మొత్తము సొమ్మను పంపించి వేయుదుము.

అవును, నాకు సౌందర్య రూపు కావలెను!

CONFIDENTIAL

MONEY BACK GUARANTEE

If not delighted with the results in 2 weeks, simply return the course for a full refund (less postage and packing)

MADAME ROCHON 612, CHURCHGATE CHAMBERS, NEW MARINE LINES, BOMBAY-400 020.

Please rush me the Feminique Isometric Figure Developer for Rs. 55/- (inclusive of all taxes) under the 2-week guarantee period.

AND/OR

☑ Tick one ☐ Cheque
☐ VPP (Since I am ordering by VPP*, I guarantee to pay the postman Rs. 55/- plus Rs. 4/- VPP* charges) Sign........
☐ M.O.

'BEAUTIFUL': 3 ISSUES FREE

Please send me 1 year of 'Beautiful' magazine for Rs 22·50 ☐ OR 2 years for Rs. 40/- ☐. I will get 3 issues FREE. ☐ Cheque ☐ MO ☐ VPP

NAME ________________ Signature ________________

ADDRESS ________________________________

CITY __________ STATE __________ AGE ______

Cheques, Money Orders should be made in favour of ROSS MURARKA INC. (INDIA) PVT. LTD.

AS/26/7

కొత్త! బ్యూటిఫుల్ స్త్రీలకు గొప్ప మహనీయమైన వినోదము గలిగించు పత్రిక

Beautiful

విరహము • కోమలము • నైపుణ్యముగల ముచ్చట్లు • వేదన • వివేకము • జ్ఞానము

మరియు సౌందర్యము...... ......కారణము మీరే అది గనుక.

బ్యూటిఫుల్ సౌందర్యం ఏ పత్రిక ధైర్యంచేసి ప్రచురించని వాటిని ప్రచురించుతుంది!

RM/57 Tel

డాక్టర్ సలహాలు

—డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

౨. ఎస్. ఎన్. ఆర్. – ఖరగ్‌పూర్

గాస్ట్రిక్ అల్సర్ ఏ కారణాల వల్ల ౹ర్పడుతుంది ? దాని లక్షణా లేమిటి?

★ గాస్ట్రిక్ అల్సర్ – అనేది జీర్ణా ౹యపు గోడలలో ఏర్పడే పుండు. ౹క్కువగా కారం, మత్తు పదార్థ ౹ులు, వూరగాయలు, పొగ త్రాగటం, ౹ొగాకు నమలటం, క్రమం తప్పి ౹ోజనం చెయ్యటం, వెనువెంటనే వేడి, ౹ల్లని పదార్థములు భుజించటం – ౹ల్ల ఈ రోగం రావడానికి అవకాశం ౹క్కువ.

కడుపులో మంట, నెప్పి, ఛాతీ ౹ెప్పి, వాంతులు, అన్నం తిన్న 3 గం.ల ౹ల్లా ఈ నెప్పి రావటం, మలబద్ధకం, ౹రోగ్యం క్షీణించటం ఈ రోగము ౹ొక్క ముఖ్య లక్షణాలు.

౹స్. ఎస్. ఎం. ఎల్. – వుండి

ఈ మధ్య మా వారు షుగర్ ౹ంప్లయిన్‌ట్‌తో గేంగ్రీన్ వచ్చి ౹కాళ్ళు కుళ్ళి) కడుపుకు నీరు వచ్చి ౹నిపోయారు. ఈ రోగం వంశ పారం ౹ర్యంగా వచ్చేదా ? నాకు ముగ్గురు ౹ల్లలు. నాకుగాని పిల్లలకు గాని వచ్చే అవకాశము వున్నదా ?

★ మీ వారి వల్ల మీకు ఈ వ్యాధి రావటం జరుగదు. మీ వంశం వారి ద్వారా వస్తే రావచ్చును. మీ పిల్లలకు ఈ డయాబెటిస్ రావటానికి అవకాశము వున్నది. అయినా పుట్టిన పిల్లలందరికీ రావాలని నియమం లేదు. ఆహార విషయంలో పిల్లలకు తగిన జాగ్రత్తలు ఇప్పటినుండే తీసుకోవటం మంచిది. మితంగా తినటం, తగినంత వ్యాయామం చెయ్యటం ఎంతైనా అవసరం.

ఎన్. పి. ఆర్. విశాఖపట్నం

'హైడ్రోసీల్' ఆపరేషన్ చేయించుకొంటే మళ్లీ ఒరిజినల్ పరిస్థితికి వచ్చే అవకాశం వున్నదా ? ఇది పోవటానికి వేరే మార్గాలు వున్నాయా ?

★ ఆపరేషన్ చేయించుకొన్న తర్వాత నూటికి 80 వంతులు మామూలు పరిస్థితికి రావటం జరుగుతుంది. చాలా కొద్దిమందికి ఆలస్యం అవవచ్చును. నూటికి ఒకరికి యధా ప్రకారం వుండవచ్చును. నిపుణులచేత శస్త్రచికిత్స చేయించుకోవటమే మంచి మార్గము.

జి. ఎస్. ఆర్. విజయనగరం

నా చంకలో కొన్నిరోజులుగా దురదగా వుండేది. గోకినపుడు మంట పుట్టేది. రాను రాను కాయలాగా లేస్తున్నది. దీనికి నివారణ చెప్పండి.

★ ఇది ఒకవిధమైన 'క్యూటేనియస్ వార్ట్.' ఇది 'వైరస్'లు అనే సూక్ష్మక్రిములవల్ల వస్తుంది.

ఇది పోవటానికి, 'పోదోఫిల్లిన్' రెసిన్, ఎలక్ట్రిక్ కాటరైజేషన్ ఆచోట పెట్టడం, వైద్యుల సలహా ప్రకారం చెయ్యాలి.

వి. ఎన్. – పెనుగొండ

మా చెల్లెలి వయస్సు 7 సం లు 1 సం. గా విరేచనంలో నెత్తురు పడుతున్నది. ఎన్నో మాత్రలు వాడాము ఫలితం లేదు.

★ మల పరీక్ష చేయించకుండా మందులు వాడితే ప్రయోజనం వుండదు. మలంలో నెత్తురు రావటానికి ఎన్నో కారణాలు వున్నాయి. ఎక్కువగా 'అమీబియాసిస్' వల్ల ఏర్పడుతుంది. 'పైల్స్' ఏర్పడటం ఈ వయస్సులో అరుదు.

ఏదైనా, మల పరీక్ష చేయించి తగిన వైద్యం చేయించుకోవాలి.

కె. ఎ. చొడవరం

మా అబ్బాయి వయస్సు 11 సం.లు. 6 వ సం. నుండి కడుపు మీద తెల్ల మచ్చ వున్నది. గయ నుంచి మందు తెప్పించి లోనికి, పైపూతకు వాడినాము...

★ ఫలితం కనబడకపోతే ఆ మందు 'కహా గయా?'

వైద్యులచేత పరీక్ష చేయించి ఏ వ్యాధో నిర్ణయించకుండా పత్రికా ప్రకటనల ననుసరించి 'గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు'గా పాటిస్తే ఇలాగే అవుతుంది. నిపుణులైన చర్మ వైద్యులకు చూపించండి. ముఖ్యంగా ఆ మచ్చ పెరుగుతున్నదో లేదో గమనించాలి. పెరగకపోతే వైద్యం అనవసరం. బయటికి కనబడని ప్రదేశంలో వున్నదికాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం లేదు. ●

అన్నపూర్ణ

[23 వ పేజీ తరువాయి]

౹ోయిన అన్నపూర్ణ తలమీద చుబుకాన్ని ఆనించి, 'పూర్ణా ఎప్పుడూ నన్ను... దూరంగా... నాకు దూరంగా వెళ్ళవు కదూ... అపురూపమైన ఈ క్షణాలు శాశ్వతంగా మిగులుతాయి కదూ! విధి, మరదృష్టంగా నన్ను వెక్కిరించి హేళన చేయదు కదూ ! నీ చల్లని గుండెల్లో నాకు ఎప్పుడూ చోటు వుంటుంది కదూ ! నువ్వు... శాశ్వతంగా నాకు మిగిలిపోతావు కదూ !'' అమాయకంగా, ఆశగా అడుగుతున్న పురుషోత్తమరావు ప్రతి మాటకు జవాబుగా అతని గుండెల్లో ఇమిడిపోయింది అన్నపూర్ణ మౌనంగా.

* * *

"అన్నపూర్ణా !'' కర్కశంగా పిలిచాడు రావు. "ఇదే నీ ఆఖరి నిర్ణయమా ?''

"అవును అన్నయ్యా !'' నిశ్చలంగా అంది అన్నపూర్ణ. నిశ్చేష్టగా నిలబడిపోయాడు రావు. అన్నపూర్ణమీద పెంచుకున్న అతని ఆశాసౌధాలన్నీ ఒక్కసారిగా పేకమేడల్లా కూలిపోయాయి.

"కులహీనుడు, బికారి అయినా ఆ మాష్టరును చేసుకొని ఏం సుఖపడతావ్ ?''

"నన్ను పోషించే తాహతు వుందన్నయ్యా !''

"కాని...మన వంశం...నిప్పులాంటి వంశంలో పుట్టి ఆ కులంగానివాణ్ణి చేసుకుంటే పరువేం కావాలి ? నలుగురిలో తలెత్తుకు తిరుగుతారా ?''

"మంచితనాన్ని మించిన కులం మరోటి లేదన్నయ్యా ! నేనేం తప్పుపని చేయటంలేదు. తల ఎత్తుకోలేనంత నేరం నేను చేయడంలేదు.''

"అన్నపూర్ణా !'' గట్టిగా అరిచాడు రావు.

ఇల్లు అదరిపోయింది. నలుగురు పిల్లలు వణికిపోయారు. అన్నపూర్ణ బెదరలేదు. రావు, నయాన, భయానా నచ్చచెప్పబోయి చివరికి బెదిరించాడు. అన్నపూర్ణ పట్టుదలలో రావు చెల్లెలే. రావు శాసించి లాభంలేకపోయింది.

"సరే! ఆ బికారివెధవనే పెళ్లి చేసుకో ! ఈ గడపదాటి వెళ్లిపోతున్న నువ్వు వెనక్కి వెళ్లిపోతున్న దారితోపాటు, ఈ యింటిని కూడా మర్చిపో ! ఒక అన్నయ్యగా కాదు, నలుగురాడపిల్లలకు కన్నతండ్రిగా చెబుతున్నాను. నీతోనే ఈ మచ్చ అంతంకావాలి. నీ నీడ ఏనాడు నా పిల్లల మీద పడకూడదు. ఈ యింటి గడప నువ్వు తొక్కడానికి వీల్లేదు.'' అంటూ, అన్నపూర్ణను చుట్టేసిన భానును లాక్కున్నాడు రావు.

"అలాగే అన్నయ్యా! కాని ఆడపిల్లలను కన్న తండ్రివి నువ్వు. ఒక్క విషయం గుర్తుంచుకో అన్నయ్యా ! నీ యిష్టమెప్పుడు వాళ్ల యిష్టంగా బలవంతంగా మార్చడానికి ప్రయత్నించకు. వాళ్ల జీవితాలను శాసించకు. వాళ్లు నీకు కూతుళ్ళుగా మిగలకపోయినా, వాళ్లకు నువ్వు తండ్రిగా మిగలడానికి ప్రయత్నించు అన్నయ్యా ! నీ పిల్లలెప్పుడు నిన్ను ద్వేషించేలా అసహ్యించుకునేలా మాత్రం ప్రవర్తించకు. ఆ స్థితి వస్తే నిన్ను నువ్వు క్షమించుకోలేని స్థితి వస్తుంది. కాని ... అప్పటికే అంతా మించిపోయి ఏమీ చేయలేని నీ అసమర్థత మీద నీకే అసహ్యం వేస్తుంది. నీ ఒంటరితనం నీకే భయం పెంచుతుంది.'' అంది అన్నపూర్ణ.

"నేను అత్తయ్యతో వెళ్లిపోతాను నాన్నా !'' అంటూ ఏడుస్తున్న భాను చిన్నారి బుగ్గమీద రావు కర్కశహస్తం గట్టిగా తాకడంతో, స్పృహతప్పి పడిపోయింది భాను. అంతే – కన్నీళ్లతో తన చేతుల్లో పెరిగి, తనవంక భయంగా చూస్తున్న సత్య, రుక్కు, రాధలవంక, తనకోసం చెంపదెబ్బ తిన్న తన ఆరో ప్రాణం అయిన భానువంక చూస్తూ, వెళ్లిపోయింది అన్నపూర్ణ. (ఇంకా వుంది)

కర్నూలులో నటరత్న ఎన్. టి. రామారావుగారికి జరిగిన సన్మానసభలో సువర్ణ హస్త ఘంటా కంకణము శ్రీ బి. వి. మోహనరెడ్డి ద్వారా అందజేయబడ్డది.




శ్రీ లక్ష్మీనరసింహా ప్రొడక్షన్స్
రాధమ్మ పెళ్లి
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
దాసరి నారాయణరావు
నిర్మాతలు
మావుళ్లయ్య, రామతారకం
సంగీతం: రమేష్ నాయుడు
కెమెరా కన్నప్ప
ఆంధ్రా రఘురామ ఫిలింస్ (తారకరామ రిలీజ్) సీడెడ్ నవభారత్ ఫిలింస్ నైజాం శ్రీ సీతారామ ఫిలింస్ (సీతారామ రిలీజ్)

వారఫలం

—మహేష్—

26-7-1974 శుక్రవారం మొదలు 1-8-1974 గురువారం వరకు

మేషం :- రావలసిన డబ్బు అందుతుంది. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో శ్రమ కల్గుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో ప్రయాణాలు ఫలిస్తాయి. మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృషభం :- మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో మాటపట్టింపులు తగవు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మిధునం : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెలుసుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కల్గుతుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. బంధుమిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కర్కాటకం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ఇతరుల నిమిత్తం ప్రయాసకు గురి కావలసి వస్తుంది. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

సింహం :- వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాలలో మొగమాటాలు తగవు. ప్రయాణాల వాయిదాపడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య .- మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి వారం ఆఖరులో సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

తుల - వృత్తిలో ఆదాయం బాగుంటుంది ప్రయాణాలోచనలు చేస్తారు విద్యావైజ్ఞానిక రంగాలలో మీ కృషి రాణించగలదు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకుంటారు.

వృశ్చికం :- ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు లాభించగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

ధనుస్సు :- మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వృత్తిలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం :- అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. నూతన విషయాలను తెలుసుకుంటారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధువులకు సహాయం చేస్తారు.

కుంభం :- ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. అనుకూల వార్తలను వింటారు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. భవిష్యత్తులో లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం :- ఆందోళన కలుగుతుంది చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం మధ్యలో రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. స్త్రీలకు—అనవసరమైన వ్యయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

పై వారమే
దీపావళి కథల
పోటీ
వివరాలు

"నీకంత గుండె ధైర్యం వుందా?" అడిగారు వెంకోబరావుని అతని మిత్రులు.

"నా గుండె ధైర్యం గురించి ఇంకా అయితే మీకు తెలియదు సరిగ్గా" అని గర్వంగా నవ్వి చెప్పాడు వెంకోబరావు ...

బెట్ కట్టి పి. యు. సి. లో రాధారాణి జడని కత్తిరించాను అంగుళందాకా, వెనక బెంచీలో కూర్చుని (నిజం). పరిగెత్తుతున్న డబల్ డెక్కర్ కిటికీలోంచి కిందకి దూకాను (అబద్ధం). హుస్సేన్ సాగర్ చుట్టూ ఈదాను నీళ్లలో తొంభై అరు నిముషాల సేపు (మళ్లీ అబద్ధం) టిక్కెట్ లేకుండా హైద్రాబాద్‌నుంచి బాంబే దాకా రైళ్లో ప్రయాణం చేసాను చాలా సార్లు (నిజం)"

మిత్రులు కొద్దిగా తెల్లమొహం వేసుకుని వింటూండటం గమనించి చెప్పాడు వెంకోబరావు.

"ప్రతీసారి నేను విజయం సాధించాను. నాది గుండెకాదు. బండ"

"పందెం?"

"పందెం"

"బెట్?"

"బెట్"

"షర్త్?"

"షర్త్."

"అయితే నువ్వు చేసావా?" అడిగారు ముగ్గురూ వకేసారి.


"బెట్ కడితే తప్పక చేస్తాను"

వెంకోబరావు గదిలో వున్న ఆరుగురిలో ఒకతను జేబులోంచి నాలుగు పది రూపాయల నోట్లు తీసి బల్లమీద పెడుతూ అన్నాడు.

"నా పందెం నలభై"

"నాది ఇరవై"

మరొకతను ఇరవై రూపాయల నోటు తీసి వుంచాడు బల్లమీద.



"నాది అరవై"

"నాది వంద"

"నాది అయిదు"

వెంకోబరావు ఎదురుగా బల్లమీద పోగయిన రూపాయ నోట్లవంకచూసి చిన్నగా గుటకవేసి అన్నాడు.

"అలాగే"

"హిప్ హిప్ హురే వెంకోబరావు" అరిచారు ఆరుగురూ.

"అనవసరంగా మీరు డబ్బు పోగొట్టుకుంటున్నారు సుమా!" హెచ్చరించాడు వెంకోబరావు.

"నాది సేఫ్‌బెట్." అన్నాడొకడు తల ఎగరేసి. "నువుచస్తే నీ జన్మలో చెయ్యలేవా పని. నువ్వేకాదు ఏ మగాడు చెయ్యలేడు అంత త్వరగా. అందులో మెడిసిన్‌లో ఆఖరి సంవత్సరం దాకా వచ్చిన సంస్కారం గల నీ లాం..."

"చేస్తాను" అన్నాడు వెంకోబరావు సీరియస్‌గా.

"ఎప్పుడు? ఎక్కడ?" అడిగిందో కంఠం.

"రేపే"

"రేపే? గుడ్. ఎక్కడ?"

"మీరు చెప్పండి అది"

"మన కాలేజీలో"

"ఊహూఁ మరోచోటు చెప్పండి"

"వుమెన్స్ కాలేజ్ ముందు"

"ఛీ మరోచోటు"

"సెక్రటేరియట్"

"గుడ్. అక్కడ చేస్తాను"

"సాయంత్రం అయిదూపదికి. బస్‌స్టాప్స్ నిండా ఆఫీసు నుంచి ఇంటికి వెళ్లే వుద్యోగులు కిట కిట లాడుతుంటారు. వాళ్లముందు చేయాలి."

"రెడీరెండొందలగజాలదూరంచేస్తాను."

"ఒప్పుకున్నాము" అందరి తరఫునా చెప్పాడొకడు. ఒప్పుకున్నామన్నట్టుగా తలలూపారు అంతా

"మరి నీ పందెం డబ్బు?"

వెంకోబరావు టేబిల్‌మీద వున్న డబ్బు లెక్క పెట్టి, తను కూడా అంత సొమ్ము

వుంచాడుబల్ల మీద,జేబులోంచితీసిలెక్క పెట్టి.

ఒకతను ఎవరెంత పందెం కాసారో పద్దు రాసాడు ఓ. కాగితం మీద.

"మళ్లీ ఆలోచించుకోండి. ఇది నాకో లెక్క కాదు" హుందాగాఅన్నాడువెంకోబరావు

"నీకు భయం అయితే ఆ సంగతి చెప్పకో"

"ఆల్ రైట్. అలా అయితే రేపు సాయంత్రం, చూద్దురు గాని వింత. లేచి ఎవరి మొహం చూసారోగాని, డబ్బు పోగొట్టు కుంటున్నారు వృథాగా"

"రేపు తేల్తుంది ఎవరు పోగొట్టు కుంటారో, ఎవరు గెలుస్తారో" సమ ధానం చెప్పాడొకడు కోపంగా.

"చూద్దాంగా"

"చూద్దాంగా"

"పదండి పోదాం టైం అయింది"

గదిలోంచి ఏడుగురూ బయటికి బయలు దేరారు మెడికల్ కాలేజీకి.

అప్పుడు సమయం వుదయం తొమ్మిదీ నలభై మూడు.

ప్రదేశం, రాంకోటిలోవున్న వెంకోబరావు గది.

పందెం...పందెం స్ట్రీకింగ్ మీద.

* * *

వెంకోబరావు తర్వాత ఆరాత్రి, ఒంటరిగా

స్ట్రీకింగ్

గదిలో చీకట్లో పడుకుని వుదయం తను మిత్రులతో కట్టిన బెట్ గురించి ఆలోచిస్తు న్నాడు. కొద్దిగా తొందరపడ్డా నేమోనని పించింది.

రెండొందల గజాలు.

రెండొందలగజాలదూరం స్ట్రీకింగ్ (పూర్తిగా నగ్నంగా అందరి ముందూ పరిగెత్తడం) చెయ్యడం తేలికే అనిపించింది వెంకోబరావుకి. వెయ్యిగజాలు కష్టపడితేచాలు. డబ్బుకి డబ్బు, పేరుకి పేరుకూడా వస్తాయి.

కొద్దిగా హుషారు తెచ్చుకుని ఆలోచించ సాగాడు వెంకోబరావు మర్నాటి కార్యక్రమం గురించి. ఆరోజు వుదయం పేపర్లో చదివి నట్లుగానే చేయాలి, వాళ్ళు వాషింగ్‌టన్‌లో వైట్‌హౌస్ ముందు చేసినట్లుగానే.

పూర్తిగా నగ్నంగా కారులోంచి దిగాలి. వెయ్యిగజాల దూరంలో వున్న మరో కారు వైపు పరుగెత్తాలి. కన్నుమూసి తెరిచేలోగా అసలేం జరుగుతోందో రోడ్డుమీద వాళ్ళు గ్రహించేలోగా రెండోకారులో వుంటాడుతను.

తను ఆకారు ఎక్కగానే బయలుదేరు తుంది. తేలిక.

* * *

సరిగ్గా అయిదూపది అయింది. సెక్రటేరియట్, ఎల్. ఐ. సి. లలో పనిచేసే వుద్యోగులంతా ఆఫీసులోంచి బయటికి వచ్చి సెక్రటేరియట్ ముందు వున్న బస్‌స్టాప్‌లో క్యూలో నిలబడ్డారు.

వెంకోబరావు కిటికీలోంచి చూసాడు. "వెయ్యిమంది పైనే వుంటారు" అన్నాడు కారు స్వంతదారు అయిన తన మిత్రుడితో.

"అమ్మాయిలు కూడా వున్నారోయ్" అన్నాడు డ్రయివింగ్ వీల్ ముందు కూర్చుని వున్న వెంకోబరావు మిత్రుడు.

"విప్పు" అన్నాడో మిత్రుడు.

వెంకోబరావు కళ్ళు మూసుకుని, గుండె బిగబట్టి తన ఒంటిమీదవున్న ఒకే ఒక డ్రాయర్ విప్పాడు.

"వాచ్ కూడా"

రిస్టువాచ్ కూడా విప్పాడు వెంకోబరావు. ఇప్పుడు వెంకోబరావు వంటిమీద నూలు పోగయినా, అక్షరాలా, నూలు పోగయినా లేదు. పుట్టినప్పుడు ఎలా వున్నాడో అలా వున్నాడు.

"రెడీ. స్టెడీ గో"

కారు తలుపు తెరిచాడు వెంకోబరావు మిత్రుడు.

వెంకోబరావు గుండెలు బద్దలయి పోయేలా వేగంగా, అమిత వేగంగా కొట్టుకుంటున్నాయి. ఒక్క దూకుదూకాడు,బయటికి,రోడ్‌మీదికి— అందరి కళ్లముందుకి.

వెంకోబరావుని చూడగానే, వెయ్యి గజాల దూరంలో ఆగివున్న రెండో కారులోని అతని మిత్రుడు ఆత్రంగా తలుపు తెరిచాడు,ఇంజన్ స్టార్ట్ చేసేవుంది. కాలు ఏక్సిలేటర్ మీద సిద్ధంగా వుంది. ఎడం చేత్తో గేర్ వేయడా నికి సిద్ధంగా వున్నాడు.

పరిగెత్తుతున్నాడు వెంకోబరావు. ఆగి వున్న ఆ రెండు కార్ల మధ్యా, వేగంగా, శర వేగంగా, బాణంలా, తుపాకీ గుండులా పరిగెత్తుతున్నాడు, అందరినీ తప్పించు కుంటూ, వొంటిమీద నూలు పోగయినా లేకుండా—నగ్నంగా...

అయిదు,

పది.

పాతిక.

ఏభై, ఏభై గజాలు దాటాడు అప్పుడే.

అందరి దృష్టి వెంకోబరావు మీదపడింది. ఆశ్చర్యంగా, అసహ్యంగా చూస్తున్నారు పరిగెత్తుతున్న వెంకోబరావు వంక. కొందరి కళ్ళు వెంకోబరావు దిగినకారు నెంబర్ కోసం

"కాకి బంగారం" కథ

ప్రపంచ ఉత్పత్తి మొత్తంలో సగం అభ్రకం మన దేశంలో ఉత్పత్తి అవుతోంది. ఈ ఖనిజం కాంతివంత మగుటచే దీనిని "అభ్రం" అంటారు. ఈ "అభ్రం" శబ్దము సంస్కృతము నుండి వచ్చిందని కొందరి భావన. ప్రాచీన గ్రంథాలలో ఈ ఖనిజ ప్రస్తా వన వుంది. బీహార్,రాజస్థాన్, ఆంధ్ర లలో అభ్రకపు గనులు కలవు. ఆంధ్రలో గూడూరు, రాపూరు, కావలి తాలూకాలలో ఎక్కువగా లభిస్తోంది. ఈ మధ్యనే ఖమ్మం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలోకూడా అభ్రకము ఉన్నట్లుగా కనిపెట్టారు.

"పైగ్మెటైట్"గుట్టలలో శుద్ధి చేసే అవుసరం లేకుండానే సరాసరి యీ ధాతువును ప్రేలుడుద్వారా బయ టకు తీస్తారు. మనదేశంలో అభ్ర కమును ఉపయోగించే పరిశ్రమ లేనందున విదేశాలకు ఎక్కువగా ఎగుమతి చేస్తున్నారు. 9 అంగుళాల వరిధిగల ఒక కిలోగ్రాము అభ్రకము విలువ సుమారు రు. 3,300 ఉంటుంది.

రాకెట్లలో, ఉపగ్రహాలలో, తైల వర్ణములకు, మందుల పరిశ్రమలలో, గ్రామఫోను రికార్డులలో, ప్రేలుడు పదార్థాలలో, రంగుల అద్దకాలలో దీనిని వాడతారు. జపాను, అమెరికా దేశాలలో అభ్రకమునకు బదులు వేరొక కృత్రిమ రసాయనిక పదార్థాన్ని వాడుతున్నారు అని తెలుస్తోంది.

— ఇటిక్యాల మ్యాణయ్య.

మా పాప శేషమాధురికి అక్షరాలు నేర్పుదాం అని పలక కొన్నాం. అక్షరాలు వ్రాసి దిద్దమంటే కాసేపు దిద్ది ఆ తరువాత బొమ్మలు గీస్తూ కూర్చునేది. పైగా నన్ను కూడా రకరకాల బొమ్మలువేసి పెట్టమని గొడవచేసేది. పాపకి బొమ్మలంటే చాల ఆసక్తి ఉంది అనుకున్నాం. ఉన్న ఇంటరెస్ట్‌ని అభివృద్ధి చేయడం మంచిదని దాన్ని నిరాశ పరచకుండా నాకు వచ్చినట్లు రకరకాల బొమ్మలుగీసి ఇస్తూ ఉండేదాన్ని. పాపకూడా అలా వేయడానికి ప్రయత్నిస్తుండేది.

ఒకరోజున పలకమీద ఇల్లుబొమ్మ గీసి ఎదురుగుండా తోటలో మనుష్యులు కూర్చున్నట్లువేసి నాన్నగారు నేను, నీవు, బాబు ఈ కూర్చున్నది అని చెప్పాను. పాప ఆబొమ్మ చూసి చాల సంతోషపడింది. ఎంతో సంబరంగా ఆ బొమ్మవేయడానికి ప్రయత్నించింది. ఎంతో కష్టంమీద ఇంటి ఆకారాన్ని తీసి

★ చిన్నారి చిలిపి చేష్టలు ★



కొచ్చిందిగాని పాపం మనుష్యుల బొమ్మలు వేయడం రాలేదు. రాత్రయినాసరే పట్టు విడవకుండా అలా వేస్తూనే కూర్చుంది. ఊహూ! లాభంలేకపోయింది. దాని అవస్థ చూస్తున్న పాప నాన్నగారికి నవ్వు వచ్చింది. ఆటపట్టించాలని పాపతో శేషుకి బొమ్మ వేయడం రాలేదోచ్! అమ్మచక్కగా గీసింది అన్నారు. బొమ్మవేస్తున్న పాప తలెత్తి 'నాకూ వేయడం వత్తుంది' అంది బింకంగా. అయితే వేసేయ్ పడుకుందువుగాని అన్నారు ఆయన. ఈసారి మూడు నిముషాల్లో బొమ్మ గీసేసి ఇచ్చింది. ఇంటి ఆకారం బాగానే తెచ్చింది. కాని ఎదురుగుండా మనుష్యులులేరు. 'మరి మనందరం ఏరి' అన్నారు ఆయన. 'రాత్రయి పోయిందికదా అందరూ లోపలికి వెళ్లి పోయారు పడుకోడానికి, రాత్రయితే ఎవరైనా బయట కూర్చుంటారేమిటి?' అంది పెద్ద గొప్పగా కళ్లు త్రిప్పుతూ, చేతులు ఊపుతూ! పాప గడుసు సమాధానానికి మావారు, నేను తెగ నవ్వుకున్నాం.

— ఎస్. సత్యకృష్ణ (జబల్‌పూర్)

ఏదికాయి గాని, నంబర్ ప్లేట్‌కి బురద రాసి వుంది పూర్తిగా, నంబర్ కనబడకుండా.

"స్ట్రీకింగ్" అరిచారెవరో.

అలా పరిగెత్తుతూంటే, తను ఎక్కవలసినకారు దగ్గరవుతూంటే. తను గెలుపుకి దగ్గరవుతూంటే ఎంతో ఆనందంగా. థ్రిల్‌గా ఎక్సైటింగ్‌గా వుంది వెంకోబరావుకి.

అయిపోయింది.

వంద గజాల దూరం అయిపోయింది. ఎవరో వెంకోబరావుని చూసి ప్రక్కకి తప్పుకున్నారు ఏమిటో అనుకుని [illegible]

నూటపదిహేను గజాలదూరం అయిపోయింది. వెంకోబరావునిచూసి, కెవ్వుమనే అరుపులతో అమ్మాయిలగుంపు చెల్లాచెదరయిపోయింది

నూట యిరవై గజాల దూరం అయిపోయింది. ఎంత? తను పావు నిముషం కన్నా ఎక్కువ తీసుకుని వుండడు. అర నిమిషం మించదు. మరో అర నిముషంలో కారులో వుంటాడు.

ఆ కారులో ఉన్న తన బట్టలు తొడుక్కుంటాడు. కారు బయలుదేరుతుంది. తర్వాత అంతా తనదే. స్ట్రీకింగ్ చేసానన్న సంతృప్తి. పందెంలో గెలుపొందానన్న [illegible], [illegible], ఫ్లాష్ [illegible] వెలుగుబడు

వెంకోబరావుని చూసి చేతులు చాపాడు, అక్కడ అడుక్కునే ఓ పిచ్చివాడు. వెంకోబరావు వెనకే పరుగెత్తాడు. దాదాపుగా అదే విధమయిన దుస్తుల్లో వున్న ఆ పిచ్చివాడు.

వాడిని తప్పించుకోడానికి వెంకోబరావు కొద్దిగా రోడ్డు మీదకి వచ్చాడు. ముందర అనుకున్న మార్గం లోంచి.

ఆ క్షణంలో వెంకోబరావుకి వినబడింది గణ గణ చప్పుడు. ఫైర్ ఇంజన్ గంటల చప్పుడది.

వెంకోబరావుని రాసుకుంటూ, దూసుకు పోయింది ఫైర్ ఇంజన్ వేగంగా

క్రిందపడ్డాడు వెంకోబరావు రోడ్డుకి అడ్డంగా. తల తిరిగిపోయినట్లయింది, రోడ్డు మీద వున్న సిమెంట్ గచ్చు తలకి తగలగానే. వేగంగా వస్తున్న డబల్ డెక్కర్ ఒకటి కీచుమంటూ ఆగిపోయింది వెంకోబరావుకి రెండంగుళాల దూరంలో.

డబల్ డెక్కర్ ఫుట్‌బోర్డు మీద వ్రేలాడుతున్న వాళ్లంతా కిందకి దిగి రోడ్డు కడ్డంగా పడివున్న వెంకోబరావు దగ్గరికి పరిగెత్తి చుట్టు ముట్టారు.

వెంకోబరావు లేద్దామని ప్రయత్నం చేసాడు గాని లేవలేక పోయాడు. [illegible]ంకాలు కలుక్కు మంది మళ్లీ లేవ[illegible] గాని చేతకాలేదు. ఆ కాళ్లోంచి బయలుదేరిన నొప్పి ఒళ్లంతా పాకుతున్నట్లుగా అనిపించింది.

బెణికింది కాబోలు.

వెంకోబరావు చుట్టూ మూగుతున్నారు జనం. బస్ స్టాప్‌లో నిలబడ్డ అందరూ పరిగెత్తుకొస్తున్నారు, క్యూలోంచి బయటకి వచ్చి. రోడ్డుమీద పోయే జనం కూడా. ట్రాఫిక్ ఆగిపోయింది.

వెంకోబరావు చుట్టూ మూగారు జనం వింత చూడటానికి. వెంకోబరావుకి గుండె దడ హెచ్చింది చుట్టూ మూగుతూ, చూస్తున్న జనాన్ని చూస్తూంటే.

మరోసారి లేవడానికి ప్రయత్నించేసి కింద పడ్డాడు చేతకాక. గీసుకుపోయిన మోకాళ్లు, మోచేతుల్లోంచి రక్తం కారుతోంది.

వెంకోబరావు తల అవమానంతో బద్దలయిపోతోంది తనని జనం అలా చక్రంలా బంధించి వింతగా, విచిత్రంగా చూస్తూంటే.

వెంకోబరావు గుండెదడ హెచ్చింది. వగరుస్తున్నాడు కళ్ళు మూసుకున్నాడు వాళ్ల వంక చూడలేక.

స్పృహతప్పింది వెంకోబరావుకి.

ఆ తర్వాత? హాస్పిటల్ కోర్టు జైల్

రవీంద్రభారతిలో సంగీత కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆ రోజు వీణాదేవి కచ్చేరి. ఎప్పటిలాగే హాలు నిండిపోయింది ఆహూతులతో. అమెరికానుండి వచ్చిన జేన్ కూడా నగరంలోని ప్రముఖ మహిళా మండలి తరపున ఆ కార్యక్రమానికి హాజరయింది.

రాపిడి లేనట్లు తీగలాగా సాగిపోతున్న గానం తన్మయత కలిగిస్తోంది అందరికీ మేలిమి బంగారు ఛాయ ముఖంలో వెలిగిపోతున్న ఏదో వింత తేజస్సు, కాటుక దిద్దిన కళ్లలో మెరుస్తున్న ఒక అవ్యక్తమైన భావం అందరి దృష్టినీ అటే ఆకర్షిస్తున్నాయి.

కొన్నాళ్లపాటు అభ్యసించి ఉండటం వలన కర్ణాటక సంగీతంలోని మెలకువలను తేలికగా



శ్రీరంజని రాగవర్ణంతో ప్రారంభమైన కచ్చేరి రెండు మూడు కీర్తనలు పూర్తయే సరికి ఊపునందుకుంది. పసుపురంగు పట్టు చీరలో నిండుగా హుందాగా ఉంది వీణాదేవి. చిరకాల సాధన తాలూకు సరళత, గమకం ఆమె గాత్రంలో వ్యక్తమవుతున్నాయి. ఎక్కడా

గ్రహించి ఆనందించ గలదు జేన్. జలపాత ధ్వని లాంటి 'జాజ్' కన్నా నిండైన నది లాంటి కర్ణాటక బాణీలను ఎక్కువ ఇష్టపడుతుంది ఆమె.

'నరాల్లో ఉత్తేజాన్ని నింపే పాశ్చాత్య సంగీతం మనసు పై పొరలను మాత్రమే స్పృశించగలదు. మెల్లగా హృదయాన్ని తాకే భారతీయ సంగీతం మాత్రం మనసు అట్టడుగు పొరల్లోని భావాలను కూడా కదిలించి ఆనందంతో నింపివేస్తుంది. శాశ్వత ముద్ర వేస్తుంది' అని ఆమె అభిప్రాయం.

మోహన రాగాలాపన తర్వాత కీర్తన అందుకుంది వీణాదేవి. 'రామా! నిన్నే నమ్మిన వాడనూ' అనే మాటల్లోని అర్థం తెలియక పోయినా, భావం స్ఫురించినట్లే ఉంది జేన్‌కి. తేలిగ్గా జారిపోయిన మోహనకు వెనుక గంభీరంగా అడుగులు వేస్తున్నట్లు సాగిన భైరవి ఆతర్వాత రాబోయే కదన కుతూహలానికి దారివేసింది.

'ఈ బాణీల్లో కూడా ఇంత ఊపు, ఉద్వేగం ఉన్నవా?' అని ఆశ్చర్యపోయింది జేన్. 'రఘువంశ సుధాంబుధ చంద్రశ్రీ' అనే పాట వింటున్నపుడు. కనులు మూసుకుంది తన మేధను ఏ మాత్రం వృధా చేయకుండా చెవులకే వదిలి వేయ దలచుకున్నట్లుగా.

సూదిపడినా వినిపించేంత నిశ్శబ్దంలో వీణాదేవి గానం ఆ ప్రదేశాన్ని నింపివేసింది పూలపరిమళంలాగా, పిల్ల తెమ్మెరలాగా. అది ఒక తీయని ప్రవాహం. ఒక చైతన్య స్రవంతి. ఒక రాగ జలధి ... నవజీవన విపంచి. ఏవేవో లోకాల ద్వారాలు తమకోసం తెరచుకున్నట్లు, తెల్లని తెరల మీదుగా ప్రయాణం సాగిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ అనుభూతి చెందారు.

ఆ స్వాప్నిక జగత్తునుండి జేన్ బయట పడేసరికి హాలంతా చప్పట్లతో మార్మోగి పోతోంది. తెలివి తెచ్చుకుని తనూ వారితో చేయి కలిపింది వెంటనే కచ్చేరి ముగిసింది.

హాలులోనుండి ఒక్కొక్కరే వెలుపలకు వస్తున్నారు.


"మిస్టర్! నేను వీణాదేవిని కలుసుకోవాలి. నన్నామెవద్దకు తీసుకుని వెళ్ళగలరా?"

హడావిడిగా ఎటో వెళుతున్న శ్రీధర్ ఆగి ఆమెవైపు చూశాడు. అతడే ఆనాటి కార్యక్రమం ఏర్పాటు చేసిన సభకు కార్యదర్శి.

'అవశ్యం' అన్నట్లుగా జేన్‌ని లోపలి వైపుకు తీసుకుని వెళ్ళాడు.

లోపల హాల్లో నల్గురైదుగురు అతిధులు, ఒకరిద్దరు ఆర్కెస్ట్రా బృందం మాట్లాడుకుంటున్నారు. వీణాదేవి జాడే లేదు ఎక్కడా.


"రామూ! వీణాదేవి ఎక్కడున్నారు?"



వర్షాకాలపు జబ్బులను నిరోధించేందుకు హార్లిక్స్ తీసుకోండి.

"దాని పోషకత వల్ల రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది. అది మీ ఆరోగ్యాన్ని సర్వదా కాపాడుతుంది.


—అంటారు సుచిత్ర డాక్టరు.



వర్షాకాలము శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువ. తరచు అనారోగ్యానికి మీరు గురవుతూ ఉంటారు—దగ్గు, జలుబు, జ్వరము, అజీర్ణముతో—అందువల్లనే ఇతరత్రా శ్రద్ధ తీసుకోవటంతో పాటు, ప్రతిరోజు హార్లిక్స్ ఇస్తూ తన కుటుంబాన్ని సుచిత్ర కాపాడుకుంటుంది.

వారి డాక్టరు దానిని సిఫార్సు చేస్తారు. ఎందుకంటే హార్లిక్స్ జీవనానికి అవసరమయిన పోషకముతో నిండినది—రోగ నిరోధక శక్తిని పెంపొందించి, సర్వదా ఆరోగ్యాన్ని కాపాడే అధార యుక్త మాంసకృత్తులు, పిండి పదార్థాలు, విటమిన్లభరితము, పైగా అది సునాయాసంగా జీర్ణమవుతుంది కూడా.

దాదాపు 100 సంవత్సరాలుగా తల్లులు హార్లిక్స్ మీద విశ్వాసం ఉంచారు. డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు. కేవలం ఇండియాలో మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా.



దీనిలో ఆరోగ్యముంది.

హార్లిక్స్

మంచి పుష్టికరమైనది

'హార్లిక్స్' రిజిస్టర్డు ట్రేడ్ మార్క్.

తృష్ణ

గుమ్మందగ్గర నిలబడ్డ కుర్రాణ్ని పిలిచి అడిగాడు.

"ఆమె ఇప్పుడే వెళ్ళిపోయారు సార్ !" అన్నాడు ఆ కుర్రాడు వినయంగా.

జేన్ హతాశురాలైంది ఆ జవాబువిని. నిస్సహాయంగా ఆమెవైపుచూస్తూ, "సో సారీ మిస్ ! రెండునిమిషాల క్రిందటకూడా నాతో మాట్లాడారు ఆమె. బహుశ నేను బయటకు వెళ్ళి తిరిగి వచ్చేలోపల..."

'నెవర్‌మైండ్! ఆమె అడ్రస్ ఇవ్వగలరా?'

"ఓయస్." జేబులోనుండి పేపరూ, పెన్నూతీసి చకచకా ఆమె అడ్రెస్ రాసి ఇచ్చాడు.

* * *

గేటువద్దనుండీ వీధిగుమ్మం వరకూ ఎర్రని మట్టిబాట. హద్దుగీసినట్లుగా అటూ ఇటూ పేర్చిన ఇటుక రాళ్లను దాటితే చిన్న చిన్న పూ పొదరిళ్లు ... మధ్య మధ్య వ ఆ కు ప చ్చ ని లయాలలో ఫ్లవర్‌బెడ్స్. ఫ్లవర్ బెడ్స్‌లో రంగురంగుల కార్నేషన్స్‌తో బాటు జినియాలు కూడా విచ్చుకుని పకపక నవ్వుతున్నట్లున్నాయి. పొదరిళ్లను అలంకరించిన బోగన్‌విల్లా, రాధా మాధవి పూలతలు గాలికి మెల్లగా తలలూగిస్తున్నాయి.

ఒక క్షణంపాటు వాటిని తదేకంగా చూసి అడుగు ముందుకు వేసింది జేన్. కాలింగ్ బెల్‌కి సమాధానంగా గాజుల గలగలలు విన్పించాయి. కొద్దిసేపటికి తెరచిన తలుపుల కవతల ప్రత్యక్షమైంది వీణాదేవి.

లేత ఎరుపురంగు జరీ చీర, వదులుగా ముడివేసిన తలలో ఒకే ఒక అరవిచ్చిన దానిమ్మమొగ్గ; చీర రంగుతో పోటీ పడుతున్న నొసటి సింధూరం, మెడలో పగడాల మాల, చేతులకు ఎర్రని గాజులు—వీణాదేవి అలంకరణలో ఏదో ప్రత్యేకత ఉందనిపించింది జేన్‌కి.

భారతీయ సంప్రదాయంలో నమస్కరిస్తూ, "నాపేరు..."అనే లోపలే, "తెలుసు, మిస్. జేన్ మిల్లర్. మిమ్మల్ని ఇదివరకే కలుసుకున్నాను ఒకసారి..." అన్నది వీణాదేవి చిరునవ్వుతో. విచ్చుకున్న ఎర్రని పెదవుల చాటునుండి తెల్లని పలువరుస తళుక్కుమంది ఆ చిరునవ్వులో. ఆమె జ్ఞాపకశక్తిని మెచ్చుకోకుండా ఉండలేక పోయింది జేన్.

శాంతి నికేతన్‌లో తను సంగీతం అవ

తృష్ణ

నిస్తున్న రోజులలో ఒకమారు వీణాదేవి అక్కడకు రావడం జరిగింది. అక్కడి విద్యార్థులను ఆమెకు పరిచయం చేశారు అధ్యాపకులు. పంపస్పైగా ఉన్న తామందరిలో తనను ఆమె గుర్తుంచుకోగలదన్న ఆశ లేక పోయింది జేన్‌కి. కాని ఆమె గుర్తుంచుకుంది. ఆ భావన ఎనలేని ఆనందాన్నిచ్చిందా అమెరికన్ యువతికి.

"మీ జ్ఞాపక శక్తి అమోఘం! ఎలా గుర్తుంచుకోగలిగారు, నన్ను?"

"కారణం తెలియదు. కొన్ని సంఘటనలు, కొందరు వ్యక్తులు మనసులో నిల్చిపోతారు, చూడండి..."

"కరెక్ట్! అందుకే ఈ జ్ఞాపక శక్తి అనేది చాలా విచిత్రమైనదంటానునేను. దైవదత్తమైన వరాల్లో అది ఒకటి..."

వీణాదేవి ముఖంలోని చిరునవ్వ మాయమై పోయింది.

"దైవదత్తం... హుఁ..." అనుకుంది తనలోతనే పరధ్యానగా.

"నేను మీ అభిమానిని. మీ ప్రోగ్రాం ఒక్కటిగూడా మిస్ అవకుండా వింటుంటాను. నిన్నటి మీ కచ్చేరి ... చాలా అద్భుతం. రియల్లీ యు డిడ్ ఎ మార్వెలస్ జాబ్...."

చిన్నగా నవ్వింది వీణ.

"'సాధనము న పనులు సమకూరు ధరలోన' అని మాకొక నానుడి ఉంది. ఏ విద్య అయినా అభ్యాసం వల్ల సులభమౌతుంది...."

"నిజమే కావచ్చు కాని స్వతస్సిద్ధంగా కొంత అభిరుచి, కొంత టాలెంట్ ఉండాలిగా. అవిలేనినాడు ఎంత సాధన ఉన్నా బూడిదలో పోసిన పన్నీరే..."

"ఆ మాట నేను ఒప్పుకోను. నిరంతర సాధన వలన మానవుడు సాధించలేనిది ఏమీ లేదు. కాని కొన్ని కొన్ని వరాలు కొంత మందికి అయాచితంగా ప్రసాదించ బడుతుంటాయి. అటువంటి వారికి సాధన అవసరంలేదు. గానం అనేది కూడా అటువంటి వరాల్లో ఒక్కటని ఒప్పుకుంటారా?"

"తప్పకుండా అలాంటిదేదో ఉండబట్టే మీగానంతో ఇంతమందిని ప్రభావితం చేయ గల్గుతున్నారు..."

"నామాట వదిలేయండి. నేనిందా సాధకు రాలినే. మీరిందాక అన్నారే 'దైవదత్తమైన' అని. అలాంటివరం ఏదీ నాకు ప్రసాదించ బడలేదు. ఏమాత్రం ప్రాక్టీసు తప్పినా నాపాటలో పటుత్వం పోతుంది."

"ఇండియాలోని ప్రసిద్ధ గాయకుల్లో మీరొకరు. మీరిలా అనడం ఆశ్చర్యంగాఉంది."

"నిజమే. ఎవరైనా అలాగే అనుకుంటారు. అభ్యాసం వలన కల్గిన పాండిత్యం మెరుగు పెట్టినట్లు కన్పిస్తుందే కాని సహజ పాండిత్యానికి ఉన్న స్వయం ప్రకాశం దీనికి ఉండదు. నా సంగీతం హాయిగా ఫ్యాన్ గాలి లాగా ఉంటుందనుకోండి... ఇదే సహజమైన గానప్రతిభ కలవారు పాడితే మరింత హాయిగా మలయ మారుతంలాగా ఉంటుందనవచ్చు. ఇదంతా ఎందుకు? మీరే స్వయంగా చూద్దురుగాని. ఇటురండి..."

కుర్చీలోనుండి లేచి లోపలి హాల్లోకి దారి తీసింది వీణాదేవి. జేన్ ఆమెను అనుసరించింది.

* * *

విశాలమైన హాలు అది. నీలిరంగు గోడలు, విశాలమైన కిటికీలకు ఆకాశరంగు కర్టెన్లు, నేలపైన నీలారంగు తివాచీ, గుమ్మానికి నీలి పూసలు గుచ్చిన తెర — బరువైన వాతావరణాన్ని సూచిస్తున్నట్లుగా ఉంది గది అలంకరణ. ఒకవైపు రేడియోగ్రాం దానికి ఎదురువైపు టేప్‌రికార్డర్ ఉన్నాయి. రికార్డ్ ప్లేయర్ ప్రక్కనే ఉన్న పెద్ద అలమారాలో రకరకాల రికార్డులు దొంతరలుగా పేర్చి ఉన్నాయి. హాలుమధ్యలో ఉన్న పొడుగైన బల్లమీద గాజు ఫ్లవర్‌వాజులో నుండి ఏవో నీలిపూలు తొంగిచూస్తున్నాయి. అవికూడా నీలం రంగులోనే ఉన్నాయి.

"కూర్చోండి."

నీలంరంగు కవర్ వేసిఉన్న సోఫాలో కూర్చుంది జేన్. ఆమె కూర్చున్న ప్రదేశం నుండి కిటికీ అవతలి దృశ్యం మనోజ్ఞంగా కనిపిస్తోంది. స్వచ్ఛమైన నీలి ఆకాశంలో ప్రయాణం చేస్తున్నాయి చిన్ని చిన్ని వెండి మబ్బులు. పచ్చలు జల్లినట్లు మెరుస్తోంది పచ్చిక సూర్యకాంతిలో. ప్రముఖ చిత్రకారుడు వేసిన చిత్రంలోలాగా. దూరంగా గంభీరంగా అక్కడక్కడా నిలబడి ఉన్నాయి పొడవైన కొబ్బరిచెట్లు.

అలమారాలో నుండి టేప్‌తీసి రికార్డర్‌లో అమర్చింది వీణాదేవి.

"మీకు ఒకరి పాట విన్పిస్తాను. శిక్షణా, అభ్యాసమూ ఎరగని గానం అది. సహజమైన సంగీతం..." అంటూ స్విచ్ నొక్కింది.

టేప్ తిరుగుతోంది. మొదట ఏమీ శబ్దంలేదు ... తర్వాత ఏదోధ్వని ... బావిలో నీళ్లు తోడుతున్న గిలక శబ్దం ... ప్రారంభమైంది. ఆ వెంటనే సన్నని కూనిరాగంతో మొదలైన స్త్రీ కంఠం పాటలోకి ప్రవేశించేసరికి చెవులను అప్పగించి శ్రద్ధగా వినసాగింది జేన్.

'సుందర సుమధుర శోభా నెంపొందే
ఈ విశ్వ మధ్యమున నీ వే ర్పూ
వెలుగొందే..."

ఎక్కడో కొండ చరియల్లో పుట్టి మెలికలు తిరుగుతూ అడవుల మధ్య నుండి దారి చేసుకుంటూ వెళ్ళిపోయే జీవ నదిలా సాగుతోంది పాట. అప్పుడే విరిసి మంచులో తడిసిన పూవులో ఉన్న తాజాదనమూ, మృదుత్వమూ కూడా ఉన్నాయి అందులో, సన్నని చిరు జల్లులు రాలుతున్నట్లు, చల్లని పిల్ల వాయువులు తాకుతున్నట్లు హాయిగా ఉంది ఆ కంఠం. తన్మయత్వంతో కనులు మూసుకుంది వీణ. వెన్నపూస కరిగిపోయి నట్లు ఆ గానం కొద్దిసేపటికి బావి గిలక చప్పుడులో కలిసిపోయింది. తేనెవాక లాంటి ఆ గానం జేన్‌ని మంత్ర ముగ్ధురాలిని చేసింది.

"మీరు చెప్పింది హండ్రెడ్ పర్సెంట్ కరెక్ట్. కోపం తెచ్చుకోనంటే మీ సంగీతం కన్నా ఫ్రెష్‌గా ఉందంటాను." అంది పాట పూర్తవ్వగానే.

చిరునవ్వు నవ్వింది వీణ.

"గురువును మెచ్చుకుంటే కోపగించుకునే శిష్యులుంటారా ఎక్కడైనా?"




మరపురాని క్షణాలు
మీరెలా ఉండాలను
కుంటారో బిన్నీకి తెలుసు
Interp.Jb/BB/47/74 tel
మీ అభిష్టానికి అనుకూలంగా
మీ పనులలో తోడ్పడే ఉత్తేజ
పూరితమైన రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ సమర్పిస్తోంది.
ముఖ్యంగా మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE® బ్లెండ్స్
మేము చాలా మారి పోయినాము–మీ లాగానే !
®ఇది కేపి యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్

"ఈమె పేరు ?"

"నీలిమ" ఎటో చూస్తూ చెప్పింది.

"నీలిమ ! చాలా అందమైన పేరు. ఏంచేస్తున్నారిపుడు ?"

"ఏమీ చెయటంలేదు, జేన్ ! ... ఆమె ఇప్పుడు జీవించిలేదు."

షాక్ తగిలినట్లు చూసింది జేన్.

"ఈమె ... ఈమె ... జీవించిలేదూ ?" బాధ, ఆశ్చర్యం మిళితమై ఉన్నాయి ఆ గొంతులో. అంత మధురమైన కంఠం నుండి మరోపాట వినే అవకాశం లేదన్న ఆలోచన ఆమె హృదయాన్ని మెలిపెట్టింది.

నిర్వికారంగా ఎటో చూస్తోంది వీణ.

"ప్చ్ ... భగవంతుడు ఎందుకిలా చేస్తాడో..." బరువుగా నిట్టూర్చింది జేన్.

"అంత కమ్మని గొంతునిచ్చి ఆయుష్యు నివ్వలేదు."

"భగవంతుడేమీ చేయలేదు జేన్!" మధ్యలోనే అడ్డుకుంది వీణ. కొద్ది సేపాగి మెల్లగా అంది. "మనుషులే... విలువ తెలియని మనుషులే... భగవంతుడిచ్చిన కానుకను నేల రాసేశారు. మట్టిపాలు చేసుకున్నారు..."

'మీరనేది ఏమిటో నాకర్థం కావటంలేదు'

"శుష్కమైన సాంప్రదాయాలనూ, జీవంలేని ఆచారాలనూ పట్టుకుని ప్రాకులాడే వారే...ఆమెలోని కళను గుర్తించలేక వృథా చేసుకున్నారు..."

"అంటే... ఎలా జరిగింది ఇది ? నాకు చెప్పాలి మీరు, ప్లీజ్ !... ఈపాటవిని ఈమె గురించి ఏమీ తెలుసుకోకుండా వెళ్ళిపోతే శాంతి ఉండదు నాకు. చెప్పండి, వీణా ! ఈమె మీకెలా తెలుసు?"

"ఏం చెప్పను, జేన్! నీలిమది మావూరే" అంటూ ప్రారంభించింది వీణ.

* * *

భారత దేశంలోని వేలాది పూళ్లలో అది కూడా ఒకటి. సారం హరించిపోయినా, పిప్పి లాంటి ఆచారాలను వదలలేని ఛాందసులు, భ్రాంతిలో, మిథ్యా గౌరవంలో జీవించే మధ్య తరగతివారు ఎక్కువగా ఉన్న వూరు. పంకంలో పద్మంలాగా పుట్టింది నీలిమ ఆ వూళ్ళో.

కుటుంబంలో ఒక పరిమళ పేటిక పేటింట నీలిమ పుట్టటంతో, ఆమె గొంతులో తీయదనం అందర్నీ ఆకట్టుకునేది. పాడగల్గటం ఆమెకు భగవంతుడు ప్రసాదించిన వరం.

'శిశుర్వేత్తి పశుర్వేత్తి... వేత్తిగానరసః ఫణిః' అన్నారు. పాములనూ, పాపలనూ గూడా ఒక్కటిగా ఆనందింపజేయగల గానం నిజంగా దైవదత్తంగా రావలసినదే. భాష తెలియక పోయినా భావాన్ని అందించి స్నేహం పెంచగల శక్తి రాగానికే ఉందిమరి.


అటువంటి రాగంలో ఉన్న మాధుర్యమంతా సప్తాక్షరాలలో, సప్తస్వరాలలో కుదించారు శాస్త్రజ్ఞులు. ఈ ఏడు స్వరాలనే వివిధ స్థాయిలలో వివిధ కలయికలతో కూర్చటం ద్వారా డెబ్బయి రెండు మేళకర్త రాగాలు ఏర్పడ్డాయి. వాటినుండి పుట్టినవే మిగిలిన రాగాలు. జన్యరాగాలు. ఇవన్నీ సంగీత సామ్రాజ్యాన్ని మోసే స్తంభాలు. ఆ భవనానికి దారిచూపే మణిమయ దీపాలు.

అయితే ఆ దీపాల కాంతి అవసరం లేకుండానే, వాటిని గూర్చిన పరిజ్ఞానం లేకుండానే సంగీతాన్ని కరతలామలకం చేసుకోగల్గింది నీలిమ. అందుకే ఆమెది సహజ పాండిత్యం అన్పించుకుంది.

సృష్టి విచిత్రం ఏమిటో ఏదీ సాఫీగా సాగిపోదు. ఒకటిచ్చి మరొకటి లాగుకోవటం దేవుడికి సరదా ఏమో ! పాడాలనే తపనా, పాడగల్గిన గాత్రమూ ఇచ్చి, పాడే అవకాశం కరవు చేశాడు నీలిమకు.

ఆచారాన్ని తప్పని తల్లిదండ్రులు పన్నెండవ ఏటనే పెళ్ళిచేసి నీలిమను అత్తవారింటికి పంపారు. ఆమెజీవితంలో విషాదం అప్పుడే ప్రారంభమైంది.

(46 వ పేజీ చూడండి)


మరి ఏ ఇతర పద్ధతిలోనూ మీ మరుగు దొడ్డిని ఇంత పరిశుభ్రంగా చేయలేరు.
శానిఫ్రెష్ రాత్రివేళ కొద్దిగా చల్లండి.
అది వికృతమైన మరకలను మాయంచేస్తుంది.
కష్టపడనక్కర లేకుండానే అది మీ మరుగుదొడ్డిని తళతళలాడేటట్లు చేస్తుంది.
PERFUMED
Sani Fresh
LAVATORY CLEANSER
CLEANS! DEODORISES! DISINFECTS!
Trade Mark
అది మీ కుటుంబ ఆరోగ్యానికి రక్షణచేకూరుస్తుంది
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి ఆధునాతన సాధనాలు
BALSARA
బల్సారా అండ్ కంపెని (ప్రై.) లి.
43, నగీన్‌దాస్ మాస్టర్ రోడ్, బొంబాయి 400 001
HAITRA BLS 8 TEL

పై వారమే ప్రారంభం!

అతకని అనుబంధాలు

కొత్త సీరియల్ — రచన పి. యస్. శాస్త్రి

రచయితలకు మనవి

★ కార్టూన్‌లు పంపేవారు ప్రతీ కార్టూన్ వెనుక తమ చిరునామా వ్రాయడం మంచిది. తగినన్ని తపాలా బిళ్లలు అంటించి, స్వంత చిరునామా గల కవరుంటే తప్ప కార్టూన్‌లు త్రిప్పి పంపడం సాధ్యంకాదు. దానికైనా కనీసం ఆరు వారాలు పట్టవచ్చును.

★ కథలు పంపేవారుకూడా విడిగా తపాలా బిళ్లలు పంపటం, లేదా కథ పంపిన కొంత కాలానికి తపాలా బిళ్లలు పంపటం చేయవద్దని మనవి. కథల పరిశీలనకు ఆరు నుంచి పది వారాలు పట్టవచ్చును. కథ ప్రచురణామోదం పొందిన వెంటనే రచయితకు కార్డు ద్వారా తెలియజేస్తాము. నవలల విషయంలో ఏ విషయం తెలియటానికి నాలుగు మాసాలు పట్టవచ్చును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదని మరోసారి మనవిచేస్తూ—మాతో రచయితలంతా పై నిబంధనల విషయంలో సహకరించాలని కోరుతున్నాము.

★ లోగడ ముద్రితమైన, లేక ప్రసారమైన రచనలను, తమ స్వంతమే అయినా మా పరిశీలనకు పంపరాదని రచయితలకు ప్రత్యేకంగా మనవి చేస్తున్నాము.

★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి రచనలందజేసే వారికి కూడా పై నిబంధనలు వర్తిస్తాయి. వారుకూడా స్వంత చిరునామా గల తపాలా బిళ్లలంటించిన కవరు పెట్టి రచనలను యివ్వాలి.

★ డాక్టర్ సలహాలు, ప్రశ్నావళి, ఉత్తరాల శీర్షికల వంటి కొన్ని శీర్షికలకు మాత్రమే పాఠకులంతా తమ సందేహాలను, సూచనలను, అభిప్రాయాలను పంప వీలున్నది. ఈ విధంగా పంపేటప్పుడు కార్డుపై లేక కవరుపై శీర్షిక పేరు ఉదహరిస్తే పరిశీలన త్వరితంగా జరుగుతుందని మనవి చేస్తున్నాము.

★ రచనలు, కార్టూన్‌లు, అభిప్రాయాలు, ప్రశ్నలు, సూచనలు, ఉత్తరాలు మొదలైనవన్నీ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ—3 అన్న చిరునామాకు వ్రాయాలి. వ్యక్తులపేర పంపవద్దని మనవి.

★ ప్రచురణకు స్వీకరించిన రచనల విషయంలో కూడా వాటిని వీలు వెంబడి ప్రచురించే హక్కు సంపాదకునికున్నది కనుక దయచేసి, ఉత్తరాల ద్వారా తమ రచన ప్రచురణ విషయం జ్ఞాపకం చేయనక్కరలేదని మనవి చేస్తున్నాము.

★ వ్యాసాలు పంపేవారు క్లుప్తంగా వారపత్రికలో రెండు పేజీలకు మించకుండా పంపాలి. వ్యాసాలతో ఫోటోలు పంపేవారు కూడా వాటి వివరం ఫోటోల వెనుక వ్రాయాలి. లెక్కలు, అంచనాలు, వివరాలు వంటివి యిస్తూ వ్రాసే వ్యాసకర్తలు, వేరే కాగితంపై తాము ఆ అంకెలను సేకరించిన గ్రంథం లేదా యితర ఆధారాలను తెలిపితే ఎంతో మేలు చేసినవారవుతారు.

అదీ ఇదీ అన్నీ

ఇంటింటి చిట్కాలు

★ పప్పులు పురుగులు పట్టకుండా ఉండాలంటే, కొద్దిగా నెయ్యి రాసి డబ్బాలలో గట్టిగా మూత పెట్టి వుంచితే సరి.

★ రాత్రి కుక్కర్ కడగంగానే గాస్కెట్ తీసి విడిగా తగిలిస్తే, గాస్కెట్ చాలా కాలం వస్తుంది.

★ మరుగుతున్న టీ పొడిలో చిటికెడు శొంఠిపొడి, రెండు ఏలకు వేసి, టీ యిస్తే చాలా రుచిగా వుంటుంది.

★ యిస్త్రీ పెట్టె మరకలను తినే సోడాలో ముంచిన గుడ్డతో తుడిస్తే మరకలు పోతాయి.

—ప్రభామూర్తి

ఖమ్మర్

కావలసిన వస్తువులు:—

శనగపప్పు పావుకిలో, పచ్చిమిర్చి : 8

ఉప్పు : తగినంత, నూనె : తగినంత.

చేయు విధము : రెండు గంటలు ముందుగా శనగపప్పు నానబెట్టవలెను. నానిన పప్పులో ఉప్పు, పచ్చిమిరపకాయలు వేసి బరకగా అంటే 'వడ'కి రుబ్బేలా రుబ్బుకొని ఒక కంచంలోనికి పిండిని తీసుకొని యిడ్లీపాత్రలో పెట్టి ఆవిరితో ఉడికించాలి. ఉడికిన పిదప చాకుకు నెయ్యిరాసి మనకు కావలసిన ఆకారములలో ముక్కలుకోసి ఉంచుకోవాలి. తగినంత నూనె బాణలిలోవేసి కాగిన నూనెలో చెంచా ఆవాలు వేసి చిటపట లాడేక కోసిన ముక్కలు వేసి ఎర్రగా వేయించుకోవాలి. ఈ వంటకము గుజరాతీవారు తరచు చేస్తారు. టిఫిన్‌గాను, అన్నంలోకి ఆధరువుగాను కూడా "ఖమ్మర్" ఉపయోగపడుతుంది.

—కొచ్చెర్లకోట పళ్లిశ్రీ

మేలిబాట

ఆలపాటివారి 'మేలిబాట' కవితా సంపుటి మా కార్యాలయం చేరింది. వెల : 50 పై, ప్రతులకు : హితసాహితీ సమితి, చీరాల. లేక ఎ. ఎస్. ఎల్. నారాయణ, ఎమ్. ఎ., 9, నోరి పిరాస్వామి అయ్యర్ వీధి, నుంగంబాకం, మదరాసు—34

అతీత శక్తి

భువనాల చిత్రాలు తీర్చిదిద్ది
ఎనలేని వర్ణాల మేలు కలయిక నింపు
ఓ ! అద్భుత దివ్య కళా నైపుణ్యమూర్తి !
ని మూర్తి నెవడు చిత్రించగలడు ?
జీవకోటిని చైతన్యస్రవము నింపి
ప్రాణులను మేల్కొల్పు వైతాళి
కుండ !
నీకు మేలుకొలుపులు పాడు టెంత
వెర్రి ?
జగమునొక మహా కావ్యముముగ విరచించి
హృదయాల భావాల రాగాలు నింపి
అమరగానము చేయు గాయకాగ్రణి !
నీ గానమ్ము సేయుట కెవరి తరము ?
వికట ప్రకృతుల విధ్వంస మొనరింప
విలయతాండవమాడు నటరాజ
చక్రవర్తి !
నీ ముందు నాట్యమాడుట కెవడు
సాహసించు ?
ఇసుక రేణువునుండి యినుని వరకు
విశ్వమంతయు నిండిన అనంతశక్తి !
కన్నులుండియు నిన్ను కాంచలేని
అంధులము మమ్ము నీవనుగ్రహించు.

—యం. విద్యాధరి.

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

మీదుగా వెళ్ళే ఏ. హెచ్. ఎం. టి. కంపెనీ బస్సూ సనత్‌నగర్ మీదుగా వెళ్ళవు— సికింద్రాబాద్ మీదుగా వెళ్తాయి.

2 హెచ్. ఎం. టి. టైమింగ్స్ 8 నుంచి 4—15 దాకాగానీ, రచయిత రాసినట్లు తొమ్మిది గంటల ఉదయాన ఏ బస్సూ హెచ్. ఎం. టి. కి బయల్దేరదు.

3 ఆదివారం క్లర్కు లేదా స్టెనో వోవర్ టైం చెయ్యాలంటే, మూడురోజులు ముందుగా ప్రత్యేక అనుమతి సాంక్షన్ చేయించుకోవాల్సి ఉంటుంది అంతేగానీ, హెడ్‌క్లర్కు చెప్పగానే చాలదు. పైగా, ఆదివారం కూడా కంపెనీ బస్సులు నడుస్తాయి తప్ప, హెచ్. ఎం. టి. కి వానులు లేవు— ఉద్యోగుల్ని పికప్ చేసుకోటానికి. తర్వాత, లేడీస్ ఆదివారాలు పని చేయరు. ఇంకా హెచ్.ఎం. టిలో 'డిస్పాచ్' అని వో సెక్షన్ లేదు. హెచ్. ఎం. టిలో కథలోని డిజిగ్నేషన్లు ఏవీ ఉండవు ఆఫీసురుగారు 'హెడ్‌క్లర్కు' మొదలైనవి 'స్టెనో' అనీ, 'డిస్పాచ్' అని సైన్ బోర్డుల్లా ఉండవు.

ఎం. విద్యాసాగర్, కె. రమేష్‌కుమార్, ఇంకా ఇతర ఉద్యోగులు హెచ్.ఎం.టి. లిమిటెడ్, ప్రెస్ డివిజన్ (హైదరాబాద్



తాష్కెంటులో అల్లూరి సీతారామరాజును ప్రదర్శించి వచ్చిన కృష్ణ బృందానికి విజయవాడలో తారకరామా పిక్చర్స్‌వారు సత్కారం చేశారు. పూర్ణా పిక్చర్స్‌వారు విందు చేశారు. సత్కార సభలో శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతున్న దృశ్యం.

సంగీతాభిరుచిలేని, కరుకుదనం మూర్తీభ వించిన భర్త, అతగాణ్ణి ఆ విధంగా తీర్చి దిద్దిన తలిదండ్రులూ, నీలిమలోని ప్రతిభను గుర్తించలేదు సరికదా పాడడం ఒక నేరం క్రింద జమకట్టారు.

మృదు హృదయం నీలిమది. చిగురుటాకు సవ్వడి, పిల్ల తెమ్మెర తాకిడి కూడా ఆమె మనసును స్పందింప జేసేవి. ఒక ఊపులో, ఉత్తేజంలో సర్వాన్ని మర్చిపోయి పాడు కుంటూ ఉండేది. అది సహించలేని అత్త

తృష్ణ

(42వ పేజీ తరువాయి)

మామలు ఆంక్షపెట్టారు పాడరాదని. పాపం! ఆమె ఏం చేయగలదు? తలిదండ్రుల ఆసరా కూడా ఏమీ లేదు. నలుగురు నడచిన బాటను వదలి ఇవతలకు రావాలంటేనే భయపడే పిరికి వారు. కూతురికి ఏం సాయం చేయగలరు?

'ఆడదాని జీవితం కన్నీటి మయమేననీ, సర్దుకోవటమే ఆమె విధి' అనీ భావించారు వారు.

గుండెల్లో చెలరేగే దుమారాన్ని అణచ లేకా, గొంతువిప్పి పాడనూలేక సతమతమై పోయేది నీలిమ. అణగదొక్కిన కోరిక, తీరని నిస్పృహ ఆమె ఆయుర్దాయాన్ని కబళించి వేశాయి. ఎక్కువరోజులు ఈ ఘర్షణలో, రాపిడిలో నలగవలసిన అవసరం లేకుండానే శాశ్వతంగా ఆమె కంఠం మూతపడిపోయింది. అప్పటికే ఆమె ప్రాణాలు పంచభూతాలలో కలిసిపోయాయి.

ఎలా ప్రసాదించాడో అలాగే తన దగ్గరకు తీసుకున్నాడు భగవంతుడా పుష్పాన్ని. కాని ఆ పూవు తాలూకు సువాసనలు మాత్రం మిగిలి పోయాయి కొన్ని.

* * *

జేన్ కనుకొలుకుల్లో నీటిబొట్లు నిలిచాయి.

'ఎంత దుర్పదృష్టం! చేరువలో ఉన్న విలువను గుర్తించలేకపోవటం నిజంగాదౌర్భాగ్యం. ఇంతకీ ఈ పాట ఎప్పుడు రికార్డ్ చేశారు?'' కర్ఛీఫ్‌లో కనులు అద్దుకుంటూ ప్రశ్నించింది.

''ఒకనాడు తోటలో నీలిమ నీళ్లు తోడుతూ పాడుకుంటున్నప్పుడు... ఆమెకూ, ఆ యింటిలోని వారికీ తెలియకుండా...రికార్డు చేశాను.''

''ఆమె మీకు గురువు అన్నారు కదూ! నీలిమ జ్ఞాపకార్థమే ఈ గదిని నీలి రంగుతో అలంకరించినట్లున్నారు. ఆమె ఏ విధంగా పరిచయమయారు, మీకు?''

''మాది మానసికబంధం ... జన్మాంతర బంధం...'' అని నవ్వింది వీణ.

''అన్నట్లు మీకో సంగతి చెప్పటం మర్చి పోయాను. నీలిమకు ఒక చెల్లెలు ఉంది. ఆమెకూడా కొద్దిగా పాడగలదు. అక్క జీవితం అంతమైన తీరు, ఆమె కొకపాఠం నేర్పింది.

తనలోని అభిరుచిని వృధాకానీయగూడదని ఆనాడే ప్రతిన బూనింది తలిదండ్రులనూ, సంఘపు కట్టుబాట్లనూ ఎదిరించి తన అభీష్టాన్ని నెరవేర్చుకుంది


''ఆమె పేరు వీణాదేవి''

అంకితం

మధుర గాయకులు, కళాతపస్వి, కీర్తిశేషులు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుగారి స్మృతికి.

—'ఉత్తర'

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3 Editor S Radhakrishna



"నోము"లో
చంద్రకళ, రామకృష్ణ


శ్రీవాణీ ఆర్ట్ కంబైన్స్
గౌరి
కథ-నిర్మాత
ఎన్.వి. సుబ్బరాజు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి B.A.
మాటలు
త్రిపురనేని మహారథి.
సంగీతం
సత్యం.
కెమెరా
వి.వి.ఆర్. చౌదరి.
కళ:
చలం.
ఎడిటింగ్: నాయని మహేశ్వరరావు.
అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్
RamaRao Arts
ANNAPURNA